Puiblished from Ananthapuramu

PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 04 | సంచిక : 36 | బుధవారం | ఆగస్టు 12, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 04 | Issue No : 36 | Wednesday | 12 AUGUST 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## ఎల్ నినో సంక్షోభంలోనూ

# సానుకూల వృద్ధి



- వివిధ రంగాల్లో పెరుగుదలపై జూలై నెల ఆర్థిక నివేదిక
- విద్యుత్ వినియోగంలో 13.7, ఖనిజాల్లో 32.8 శాతం వృద్ధి
- గణనీయంగా పెరిగిన దేశీయ, విదేశీ పర్యాటకులు
- 2025-26 రెండో త్రైమాసికంలో 10.7 శాతం వృద్ధిరేటు నమోదు
- 15 శాతం వృద్ధిరేటు సాధించేలా సమగ్ర ప్రణాళికలు
- సామాన్యుడిపై ధరల భారం లేకుండా కార్యాచరణ
- జీఎస్డీపీ, నెలవారీ ఆర్థిక నివేదికపై సీఎం చంద్రబాబు సమీక్ష
- 2026 జూలై నెల ఆర్థిక నివేదిక ముఖ్యమంత్రికి అందించిన ప్రణాళికా విభాగం

2 లో

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా నిలకడైన వృద్ధి నమోదు చేస్తోందని జూలై 2026 నెలవారీ ఆర్థిక నివేదిక స్పష్టం చేస్తోంది. గడచిన రెండేళ్లుగా జాతీయ వృద్ధి రేటు కంటే ఏపీ వృద్ధిరేటు మెరుగ్గా నమోదు అవుతోంది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి వాస్తవ వృద్ధి రేటు 2023-24లో 6.5 శాతం నమోదు చేస్తే 2025-26 ఆర్థిక సంవత్సరంలో 9.9 శాతానికి పెరిగింది. రాష్ట్రంలోని వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో గణనీయమైన వృద్ధి నమోదు అవుతున్నట్టు నెలవారీ ఆర్థిక నివేదిక పేర్కొంది. ఈమేరకు సీఎం క్యాంపు కార్యాలయంలో ప్రణాళికా విభాగం అధికారులు 2026 జూలై ఆర్థిక నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందించారు. 2026 జూన్ తో పోలిస్తే పారిశ్రామిక ఉత్పత్తి 8.2 శాతం మేర పెరిగిందని నివేదిక పేర్కొంది. ఏప్రిల్ నుంచి జూన్ మధ్య కాలానికి సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి 89,383 మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో 304 శాతం మేర పెరుగుదల రికార్డు అయినట్టు నివేదిక పేర్కొంది. అటు కూరగాయల ఉత్పత్తిలోనూ 44.8 శాతం మేర పెరుగుదల ఉన్నట్టు ప్రణాళికా విభాగం స్పష్టం చేసింది. పశు సంవర్ధక శాఖలో మాంసం ఉత్పత్తి 9.6 శాతం, గుడ్ల ఉత్పత్తి 5.1 శాతం, సముద్రపు రొయ్యల్లో 17 శాతం వృద్ధిని సాధించాయి.

## యూపిఐ పేమెంట్స్‌పై ఛార్జీలు ఉండవు

కమ్యూనిస్టులు అబద్ధాల ప్రచారం తగదన్న నిర్మల



యూపిఐ పేమెంట్స్‌పై ఛార్జీలు ఉండవు

న్యూఢిల్లీ : రూపే, గూగుల్‌పే, ఫోన్‌పే వంటి యూన్గిఫ÷డ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)ల ద్వారా జరిపే లావాదేవీలకు ఛార్జీలు వసూలు చేస్తారన్న అనుమానాలపై ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తోసిపుచ్చారు. ముఖ్యంగా కమ్యూనిస్టులు ఇలాంటివి ప్రచారం చేయడంలో ముందుంటారని ఎద్దేవా చేశారు. వీటిని ఉపయోగించే వినియోగదారుల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరని పేర్కొన్నారు.

- మిగతా 2లో..



## విషాదాన్ని మిగిల్చిన కొలంబియా భూకంపం

### 132కు చేరిన మృతుల సంఖ్య

- శిథిలాల కింద పెద్ద సంఖ్యలో ప్రజలు
- సహాయక చర్యలు ముమ్మరం చేసిన ప్రభుత్వం

న్యూఢిల్లీ: కొలంబియాలో భారీ భూకంపం పెను విషాదాన్ని మిగిల్చింది. సోమవారం పశ్చిమ కొలంబియాలో 7.4 తీవ్రతతో ఏర్పడిన భూకంపం ధాటికి మరణించిన వారి సంఖ్య 132కు చేరింది. మరో 570 మంది గాయపడ్డారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. భూకంప కేంద్రం చోకో ప్రాంతంలోని శాన్ జోసె డెల్ పాల్మార్ సమీపంలో ఉన్నట్టు అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. భూకంపం సుమారు 107 కిలోమీటర్ల లోతులో సంభవించింది.

2 పేజీలో..

## గల్లంతైన 65 లక్షల ఓట్లలో నాది కూడా ఉంది

నటుడు ప్రకాశ్ రాజ్ సెల్ఫీ వీడియో



బెంగళూరు : బెంగళూర్‌లో గల్లంతైన 65 లక్షల ఓట్లలో తనది కూడా ఉందని నటుడు ప్రకాశ్ రాజ్ తెలిపారు. ఈ విషయంపై సోషల్ మీడియాలో ఓ సెల్ఫీ వీడియోను పంచుకున్నారు. ప్రత్యేక సమగ్ర సవరణపై మాట్లాడారు. సర్' తర్వాత బెంగళూరు నియోజకవర్గంలో తొలగించిన 65 లక్షల ఓట్లలో నాది కూడా ఉంది. ఇది చాలా హాస్యాస్పదంగా అనిపిస్తోంది. నేను ఈ నియోజకవర్గంలోనే పుట్టాను. ఇక్కడే నివసించాను. చదువంతా ఇక్కడే పూర్తయింది.

- మిగతా 2లో..




## శంషాబాద్ ఎయిర్ పోర్టులో స్మగ్లింగ్..

భారీగా వెండి నాణేలు

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : హైదరాబాద్‌లోని శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా వెండి నాణేలు పట్టుబడ్డాయి. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి వెళ్లేందుకు

2 లో



## సిజెపిపై సిబిఐ దర్యాప్తు పిటిషన్..

కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

న్యూఢిల్లీ : కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి ) అనే డిజిటల్ రాజకీయ కూటమి కార్యకలాపాలపై సిబిఐ దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్‌పై కేంద్రానికి సుప్రీంకోర్టు మంగళవారం నోటీసు జారీ చేసింది.

2 లో

## ఆక్వా రంగానికి 'పవర్' ఊరట

- పాలకొల్లు సభలో జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు నిప్పులు
- ఆక్వారంగానికి రూ. 1,150 కోట్ల విద్యుత్ సబ్సిడీ జీవోను విడుదల చేసిన అచ్చెన్న
- ఆక్వారంగం చంద్రబాబు మానసపుత్రిక అని వ్యాఖ్య
- జగన్ చవకబారు రాజకీయాలు చేస్తున్నారని మండిపాటు

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు : రాష్ట్రాన్ని ఐదేళ్లపాటు వెంటిలేటర్‌పై పడేసిన వాళ్లకు, తాడేపల్లి ప్యాలెస్ దాటని మాజీ సీఎం జగన్‌కు ఆక్వా రైతుల కష్టాల గురించి మాట్లాడే హక్కే లేదంటూ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గొడ్డలి పార్టీతో ప్రజలు జాగ్రత్తగా ఉండకపోతే భవిష్యత్తుకే ప్రమాదమని ఆయన హెచ్చరించారు. సంక్షోభంలో ఉన్న ఆక్వా రంగానికి ఊపిరి పోస్తూ రూ.1,150 కోట్ల విద్యుత్ సబ్సిడీకి సంబంధించిన జీవోను మంత్రి విడుదల చేశారు. పాలకొల్లులో ఆక్వా రైతులు ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు మంత్రులు గొట్టిపాటి రవికుమార్, నిమ్మల రామానాయుడు, అసెంబ్లీ ఉపసభాపతి రఘురామ కృష్ణరాజులతో కలిసి అచ్చెన్నాయుడు హాజరయ్యారు.

2 పేజీలో..



## పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి



- పెండింగ్ భూసేకరణ పనులు త్వరగా పూర్తి
- మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

2 లో

హైదరాబాద్ : హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశంచేశారు. ఎంజీబీఎస్ - చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. 7.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మెట్రో పనులకు వీలైనంత త్వరగా టెండర్ పక్రియ ప్రారంభించాలని సూచించారు. పాతబస్తీ మెట్రో పనులపై సంబంధిత అధికారులతో సీఎం మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.

## ప్రజల భాగస్వామ్యంతో పార్ట్‌నర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్



- రోడ్ డాక్టర్ పేరుతో జీరో పాత్ హోల్ మిషన్
- ఆర్టీజీఎస్ నుంచి చేపట్టిన వివిధ శాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో పార్ట్‌నర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ కార్యక్రమాన్ని చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. మంగళవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."పార్ట్‌నర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ కార్యక్రమంలో అధికారులు.. ఉద్యోగులు, ప్రజలు అంతా భాగస్వామ్యం కావాలి. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా అందిస్తే జాతి నిర్మాణానికి సహకరించినట్టే. ప్రతి ఉద్యోగి.. ప్రతి అధికారి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు సహకరించాలి. పార్ట్‌నర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. దీన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. రోడ్ డాక్టర్ పేరుతో జీరో పాత్ హోల్ మిషన్ టేకప్ చేయాలి. గుంతలు పడిన రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు చేపట్టాలి. ఇప్పటికే కొన్ని చోట్ల ప్రయోగాత్మకంగా చేస్తున్నారు. దీన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలి. ప్రభుత్వం మంచి పని చేస్తే ప్రజలు ఇన్ వాల్వ్ అవుతారనడానికి

2 పేజీలో..

## జార్ఖండ్ పేపర్ లీకులకు జవాబివ్వండి

- ఏం చర్యలు తీసుకున్నారో చెప్పండి
- పార్లమెంట్‌లో చర్చకు భయపడుతున్న రాహుల్
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్



ప్రజాభూమి ప్రతినిధి, విశాఖపట్నం : జార్ఖండ్‌లో పర్వీస్ కమిషన్ పరీక్షలో అవకతవకలు జరిగినట్లు తేలిందని.. ఈ క్రమంలోనే విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు.

- మిగతా 2లో..

## నకిలీ పోలీసులతో ర్యాలీలా?



- వైసీపీపై హోంమంత్రి అనిత నిప్పులు
- పోలీసు వ్యవస్థను వైసీపీ నేతలు అవమానిస్తున్నారన్న అనిత
- క్రిమినల్ రాజకీయాలు చేసేవారికి రాజకీయాల్లో కొనసాగే అర్హత లేదని వ్యాఖ్య
- వ్యవస్థలను దిగజార్చాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిక

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : నకిలీ పోలీసులతో ర్యాలీలు నిర్వహిస్తూ వైసీపీ నాయకులు రాష్ట్ర పోలీసు వ్యవస్థను తీవ్రంగా అవమానిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు, రాజకీయ ప్రయోజనాల కోసమే ఆ పార్టీ నేతలు ఇలాంటి దిగజారుడు చర్యలకు ఒడిగడుతున్నారని ధ్వజమెత్తారు. అసలు నకిలీ పోలీసుల ముసుగులో ర్యాలీలు చేస్తూ సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించిన ఆమె, ముసుగులు వేసుకుని క్రిమినల్ రాజకీయాలు చేసేవారికి రాజకీయాల్లో కొనసాగే అర్హతే లేదని తేల్చి చెప్పారు.

2 పేజీలో..

# విషాదాన్ని మిగిల్చిన కొలంబియా భూకంపం

దీని ప్రకంపనలు కొలంబియాలోని కాలీ, పెరీరా, మానిజాలెస్, బొగోటా తదితర ప్రాంతాలతోపాటు పొరుగు దేశాల్లోనూ నమోదయ్యాయి. భూకంప ధాటికి అనేక ప్రాంతాల్లో భవనాలు కుప్పకూలాయి. కాలీలోని ఓ ఆసుపత్రిలో పీడియాట్రిక్, నియోనేటల్ విభాగాలు దెబ్బతిన్నాయి. శిథిలాల కింద చిక్కుకున్న పలువురిని రక్షణ సిబ్బంది వెలికితీశారు. ఆసుపత్రుల్లోని కొంతమంది రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కాలీలోనే 30 శాతం వరకు ఆసుపత్రి నిర్మాణం దెబ్బతిన్నట్టు స్థానిక అధికారులు తెలిపారు. పెరీరా, కాలీ నగరాల్లో భవనాల కూలిపోవడంతో భారీగా ప్రాణనష్టం సంభవించింది. మానిజాలెస్‌లోని చారిత్రక కేథడ్రల్ టవర్ ఒకటి కూలిపోయింది. పలు ఇళ్లు, ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు కూడా దెబ్బతిన్నాయి. భూకంప తీవ్రత దృష్ట్యా కొలంబియా ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించింది. సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు సైనిక బలగాలను రంగంలోకి దించింది. శిథిలాల



కింద చిక్కుకున్న వారిని సజీవంగా బయటకు తీసుకురావడమే తమ తొలి ప్రాధాన్యమని అధ్యక్షుడు అబెలార్డో డి లా ఎస్ప్రియెల్లా తెలిపారు. సైన్యం ప్రత్యేక శిక్షణ పొందిన రెస్క్యూ సిబ్బంది, శిథిలాల్లో చిక్కుకున్న వారిని గుర్తించే పరికరాలు, శునక దళాలను రంగంలోకి దించింది. రిమోట్ ప్రాంతాల్లో రహదారులు, సమాచార వ్యవస్థలు దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. భూకంపం కారణంగా పశ్చిమ కొలంబియాలోని పలు విమానాశ్రయాల్లో కార్యకలాపాలు నిలిచిపోయాయి. పెరీరా, మానిజాలెస్, ఆర్మేనియా, కార్టాగో, బ్యూనవెంచురా తదితర విమానాశ్రయాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల వైద్య, ప్రభుత్వ విమానాలకు మాత్రమే అనుమతి ఇస్తున్నారు. మరోవైపు కొలంబియాకు సాయం చేసేందుకు పలు దేశాలు ముందుకొచ్చాయి. ఈక్వెడార్ 47 మంది రెస్క్యూ సిబ్బంది, శిక్షణ పొందిన శునకాలు, ప్రత్యేక పరికరాలను పంపేందుకు సిద్ధమైంది. ఎల్ సాల్వడార్, మెక్సికోతోపాటు అమెరికా కూడా అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించింది.

## సంపాదకీయం

### ఎవరి కోసం వీరి ఆందోళనలు ?

పార్లమెంట్ సమావేశాలు ఆందోళనలో కొనసాగడం లేదు. విపక్షాలు వెల్‌లోకి దూసుకుని రావడం..ప్లకార్డులు ప్రదర్శించడం..వాయిదా పడడం షరామామూలుగా మారింది. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు తమ ఆందోళనలతో ప్రజలను అవమానపరుస్తున్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించకుండా తాము పట్టిన కుందేటికి మూడేకాళ్లు అన్న చందంగా అమిత్ షా క్షమాపణలు చెప్పలని అనడమో లేదా, ప్రధాని క్షమాపణలు చెప్పాల్సిందేనన్న డిమాండ్‌తో ఆందోళన చేస్తున్నారు. మంగళవారం కూడా లోక్‌సభ ప్రారంభం కాగానే ఇదే తరహా డ్రామా నడిచింది. పార్లమెంట్‌కు ఎన్నికైనవారు తాము ప్రజలకు జవాబుదారీ అన్నది మరిచిపోతున్నారు. నీట్ పేపర్ లీక్‌కు నిరసనగా విద్యార్థులు గత నెలలో చేపట్టిన చలో పార్లమెంటు ర్యాలీపై పోలీసుల బలప్రయోగంతో ఢిల్లీ రణరంగమైన ఉదంతాన్ని ఆసారా చేసుకుని అదేపనిగా పార్లమెంటులో గందరగోళం చేస్తున్నారు. సభ వాయిదా పడగానే బయటకు వచ్చి ఆందోళన చేస్తున్నారు. తాజాగా మంగళవారం అధికార ఎన్‌డిఎ ఎంపిలు కూడా విపక్షాల తీరును నిరసిస్తూ ఆందోళనకు దిగారు. వారు కూడా విపక్షాల తీరుపై ప్లకార్డులు ప్రదర్శించారు. ఇలా పోటాపోటీగా సభలో చర్చలు సాగాలి. కానీ సభను స్తంభింపచేయడమే పనిగా పెట్టుకుంటే ప్రజలు ఏం కావాలి. జార్ఖండ్‌లో కూడా ఢిల్లీ జంతర్‌మంతర్ ఘటననే రిపీట్ అయ్యింది. దీనిపై ఎవ్వరూ మాట్లాడడం లేదు. జంతర్‌మంతర్ ఘటన మరువకముందే.. ఝార్ఖండ్ రాజధాని రాంచీలో సోమవారం అలాంటి పరిణామం చోటుచేసుకుంది. ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలను నిరసిస్తూ అసెంబ్లీని ముట్టడించేందుకు ఝార్ఖండ్ విద్యార్థులు, ఉద్యోగార్థులు చేపట్టిన ర్యాలీ తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. వారిని నిలువరించేందుకు పోలీసులు జల ఫిరంగులను ప్రయోగించారు. లాఠీఛార్జి కూడా చేశారు. దీంతో అనేక మంది గాయపడ్డారు. వారిలో పలువురు విద్యార్థినులూ ఉన్నారు. కాంగ్రెస్ భాగస్వామిగా ఉన్న ఝార్ఖండ్ ముక్తిమోర్చా (జేఎంఎం) నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగ నియామకాల్లో అక్రమాలపై విద్యార్థులు, ఉద్యోగార్థులు 17 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. కానీ వారిని ఏనాడు రాహుల్, ప్రియాంకలు వెళ్లి పరామర్శించలేదు. ఇండియా కూటమి నేతలు ఎవ్వరూ జార్ఖండ్ గురించి మాట్లాడం లేదు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీక్‌ను నిరసిస్తూ రాంచీలో అసెంబ్లీని ముట్టడించేందుకు వారు సోమవారం వేలాదిగా తరలివచ్చారు. పటిష్ఠ భద్రతా ఏర్పాట్లను దాటుకుంటూ.. శాసనసభకు దాదాపు 200 మీటర్ల దూరం వరకు దూసుకొచ్చారు. వారిని నియంత్రించేందుకు పోలీసులు బాష్పవాయు గోళాలు, జలఫిరంగులు ప్రయోగించారు. లాఠీఛార్జి చేశారు. ఉద్యోగ పరీక్షల్లో అవకతవకలకు వ్యతిరేకంగా 9 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న జేఎల్‌కేఎం నేత దేవేంద్రనాథ్ మహతో.. అంబులెన్సులో ఉండి అసెంబ్లీ ముట్టడి ర్యాలీలో పాల్గొన్నారు. ఆయన ఝార్ఖండ్ మాజీ సీఎం శిబూ సోరెన్ చిత్రపటాన్ని చేతిలో పట్టుకొని కనిపించారు. తమ గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంతో ప్రస్తుతం చర్చలు జరపబోమని మహతో స్పష్టం చేశారు. ర్యాలీ అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో ఆసుపత్రిలో చేర్పించారు. ఉద్రిక్తతల కారణంగా అసెంబ్లీ మధ్యాహ్నమే వాయిదా పడింది. నిజంగానే సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో హేమంత్ సోరెన్ ప్రకటన చేయాలి. ప్రకటన చేసేలా ఇండియా కూటమి నేతలు రాయబారం నడపాలి. ఢిల్లీ జంతర్‌మంతర్ ఎలాగో ఇక్కడా అలాగే పోలీసులు వ్యవహరించారు. శాంతిభద్రతలు మాకేంటని వారు మిన్నకుంటే అసెంబ్లీ వైపు ఆందోళనకారులు దూసుకుని వచ్చేవారు. లాఠీఛార్జ్ చేయవద్దని లేదా చేయాలని పోలీసులకు ఎవ్వరూ చెప్పరు. తమ విధులను నిర్వహించే పోలీసులను తప్పు పట్టడానికి లేదు. ఇకపోతే ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలకు సంబంధించి.. ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జేపీఎస్సీ) మాజీ ఛైర్‌పర్సన్ ఎల్ ఖియాంగ్తేను రాష్ట్ర సీఐడీ సోమవారం అరెస్టు చేసింది. ఈయన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. జేపీఎస్సీ ఛైర్‌పర్సన్‌గా నిరుడు ఫిబ్రవరిలో నియమితులయ్యారు. గత నెల 22న ఆ పదవికి రాజీనామా చేశారు. జేపీఎస్సీలోని మొత్తం ముగ్గురు సభ్యులూ అజీతా భట్టాచార్య, ఎనీమా హన్స్‌దా, జమాల్ అహ్మద్ తమ పదవులకు ఆదివారమే రాజీనామా చేశారు. ఝార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (జేఎస్ఎస్‌సీ) సీజీఎల్ పరీక్షలో అవకతవకలకు సంబంధించి సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తాజాగా రంగంలోకి దిగింది. ఈ వ్యవహారంలో నగదు అక్రమ చలామణి చట్టం (పీఎంఎల్ఏ) కింద దర్యాప్తు ప్రారంభించింది. ఉద్యోగ పరీక్షల్లో అవకతవకలపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే డిమాండ్‌తో ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ నివాసం ఎదుట భాజపా నేతలు సోమవారం ధర్నా చేశారు. దిల్లీలో ఆందోళనలను సమర్థించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ... ఝార్ఖండ్‌లో విద్యార్థుల నిరసనను ఎందుకు పట్టించుకోవటం లేదని భాజపా నిలదీసింది. విద్యార్థులపై పోలీసుల బలప్రయోగానికి నిరసనగా మంగళవారం రాష్ట్ర బంద్ పాటించాలని పిలుపునిచ్చింది. మొత్తానికి ఢిల్లీ, రాంచీ ఆందోళనలను పట్టించుకోవాలి. యువత జీవితాలను దెబ్బతీస్తున్న లీక్ వీరులను ఉరితీయాలి. గల్ఫ్ దేశాల్లో ఉన్న ఉరితీత శిక్షలు మనదగ్గరా అమలు చేస్తే తప్ప వ్యవస్థ చక్కబడదు. ఇదంతా ఒక ఎత్తయితే సమస్యలను చర్చించాల్సిన పార్లమెంట్‌లో గందరగోళం సృష్టించి సభను నడవకుండా చేయడం ద్వారా విపక్షాలు ప్రజలను అవమానిస్తున్నాయి. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు.

# జార్ఖండ్ పేపర్ లీకులకు జవాబివ్వండి

వారిపైనా రబ్బర్ బుల్లెట్స్, లాఠీఛార్జి చేశారన్నారు. జెఎంఎం, కాంగ్రెస్ ప్రభుత్వమే అక్కడ నడుస్తోందని చెప్పారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ అయినట్లు తెలిసిన వెంటనే పరీక్ష రద్దు చేశామని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేశారని వెల్లడించారు. బీజేపీ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న తేడా ఇదే అని చెప్పుకొచ్చారు. జార్ఖండ్‌లో ఎస్ఎస్‌సీ పేపర్ లీక్ వల్ల ఎంతో మంది యువత జీవితం రోడ్డుపాలవుతోందని మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందన్నారు. కేంద్రంలో తప్పు జరిగిందని.. వెంటనే దాన్ని కరెక్ట్ చేశామని అన్నారు. రాహుల్ గాంధీ పిరికివారని.. అందుకే పార్లమెంట్‌కు రాకుండా పారిపోతున్నారని విమర్శించారు. పేపర్ లీక్‌పై చర్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. వైఎస్సార్ హయాంలో జరిగిన పేపర్ లీకేజీలపై జగన్, షర్మిల ముందుకు రావాలన్నారు. వైసీపీ దిక్కుతోచని స్థితిలో ఉందంటూ వ్యాఖ్యానించారు. డీఎస్సీ పూర్తి పారదర్శకంగా జరిగిందని.. ఏం చేయాలో తెలియక వైసీపీ కావాలని రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. క్రీడా కోటాలో ఉద్యోగాలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చిందని బీజేపీ ఏపీ అధ్యక్షుడు అన్నారు. వైసీపీ చేస్తున్న నిరసనలను ప్రజలు ఛీత్కరించుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రాజశేఖర్ రెడ్డి హయాంలో చేసినట్లు, తమ జీవితాలను నాశనం చేయొద్దని ఉద్యోగులు కూడా ఆందోళన చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని.. విశాఖలో అత్యధిక స్థానాల్లో కూటమి ప్రభుత్వం గెలుస్తుందని పీవీఎన్ మాధవ్ ధీమా వ్యక్తం చేశారు.

### శంషాబాద్ ఎయిర్ పోర్టులో స్మగ్లింగ్.. భారీగా వెండి నాణేలు


వచ్చిన ఒక ప్రయాణికుడి వద్ద భద్రతా సిబ్బంది 7 కిలోల వెండి నాణేలను స్వాధీనం చేసుకున్నారు. విమానాశ్రయంలోని చెకింగ్ పాయింట్ వద్ద ప్రయాణికులను, వారి లగేజీని తనిఖీ చేస్తుండగా కేంద్రీయ పారిశ్రామిక భద్రతా దళం సిబ్బంది ఈ వెండి నాణేలను గుర్తించారు. లగేజీ బ్యాగులో ఎలాంటి బిల్లులు లేకుండా భారీ మొత్తంలో వెండి నాణేలను తరలిస్తుండటంతో అధికారులు తక్షణమే సదరు ప్రయాణికుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ నాణేలకు సంబంధించిన రసీదులు, బిల్లులు, ఇతర కొనుగోలు పత్రాలపై సీఐఎస్ఎఫ్ అధికారులు ఆ ప్రయాణికుడిని సుదీర్ఘంగా విచారిస్తున్నారు. వెండి నాణేల లెక్కింపు, వాటి విలువ, ఈ రవాణా వెనుక ఉన్న వివరాల ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యల కోసం కస్టమ్స్ లేదా ఆదాయపన్ను శాఖ అధికారులకు సమాచారం అందించినట్లు తెలుస్తోంది.

### సిజెపిపై సిబిఐ దర్యాప్తు పిటిషన్.. కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

కోర్టులో జడ్జి చేసిన వ్యాఖ్యలను డబ్బు సంపాదించే లేదా వాణిజ్య ప్రయోజనాలకు వినియోగించడంపై వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల నుండి స్పందన కోరింది. సుప్రీంకోర్టు న్యాయవాది రాజా చౌదరి తరపున న్యాయవాది రాజేష్ సింగ్ చౌహాన్ దాఖలు చేసిన పిటిషన్‌పై, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్‌లో కేంద్ర ప్రభుత్వం, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, సిబిఐలను ప్రతివాదులుగా చేర్చారు.

ఎల్ నినో సంక్షోభంలోనూ

# సానుకూల వృద్ధి



సేవా రంగంలో ఐటి, రవాణా, వాణిజ్య కార్యకలాపాలు జోరుగా సాగుతున్నాయి. సాధారణ ఎగుమతుల్లో రూ. 16,322 కోట్లతో 10.5 శాతం మేర వృద్ధి నమోదు అయ్యింది. ఎస్‌టిపిఐ (ర్యూ×) ఎగుమతులు 32.2 శాతం మేర పెరిగాయి, అలాగే వాణిజ్య వాహనాల కొనుగోళ్లు 51.6 శాతం వృద్ధిని కనబరిచింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టెక్నాలజీ ఇంటిగ్రేషనుతో జీఎస్టీ పన్ను వసూళ్లు 21 శాతం వృద్ధితో రూ.13,282 కోట్లకు చేరాయి. ఖనిజాల్లో 17.9 శాతం, విద్యుత్ వినియోగం 22.2 శాతం మేర పెరిగింది. జూలై మాసానికి సంబంధించి పర్యాటకుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. దేశీయంగా 3.10 కోట్ల మంది, 35,951 మంది విదేశీ టూరిస్టులు రాష్ట్రానికి వచ్చారని జూలై నెల ఆర్థిక నివేదిక పేర్కొంది. రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహం కూడా ఆశాజనకంగా ఉంది. రూ. 2.88 లక్షల కోట్ల విలువైన మెగా ప్రాజెక్టుల పెట్టుబడులు గ్రౌండింగ్ తో 75.4 శాతం మేర, రూ. 60 వేల కోట్ల మేర ఎంఎస్ఎంఈ రంగ పెట్టుబడులు 73.6 వృద్ధిని నమోదు చేశాయి. పన్ను, పన్నేతర ఆదాయాల్లో గణనీయంగా వృద్ధి నమోదు అయ్యింది. 2025-26 రెండో త్రైమాసికంలో వ్యవసాయ రంగం 13.5 శాతం మేర వృద్ధి నమోదు చేసింది. పారిశ్రామిక రంగం 10.6 శాతం మేర, సేవల రంగం 9.9 శాతం వృద్ధితో ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలిచాయి. ఫలితంగా కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూనే ప్రజా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోంది.

**ఎల్ నినో సంక్షోభంలో లక్ష్యాల్ని సాధించాలి :** ఎల్ నినో లాంటి సంక్షోభ సమయంలోనూ రాష్ట్ర స్థూల ఉత్పత్తి లక్ష్యాలను చేరుకునేలా ప్రణాళికలు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళికా విభాగం అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ ముందుకు వెళ్లాలని సీఎం సూచించారు. వాణిజ్య పన్నుల శాఖ తరహాలోనే అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ టెక్నాలజీని సమర్ధంగా అనుసంధానించి లక్ష్యాలను చేరుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం ఉందని కృష్ణా నదిలో ప్రవాహాలు లేని కారణంగా శ్రీశైలం, నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులు ఇంకా పూర్తిగా నిండలేదని.. గోదావరికి వచ్చిన వరద ప్రవాహాలను మళ్లించి కృష్ణా డెల్టాకు నీరిచ్చామని సీఎం పేర్కొన్నారు. భూగర్భ జలాలు కూడా తగ్గుతున్నాయని.. ఈ నేపథ్యంలో స్థూల ఉత్పత్తి పడిపోకుండా వివిధ శాఖలతో సమన్వయం చేసుకుని కార్యాచరణ చేపట్టాలని సూచించారు. సమాచారాన్ని సమగ్రంగా విశ్లేషించి లోటుపాట్లను సరిచేసుకోవాలన్నారు. ప్రతీ ప్రభుత్వశాఖ అత్యున్నత స్థాయి లక్ష్యాలను చేరుకునేలా వనరుల నిర్వహణ చేపట్టాలన్నారు. నిర్దుష్టమైన ప్రమాణాలను అనుసరించి ఫలితాలు వచ్చేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. రూపొందించే ప్రతీ ప్రణాళికా రాష్ట్ర వృద్ధిరేటును పెంచేలా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజలపై ఎలాంటి ధరల భారం పడకుండా చూడాలని సూచించారు. నీటి లభ్యత, ఉత్పత్తులకు విలువ జోడింపు లాంటి అంశాలపై సూచనాత్మక కంటిజెన్సీ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఏపీ 15 శాతం వృద్ధిరేటు సాధించేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి కావాల్సిన ఉత్పత్తులపై ప్రభావం లేకుండా చూడాలన్నారు. జిల్లా, నియోజకవర్గం, మండలవారీగా నివేదికలు ఇస్తే లక్ష్యాల సాధన సులువు అవుతుందని సీఎం సూచించారు. ఈ సమీక్షకు ఆర్థిక, ప్రణాళికా శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్, జాయింట్ సెక్రటరీ శాంతి ప్రియా పాండే, ప్రణాళికా విభాగం డైరెక్టర్ బి. గోపాల్, ఏపీఎస్డీపీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వీఆర్ అలపర్తి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల భాగస్వామ్యంతో పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్




భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవానికి వచ్చిన స్పందనే నిదర్శనం. అలాగే వాస్తవాలను ప్రజలకు వివరించగలిగితే... ప్రభుత్వానికి ప్రజలే అండగా నిలుస్తారు. దీనికి కర్నూలులో డీఎస్సీ-2025 టీచర్లు చేపట్టిన కార్యక్రమమే ప్రత్యక్ష ఉదాహరణ. నెలవారీ ఆర్థిక ప్రగతి నివేదికపై సమీక్షించాం. జూలై నెలలో 10.70 శాతం వృద్ధిని నమోదు చేయగలిగాం. ఎల్ నినో ప్రభావం ఇప్పటి నుంచి ఎక్కువగా ఉండనుంది. ఇప్పుడే అసలు సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. వీటిని అధిగమించాలి."అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో సీఎస్ సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### యూపిఐ పేమెంట్స్‌పై ఛార్జీలు ఉండవు


కొన్ని రకాల లావాదేవీలకు మాత్రర భవిష్యత్తులో మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) వసూలు చేసే అవకాశం ఉందని తెలిపారు. దీనిని ఇంకా ఖరారు చేయలేదని, తరువాత నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. ఛార్జీలు వసూలు చేసేందుకు వీలు కలిగేంచేలా చట్టాన్ని సవరించామే తప్ప, వినియోగదారుల నుంచి ఇప్పటికిప్పుడు వసూలు చేయడానికి కాదని చెప్పారు. ఏ వస్తువుపై ఎండీఆర్ వసూలు చేయాలి, ఎంత ధరకు పరిమితం చేయాలన్న దాన్ని తరువాత నిర్ణయిస్తామని తెలిపారు. యూపీఐ విధానాన్ని 2016లో ప్రారంభించగా, అప్పటి నుంచి ఉచితంగా సేవలు అందిస్తున్నట్టు చెప్పారు. అది కొనసాగుతుందని తెలిపారు. చిరు వ్యాపారులపై భారం పడబోదన్నారు. అమెరికా ఒత్తిడి మేరకే యూపీఐ చెల్లింపులపై రుసుములు వసూలు చేయాలని నిర్ణయించారని సీపీఎం సభ్యుడు జాన్ బ్రిట్టాస్ ఆరోపించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ 'కమ్యూనిస్టులే అంత... వాస్తవాలు చెప్పరు. ఆపై వక్రీకరణలు' అని వ్యాఖ్యానించారు. సమాధానం వినే ధైర్యం లేని పిరికిపందలని విమర్శించారు.

### పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి



పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రో సలహాలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సమ్మిట్ పెట్టుబడులపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణకు ప్లాన్ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను సన్మానించాలని సూచించారు. గత ఏడాది పెట్టుబడులు, పురోగతిపై పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

### నకిలీ పోలీసులతో ర్యాలీలా?



పోలీసు వ్యవస్థ గౌరవాన్ని, విశ్వసనీయతను దెబ్బతీసే ఏ ఒక్క చర్యను కూడా కూటమి ప్రభుత్వం ఉపేక్షించబోదని హోంమంత్రి స్పష్టం చేశారు. స్వార్థ రాజకీయాల కోసం ప్రభుత్వ వ్యవస్థలను దిగజార్చాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ఘటనలో ర్యాలీలో పాల్గొన్న నకిలీ పోలీసులతో పాటు, వారి వెనకుండి నడిపించిన అసలు వైసీపీ సూత్రధారులపైనా చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి అనిత హెచ్చరించారు.

### గల్లంతైన 65 లక్షల ఓట్లలో నాది కూడా ఉంది



నటన నేర్చుకుంది కూడా ఇక్కడే. అన్నిటికంటే ముఖ్యంగా.. నేను ఈ నియోజకవర్గం నుంచి ఎంపీ అభ్యర్థిగా కూడా పోటీ చేశాను. అయినా నా ఓటును తొలగించారని ఆ వీడియోలో చెప్పారు. మళ్లీ ఓటర్ కార్డు పొందడానికి ఏ డాక్యుమెంట్లు అడుగుతారో అని వ్యంగ్యంగా అన్నారు. తాను అన్నిటికీ సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 'మీకు ఓటు వేయని వారిని తొలగించే అధికారం మీకు ఉండొచ్చు. కానీ మిమ్మల్ని అధికారం నుంచి దింపకుండా మమ్మల్ని ఆపగలరా?' అని గేమ్ ఆన్ అంటూ ప్రశ్నించారు. ఇక ప్రకాశ్ రాజ్‌కు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణతో సహా నాలుగు రాష్ట్రాల్లో ఓటరు కార్డులు ఉన్నాయనే ఆరోపణలపై ఇటీవల బెంగళూరులో కేసు నమోదైంది. నోటీసులకు స్పందించకపోవడంతో ఆయనపై నాన్-బెయిలబుల్ వారెంట్ కూడా జారీ చేశారు. ఈ కేసులో జులైలో బెంగళూరు కోర్టు ముందు ప్రకాశ్ రాజ్ హాజరుకాగా.. వాదనలు విన్న న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.

# ఆక్వా రంగానికి 'పవర్' ఊరట

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆక్వారంగం అనేది సీఎం చంద్రబాబు నాయుడి మానసపుత్రిక అని అభివర్ణించిన ఆయన, ఐదు కోట్ల ఆంధ్రులు చేసుకున్న పూర్వజన్మ సుకృతం వల్లనే చంద్రబాబు వంటి దార్శనిక నేత దక్కారని కొనియాడారు. 2019లో ప్రజలు ఆవేశపడి దోపిడీదారులకు అధికారం కట్టబెట్టడం వల్లే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఐదేళ్లపాటు తీవ్ర ఐసీయూ స్థితిలోకి వెళ్లిందని, నాటి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఇప్పుడు జగన్ ప్రతి చిన్న విషయాన్నీ సమస్యగా చిత్రీకరించే చవకబారు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.ఎంతటి నిధుల కొరత ఉన్నప్పటికీ ఆక్వా రైతులను ఆదుకోవాలనే ఏకైక సంకల్పంతో ఈ భారీ విద్యుత్ సబ్సిడీని సకాలంలో విడుదల చేశామని మంత్రి వెల్లడించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ హామీతో పాటు, చెప్పని అనేక సంక్షేమ కార్యక్రమాలను సైతం ఈ 26 నెలల స్వల్ప వ్యవధిలోనే నెరవేర్చామని గర్వంగా ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ సాయంతో ఏపీ అభివృద్ధి పథంలో పరుగులు తీస్తోందని, రాష్ట్రానికి ఉన్న సుదీర్ఘ తీరప్రాంతాన్ని ప్రధాన ఆదాయ వనరుగా మారుస్తూ 'బ్లూ ఎకానమీ' దిశగా ఆంధ్రప్రదేశ్‌ను సరికొత్త శిఖరాలకు తీసుకెళుతున్నామని చెప్పారు.



## అనారోగ్య, ప్రమాద బాధితులకు కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

### రూ.22.68 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



జగ్గయ్యపేట, ప్రజాభూమి

అనారోగ్యం, ప్రమాదాలు, ఇతర అత్యవసర వైద్య చికిత్సల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు.జగ్గయ్యపేట నియోజకవర్గంలోని జగ్గయ్యపేట పట్టణం, జగ్గయ్యపేట మండలానికి చెందిన 40 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.22,68,137 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మంగళవారం జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో బాధితులకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ, మధ్యతరగతి కుటుంబాల్లో అనుకోని అనారోగ్య సమస్యలు, ప్రమాదాలు ఎదురైనప్పుడు వైద్య ఖర్చులు వారి కుటుంబాలను తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తాయని, అలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. వైద్య చికిత్స కోసం ఖర్చు చేసిన కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం వల్ల బాధిత కుటుంబాలకు కొంతమేర ఆర్థిక ఊరట లభిస్తుందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలనే లక్ష్యంతో వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు.ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే రాజగోపాల్ తెలిపారు. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా అర్హత కలిగిన ప్రతి ఒక్కరి దరఖాస్తును పరిశీలించి, ప్రభుత్వ స్థాయిలో అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.అనేక కుటుంబాల్లో కుటుంబ పెద్దలు అనారోగ్యానికి గురైనప్పుడు వైద్య ఖర్చులు భరించడం కష్టంగా మారుతుందని, అలాంటి సమయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు వారికి ఎంతో ధైర్యాన్ని ఇస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని బాధితులు మెరుగైన వైద్యం పొందాలని ఆకాంక్షించారు.జగ్గయ్యపేట పట్టణానికి చెందిన 10 మంది లబ్ధిదారులకు రూ.7,19,736,జగ్గయ్యపేట మండలానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు రూ.15,48,401,మొత్తంగా 40 మంది లబ్ధిదారులకు రూ.22,68,137 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.జగ్గయ్యపేట పట్టణం – 10 మంది లబ్ధిదారులుబొమ్మకంటి షణ్ముఖ రాఘవేంద్ర – రూ.54,920షేక్ అతియా – రూ.46,444బండి నాగేశ్వరరావు – రూ.1,66,500పల్లిపోటి ఉమా – రూ.30,786తమిశ కృష్ణమూర్తి – రూ.96,845షేక్ సాజిదా – రూ.64,317మేడిశెట్టి హనుమంతరావు – రూ.25,166పూరి స్వరూపారాణి – రూ.28,734మేక రాధ – రూ.23,400గజ్జల సత్యనారాయణ – రూ.1,82,624_మొత్తం: రూ.7,19,736*జగ్గయ్యపేట మండలం – 30 మంది లబ్ధిదారులుగౌరవరం గద్దల మహేష్ – రూ.56,851చిల్లకల్లు చందన – రూ.90,822పరిటాల నాగేశ్వరరావు – రూ.57,809_చిల్లకల్లు*:శర్ల జస్వంత్ కుమార్ – రూ.83,997గౌరంట్ల ఉదయ్ – రూ.66,705యామర్తి కార్తీక్ – రూ.31,795ఎర్రబోలు నరసింహారావు – రూ.30,178 షేక్ మహమ్మద్ పేట*:తుటకూరి షణ్ముఖ చారి – రూ.65,500షేక్ మస్తాన్ బి – రూ.44,231మోరే మంజుల – రూ.13,871పగిడిపర్తి నాగేశ్వరరావు – రూ.42,638షేక్ మస్తాన్ బి – రూ.18,646షేక్ మొహమ్మద్ జాన్ – రూ.41,984మల్కాపురం:ఎండ్రాతి తిరుపతమ్మ – రూ.38,734మారెంపాటి హనుమాయమ్మ – రూ.68,000గాలి ప్రమీల – రూ.42,919బండిపాలెం:నెమలి యేసు – రూ.86,174పొందూరు పిచ్చయ్య – రూ.43,727తాటి వెంకట రామారావు – రూ.47,757గుండబోయినపాలెం*:మాలావత్తు మహేందర్ – రూ.2,21,826జంగాల రమాదేవి – రూ.23,920ధర్మవరప్పాడు తండా:భూక్య లీలా కుమార్ నాయక్ – రూ.48,462రావిరాల:తక్షల నరసింహారావు – రూ.70,000బూదవాడ*:చెన్నకేసి రాజ్యం – రూ.34,341గద్దం నాగేశ్వరరావు – రూ.32,284,జయంతిపురం:మాలవతు చెంచులక్ష్మి – రూ.24,002బాణావతు లక్ష్మి – రూ.24,001ముక్త్యాల:వెంది వేదానంద కార్తికేయ – రూ.23,465అన్నవరం*:షేక్ నబియాబి – రూ.36,300అనుమంచిపల్లి*:జడ గంగాభవాని – రూ.37,462మొత్తం: రూ.15,48,401ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించినందుకు బాధిత కుటుంబాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, తమ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ కంచేటి గీతారాణి మరియు వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్ సీపీకి కొత్త నిర్వచనం చెప్పిన వైఎస్ఆర్

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ / చల్లపల్లి

వైఎస్ఆర్ సీపీకి తెలుగుదేశం పార్టీ చల్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు కొత్త నిర్వచనం చెప్పారు.చల్లపల్లి మండల పరిధిలోని మేకావారిపాలెం గ్రామంలోని యార్లగడ్డ శ్రీనివాసరావు స్వగృహంలో స్థానిక పార్టీ నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాల కాలంలో అప్పటి ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా నిరుద్యోగులను ఇబ్బందులకు గురి చేశారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు మంచి చేయడం చేతకాదని అంతేకాకుండా మంచి చేసే వారిని అడ్డుకోవడం వారి నైజం అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత మంత్రి నారా లోకేష్ దే అన్నారు. నిష్పక్షపాతంగా డీఎస్సీ నిర్వహిస్తే అవకతవకలు జరిగాయంటూ వైసీపీ ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు.సాక్ష్యాలు లేకుండా ఆరోపణలు చేస్తూ, మంత్రి లోకేష్ ను రాజీనామా చేయాలని ఆందోళనలు చేయడం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల పిచ్చితనానికి పరాకాష్టగా నిలుస్తుందన్నారు. ఇదే విషయంపై హైకోర్టు చెంపదెబ్బ పెట్టినా సిగ్గు లేకుండా సుప్రీంకోర్టుకు వెళ్లడం వారి అవివేకతనానికి నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. పవన్ కళ్యాణ్ కాళ్లు కడిగి ఆ నీరు నెత్తి మీద పోసుకుంటే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చేసిన కొన్ని తప్పులనైన దేవుడు క్షమిస్తాడని దుయ్యబట్టారు. తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ మాట్లాడుతూ, వైసీపీ నేతలకు సిగ్గులేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వారి హయాంలోని ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల పాటు డీఎస్సీ ఊసు కూడా ఎత్తని వైసిపికి డిఎస్సీపై మాట్లాడే అర్హత లేదన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గుత్తికొండ వంశీకృష్ణ, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ నబీ ఘోరిలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు వత్సవాయి పాఠశాల విద్యార్థిని ఎం సాత్విక ఎంపిక

### జిల్లా స్థాయి సెలక్షన్స్‌లో సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిన ఎం. సాత్విక

జగ్గయ్యపేట, ప్రజాభూమి

క్రీడా రంగంలో వత్సవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుతున్నారు. తాజాగా పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని ఎం. సాత్విక అండర్–17 బాలికల ఖోఖో విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై పాఠశాలకు, తల్లిదండ్రులకు, వత్సవాయి మండలానికి గర్వకారణంగా నిలిచింది.ఎన్‌టీఆర్ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన నందిగామ జెడ్పీహెచ్ఎస్‌లో అమరావతి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్–2026లో భాగంగా జిల్లా స్థాయి టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ నిర్వహించారు. అండర్–17 వయస్సు బాలబాలికలకు, అండర్–23 వయస్సు పురుషులు, మహిళలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర క్రీడల్లో ఈ జిల్లా స్థాయి పోటీలు, సెలక్షన్స్ నిర్వహించారు.జిల్లాలోని వివిధ పాఠశాలలు, విద్యాసంస్థలకు చెందిన క్రీడాకారులు ఈ సెలక్షన్స్‌లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఇందులో భాగంగా జెడ్పీహెచ్ఎస్ వత్సవాయికి చెందిన 10వ తరగతి విద్యార్థిని ఎం. సాత్విక అండర్–17 ఖోఖో బాలికల విభాగంలో పాల్గొని తన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించింది. పోటీల్లో సాత్విక కనబరిచిన ప్రతిభను గుర్తించిన ఎంపిక కమిటీ ఆమెను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసింది.సాత్విక రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో వత్సవాయి పాఠశాలలో ఆనందం వ్యక్తమవుతోంది. చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకున్న సాత్విక జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి చేరుకోవడం పట్ల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు ఈ నెల 19వ తేదీ నుంచి 24వ తేదీ వరకు తిరుపతిలో నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో ఎన్‌టీఆర్ జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్న ఎం. సాత్విక మరింత ఉత్సాహంతో సాధన చేసి రాష్ట్ర స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని పాఠశాల ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించి వత్సవాయి పాఠశాలకు, ఎన్‌టీఆర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు.సాత్విక రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక కావడంపై పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు ఎన్. బాబు రావు, బి. నాగమణి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేలా నిరంతరం ప్రోత్సహిస్తున్నామని, క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, జట్టు స్ఫూర్తి, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని వారు తెలిపారు.అదేవిధంగా పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు కె.వి. శ్రీనివాసరావు, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ అద్దంకి సుధాకర్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కె. సామ్రాజ్యంతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది సాత్వికను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాల విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, రాబోయే రోజుల్లో మరింత మంది విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు ఇది ప్రోత్సాహాన్ని అందిస్తుందని వారు పేర్కొన్నారు.సాత్వికను అభినందిస్తూ పాఠశాల సిబ్బంది మాట్లాడుతూ "జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం సాధారణ విషయం కాదు. క్రమశిక్షణతో సాధన చేయడం, పట్టుదలతో ముందుకు సాగడం వల్లే ఈ అవకాశం దక్కింది. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా సాత్విక అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు.కాగా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సాత్వికకు తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తిరుపతిలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో సాత్విక తన ప్రతిభను మరోసారి చాటుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని వత్సవాయి గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. వత్సవాయి పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థిని ఎంపిక కావడం పాఠశాల క్రీడా చరిత్రలో మరో మైలురాయిగా నిలిచింది.



## ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో వైభవంగా శ్రావణ మాస ఉత్సవాలు



జగ్గయ్యపేట, ప్రజాభూమి

పట్టణంలోని చారిత్రక ప్రాశస్తం కల మహా మహిమాన్వితమైన ముత్యాలమ్మ అమ్మ వారి శ్రావణ మాస ఉత్సవాలు ఈనెల 13వ తేదీ నుంచి సెప్టెంబర్ 11వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం కమిటీ సభ్య లు తెలిపారు. శ్రావణ మాసం సందర్భంగా ముత్యా లమ్మ అమ్మవారి ఆలయంలో ప్రతి ఆదివారం, గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 13వ తేదీ గురువారం శ్రావణ మాస ప్రారంభ సందర్భంగా ఉదయం 9 గంటలకు అమ్మవారికి అభిషేకం ,గణపతి పూజ, పుణ్యాహ వాచన, కుంకుమ పూజ మరియు మంగళ హారతుల తో శ్రావణమాస ఉత్సవాలను ప్రారంభించను నట్లు తెలిపారు. శ్రావణ మాసంలో వచ్చే ఒకటవ గురువారం ఈనెల 13వ తేదీన అమ్మవారికి వెండి కవచ అలంకారం ,16వ తేదీ ఒకటవ ఆదివారం గాజుల అలంకారం, ఆగస్టు 20వ తేదీ రెండవ గురువారం గాయత్రీ దేవి అలంకారం ,23వ తేదీ రెండవ ఆదివారం శాఖంబరి అలంకారం ,27వ తేదీ మూడవ గురువారం కనకదుర్గ అమ్మవారి అలంకారం ,30వ తేదీ మూడవ ఆదివారం ధనలక్ష్మి అమ్మవారి అలంకారం, సెప్టెంబర్ మూడవ తేదీ నాలుగవ గురువారం సరస్వతి అమ్మవారి అలంకారం, సెప్టెంబర్ 6వ తేదీ నాలుగవ ఆదివారం పుష్పాలంకారం, సెప్టెంబర్ పదవ తేదీ ఐదవ గురువారం అమ్మవారిని రాజరాజేశ్వరిగా అలంకరించనున్నట్లు తెలిపారు. శ్రావణ మాసంలో ప్రతి ఆదివారం గురువారం లలో భక్తులచే మేళతాళాలతో గండా దీపాలతో బోనాలను సమర్పణ, దాతల సహకారంతో ప్రతి ఆదివారం గురువారం సాయంత్రం అమ్మవారి గుడికి విద్యుత్ దీపాలంకరణ అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు నామ సంకీర్తనలు కుంకుమ పూజలు నిర్వహించ నున్నట్లు తెలిపారు.

శ్రావణ మాస ఉత్సవాల సందర్భంగా ముత్యాల మ్మ అమ్మవారి వైభవోపేతంగా కార్యక్రమాల నిర్వహించనున్నట్లు ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థాన కమిటీ అధ్యక్షులు అప్పన మణికుమార్, ఉపాధ్యక్షులు నోముల శివకుమార్ ,కార్యదర్శి కొత్త రమేష్ ,సహాయ కార్యదర్శి కొంకిమళ్ళ సురేష్, కోశాధికారి అప్పన వెంకట పిచ్చయ్య, గౌరవ సలహాదారు ఎర్ర శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు చేదే వెంకట శ్రీరంగం, దేవరశెట్టి నాగప్రసాద్, తునికి పాటి నాగమల్లేశ్వర చారి ,ఆరేపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆలయ అర్చకులు మార్తి సాంబశివ శాస్త్రి ఆధ్వర్యంలో పూజకార్యక్రమాలను నిర్వహించి నట్లు వివరించారు. శ్రావణ మాస ఉత్సవాల సందర్భంగా ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు కోరారు.

## ఆంధ్రప్రదేశ్ రైతుల సగటు నెలవారీ ఆదాయం రూ.10,480

### 93.2 శాతం వ్యవసాయ కుటుంబాలు అప్పుల్లోనే! లోక్‌సభలో విస్పష్టం చేసిన కేంద్ర వ్యవసాయ శాఖ



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ కుటుం బాల సగటు నెలవారీ ఆదాయం, రైతుల రుణభారం మరియు వారి ఆదాయాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై మచిలీపట్నం ఎంపీ బాలశౌరి వల్లభనేని లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామనాథ్ ఠాకూర్ రాతపూర్వక సమాధానం ఇచ్చారు.ప్రధాన గణాంకాలు :సగటు నెలవారీ ఆదాయం: నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ (NSO) నిర్వహించిన తాజా సర్వే ప్రకారం, 2019 నాటికి ఏపీలో గ్రామీణ వ్యవసాయ కుటుంబ సగటు నెలవారీ ఆదాయం రూ.10,480గా నమోదైంది.పెరిగిన రుణభారం: రాష్ట్రంలో రుణభారంలో ఉన్న వ్యవసాయ కుటుంబాల శాతం 2012-13లో 92.9% ఉండగా, 2018-19 నాటికి అది 93.2% కి పెరిగింది.(గమనిక: 2019 తదుపరి సంవత్సరాలకు సంబంధించిన తాజా సర్వే గణాంకాలు ఇంకా అందుబాటులోకి రాలేదని కేంద్రం తెలిపింది).

రైతుల ఆదాయం పెంపునకు కేంద్రం చర్యలు & పథకాలు:వ్యవసాయం రాష్ట్ర పరిధిలోని అంశమైనప్పటికీ, రైతుల సంక్షేమానికి విధానపరమైన, బడ్జెట్ పరమైన మద్దతు ఇస్తున్నామని కేంద్రం పేర్కొంది. తక్కువ వడ్డీకే రుణాలు (KCC & MISS):కిసాన్ క్రెడిట్ కార్డు (KCC) ద్వారా 7% వడ్డీతో స్వల్పకాలిక రుణాలు.సకాలంలో రుణాలు చెల్లించే రైతులకు 3% ప్రోత్సాహకం (Prompt Repayment Incentive) దక్కడంతో, సమర్థవంతమైన వడ్డీ రేటు 4% కే పరిమితమవుతుంది.దేశవ్యాప్తంగా సంస్థాగత వ్యవసాయ రుణాలు 2014-15లో రూ.8.5 లక్షల కోట్లు ఉండగా, 2025-26 నాటికి రూ.28 లక్షల కోట్లకు పెరిగాయి.

PM-KISAN ద్వారా ఏటా రూ.6,000:చిన్న, సన్నకారు రైతులకు సంవత్సరానికి రూ.6,000 చొప్పున మూడు విడతల్లో నేరుగా DBT ద్వారా అందిస్తున్నారు.ఇప్పటివరకు 23 విడతల్లో రూ.4.47 లక్షల కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో జమ చేశారు.

ఫసల్ బీమా & కనీస మద్దతు ధర (MSP):PMFBY: 2016 నుండి 2025-26 వరకు రూ.2.02 లక్షల కోట్ల విలువైన పంట నష్టపరిహార క్లెయిమ్‌లను పరిష్కరించారు.MSP పెంపు: ఉత్పత్తి వ్యయంపై కనీసం 50% రాబడి లభించేలా అన్ని ప్రధాన పంటలకు కనీస మద్దతు ధరను పెంచుతున్నారు.

ఎంపీ బాలశౌరి వ్యాఖ్య:"రైతుల ఆదాయాన్ని పెంచడం, రుణభారాన్ని తగ్గించడం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతీ రైతుకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలి."

## ఎస్టీ విద్యార్థుల పట్ల విశ్రాంత ప్రధానోపాధ్యాయుని ప్రత్యేక చొరవ

### తల్లికి వందనం నగదుతో విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ / మోపిదేవి

తన పదవీకాలం ముగిసిన తరువాత ఒక విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు తన పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ఎస్టీ విద్యార్థుల పట్ల చూపించిన ప్రత్యేక చొరవ పలువురిని ఆకట్టుకుంటుంది. తల్లికి వందనం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన నగదుతో విద్యార్థుల భవిష్యత్తుకు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు తుంగల చంద్రశేఖర్ పునాది వేశారంటూ గ్రామస్తుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఇక వివరాలలోకి వెళితే మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారి పాలెం గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వహించి, ఇటీవల పదవి విరమణ పొందిన తుంగల చంద్రశేఖర్ తాను పాఠశాలలో పనిచేసిన సమయంలో ఎస్టీ విద్యార్థుల పట్ల చూపిన చొరవ మిగిలిన ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తుంది. కొమరగిరి సిరిమ్మ తన నలుగురు పిల్లలను పాఠశాలలో చదివిస్తోంది. విద్యార్థులు ఆదియ్య, నాంచారయ్య, వెంకటేష్, భావన లు తుంగల చంద్రశేఖర్ చొరవతో అప్పట్లో పాఠశాలలో చేరారు. ఇటీవల గత కొద్ది నెలల క్రితం చంద్రశేఖర్ పదవీ విరమణ పొందారు. ఇదిలా ఉండగా విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు చొప్పున సిరిమ్మ బ్యాంకు ఖాతాలో నగదు జమ అయ్యాయి. సంబంధిత విషయాన్ని చరవాణి ద్వారా సిరిమ్మ కుమారుడు చంద్రశేఖర్ కు సమాచారం అందించాడు. తన పూర్వపు విద్యార్థి సమాచారం ద్వారా గ్రామానికి చేరుకున్న చంద్రశేఖర్ తల్లికి వందనం నగదు దుర్వినియోగం అవుతున్నాయన్న విషయం గ్రహించారు. గ్రామ ప్రముఖులు కోసూరు ధనుంజయరావు సహకారంతో గ్రామంలోని పిఎసిఎస్ లో నలుగురు విద్యార్థుల పేరిట 40 వేల రూపాయలు తల్లికి వందనం నగదును పిఎసిఎస్ చైర్మన్ కోసూరు నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యదర్శి వన్నెంరెడ్డి నాగరాజు ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. సంబంధిత నగదు కు సంబంధించిన పత్రాలను సిరిమ్మ సమక్షంలో ధనుంజయరావు వద్ద భద్రపరిచారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో విద్యార్థులకు కుటుంబంలో చదువుతున్న విద్యార్థులందరికీ తల్లికి వందనం నగదు జమ చేయడం సంతోషదాయకమని ఈ సందర్భంగా తుంగల చంద్రశేఖర్ పేర్కొన్నారు. 40 వేల రూపాయలు ఫిక్స్డ్ డిపాజిట్ చేయగా, మిగిలిన నగదు విద్యార్థుల అవసరాల నిమిత్తం తల్లి వద్ద ఉంచినట్లు తెలిపారు.పదవీ విరమణ పొందిన తరువాత సైతం తాను పనిచేసిన పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల భవిష్యత్తు కోసం తపన పడుతున్న తుంగల చంద్రశేఖర్ చేసిన పని పట్ల గ్రామస్తులు, తోటి ఉపాధ్యాయులు అభినందనలు తెలుపుతున్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అరజా వెంకట చలపతిరావు, గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

బుధవారం 12 ఆగస్టు 2026

# పగలు-రాత్రి వెలుగుతున్న వీధిలైట్లు

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఖజానాకు భారమా?

ప్రజాభూమిప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా చింతలపూడి ఎలక్ట్రికల్ సెక్షన్ పరిసర గ్రామాల్లో విద్యుత్ శాఖ అధికారులు విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రాత్రి వేళల్లో మాత్రమే వెలగాల్సిన వీధిలైట్లు పగలు--రాత్రి తేడా లేకుండా నిరంతరం వెలుగుతుండటంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చింతలపూడి ఎలక్ట్రికల్ సెక్షన్ పరిధిలోని ఎర్రగుంటపల్లి, రేచర్ల, వలసపల్లి, నాగిరెడ్డిగూడెం తదితర గ్రామాల్లో వీధిలైట్లు పగలు రాత్రి తేడా లేకుండా వెలుగుతూనే ఉన్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ పరిస్థితిని విద్యుత్ శాఖ సిబ్బంది గమనించకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని వారు విమర్శిస్తున్నారు.

**విద్యుత్ పొదుపు నినాదం కేవలం మాటలకేనా?**

ప్రభుత్వం విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని ప్రజలకు సూచిస్తుంటే, అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ వృథా కావడం ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "సోలార్ సూర్య ఘర్" వంటి పథకాల లక్ష్యం విద్యుత్ వినియోగాన్ని సమర్థవంతంగా మార్చడమే కాగా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోందని ప్రజలు అంటున్నారు.

**బిల్లుల భారం ఎవరి భుజాలపై?**

నిరంతరం వెలుగుతున్న వీధిలైట్లకు అయ్యే విద్యుత్ బిల్లులను ఎవరు చెల్లిస్తారు అనే ప్రశ్న తలెత్తుతోంది. గతంలో గ్రామపంచాయతీల నుంచి విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించకపోతే కొన్ని గ్రామాల్లో రాత్రివేళల్లో కూడా వీధిలైట్లు నిలిపివేసిన సందర్భాలు ఉన్నాయని ప్రజలు గుర్తుచేస్తున్నారు. అయితే ఇప్పుడు పగటి వేళల్లో కూడా లైట్లు వెలుగుతుండటంతో గ్రామపంచాయతీలపై అదనపు ఆర్థిక భారం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.

**"ఇక్కడ లైట్లు ఎప్పుడూ ఆరవు"**

స్థానిక ప్రజలను వివరణ కోరగా, "మా గ్రామంలో వీధిలైట్లు ఎప్పుడూ ఆరవు. అధికారులు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో కూడా తెలియదు. సమస్యపై ఎవరూ పట్టించుకోవడం లేదు" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

**వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్.**

ప్రభుత్వం నుంచి జీతభత్యాలు పొందుతున్న అధికారులు విద్యుత్ వృథాను అరికట్టడంలో నిర్లక్ష్యం వహించకూడదని ప్రజలు కోరుతున్నారు. పగలు-రాత్రి వెలుగుతున్న



వీధిలైట్లను వెంటనే పరిశీలించి, రాత్రి వేళల్లో మాత్రమే పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా విద్యుత్ పొదుపుతో పాటు గ్రామపంచాయతీలపై పడుతున్న అదనపు భారం కూడా తగ్గుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రశాంతతకు ప్రాధాన్యం.. అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమిప్రతినిధి-ఏలూరు

కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలంతా ప్రశాంతంగా ఉన్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు ప్రజల్లో అలజడులు సృష్టించేందుకు విధ్వంస కార్యకలాపాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమాన్ని ఏలూరు నియోజకవర్గంలోని 25వ డివిజన్ శనివారపుపేటలో నిర్వహించారు. కార్యక్రమానికి బడేటి చంటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ



చిహ్నమైన సైకిల్‌పై అమరావతి సర్కిల్ నుంచి శనివారపు పేట వరకు ప్రయాణించి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం సిద్ధి వినాయక ఆలయంలో పూజలు నిర్వహించారు. డివిజన్‌లో ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేసి, పథకాలు అందుతున్న తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక చేనేత పరిశ్రమను సందర్శించి నేత కార్మికులతో మాట్లాడటంతో పాటు స్వయంగా మగ్గం నేశారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సుమారు రూ.7 కోట్ల సాయం అందించినట్లు తెలిపారు. మరో 10 మంది పేదలకు హౌసింగ్ లోన్లు మంజూరు చేయించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మెగా డీఎస్సీ విషయంలో వైసీపీ నాయకులు అనవసరంగా అలజడులు సృష్టిస్తున్నారని విమర్శించారు. ప్రజల ప్రశాంతతకు భంగం కలగకుండా కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మీరావలీ, పలువురు కార్పొరేషన్ డైరెక్టర్లు, పార్టీ నాయకులు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుపతి డిగ్రీ కళాశాలలో ఎన్సిసిపై శిక్షణ తరగతులు.

ప్రజాభూమి ప్రతినిధి-చింతలపూడి.

చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ యూనిట్‌కు 7.62 మి.మీ. ఎస్ఎల్మ్మీ రైఫిల్స్ ప్రారంభంచింతలపూడి, ఆగస్టు 11, 2026స్థానిక చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ క్యాడెట్ల శిక్షణ కోసం దాతల సహకారంతో సమకూర్చిన7.62 మి.మీ. ఎస్ఎల్ఆర్ డమ్మీ రైఫిల్స్ ప్రారంభ కార్యక్రమం మంగళవారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతలపూడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. క్రాంతి కుమార్ హాజరై డమ్మీ రైఫిల్స్‌ను ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరావు, అధ్యాపకులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, సిబ్బంది మరియు పలువురు ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ, ఎన్‌సీసీ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, శారీరక దారుఢ్యం, బాధ్యతాయుతమైన ప్రవర్తనవంటి లక్షణాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. డమ్మీ రైఫిల్స్ ద్వారా క్యాడెట్లు డ్రిల్, రైఫిల్ హ్యాండ్లింగ్, పరేడ్ కదలికలు మరియు ప్రాథమిక ఎన్‌సీసీ శిక్షణను సురక్షితమైన వాతావరణంలో అభ్యసించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. ఈ విలువైన డమ్మీ రైఫిల్స్ సమకూర్చేందుకు సహకరించిన దాతలకు ఎన్‌సీసీ అధికారిని లెఫ్టినెంట్ జి జీవన మౌనిక ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. సహకరించిన వారిలో: కె. రత్నకుమార్ రిటైర్డ్ జువాలజీ లెక్చరర్ఎన్.జె.కె. నరేంద్ర కుమార్ - ఫిజిక్స్ లెక్చరర్గా. వి. మదన్ మోహన్ బోటనీ లెక్చరర్ డా. జి. శ్రీనివాస్తెలుగు లెక్చరర్ డా. సయ్యద్ మీర్ హసీం - ఇంగ్లీష్ లెక్చరర్గా. అమ్జద్ అలీ - ఫిజికల్ డైరెక్టర్ డి. శంకర్ పోలయ్య - ఎకనామిక్స్ లెక్చరర్శ్రీ పి. రాజాబాబు - కామర్స్ లెక్చరర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చింతలపూడి కాంట్రాక్ట్ లెక్చరర్ల ఫ్రాటర్నిటీ జి. జీవన మౌనిక ఎన్‌సీసీ ఏఎన్ఓవీరందరి సహకారం ఎన్‌సీసీ క్యాడెట్ల శిక్షణకు ఎంతో దోహదపడుతుందని, యువతలో క్రమశిక్షణ, నాయకత్వం, ఆత్మవిశ్వాసం, బృంద స్ఫూర్తి మరియు సేవాభావాన్ని పెంపొందించేందుకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్సిసి విద్యార్థులు కళాశాలలో ఎన్నో సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారని, చింతలపూడి పట్టణంలో ఎన్నో అవగాహన కార్యక్రమాలు కల్పించారని, వారు కళాశాలకు చేసిన సేవలను గుర్తు చేస్తూ ఎన్సిసి క్యాటలను కొనియాడారు. ఈ డమ్మీ రైఫిల్స్ ను సక్రమంగా ఉపయోగించుకుని భవిష్యత్తులో మంచి స్థానాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ముఖ్య అతిథి శ్రీ టి. క్రాంతి కుమార్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, ఎన్‌సీసీ క్యాడెట్లు మరియు దాతలకు ఎన్‌సీసీ యూనిట్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమాన్ని ముగించారు.

# ప్రజా హక్కుల పరిరక్షణే ఎర్రజెండా లక్ష్యం....

## సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య....

ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

ప్రజా హక్కుల పరిరక్షణ కోసం ఎర్రజెండా అలుపెరుగని పోరాటం చేస్తుందని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పేర్కొన్నారు. మంగళవారం కామవరపుకోట మండలం కామవరపుకోటలో సిపిఐ ప్రచార ఆందోళన, పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ టీవీఎస్ రాజు అధ్యక్షతన పలుచోట్ల జరిగిన సభలలో కృష్ణ చైతన్య మాట్లాడుతూ కమ్యూనిస్టులు అధికారమే పరమావధి కాకుండా ప్రజా ప్రయోజనాల కోసం విస్తృతంగా పోరాడుతారని తెలిపారు. విద్యార్థి నుంచి కార్మికుడి వరకు,రైతు నుంచి మహిళల వరకు,ఉద్యోగుల నుండి నిరుద్యోగుల వరకు అన్ని వర్గాల ప్రజల సమస్యలపై అండగా ఉండి పోరాడేది ఎర్రజెండా మాత్రమే అన్నారు. శ్రమజీవులు ఉన్నంతకాలం వారి పక్షాన ఎర్రజెండా అండగా ఉంటుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తున్నారని విమర్శించారు. దేశంలో అనేక ప్రధాన సమస్యలు తీవ్రంగా పీడిస్తుంటే కేంద్ర ప్రభుత్వ నేతలకు పట్టడం లేదన్నారు. ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వకుండా కేవలం లోక్ సభలో వందేమాతరం గీతంపై 10 గంటలు చర్చించారని ఎద్దేవా చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కార్మిక, రైతు,




వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోకపోతే పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో వన సంరక్షణ సమితులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలన్నారు. సిపిఐ మండల కన్వీనర్ టీవీఎస్ రాజు మాట్లాడుతూ మోడీ సర్కారు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాలకు రూపకల్పన చేస్తామని హెచ్చరించారు. బి కే యం యు మండల కార్యదర్శి గుమ్మడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజుకు రూ.700 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రలో పట్టణ కార్యదర్శి జి సత్యనారాయణ,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కే. సిద్ధు,ఏసు పాదం తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి కోసం మాదేపల్లిలో కృష్ణా డెల్టా రైతులు రోడ్డు దిగ్బంధనం

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

సాగునీటి కోసం కృష్ణా డెల్టా రైతులు మాదేపల్లి వద్ద ఏలూరు- కైకలూరు రోడ్డు దిగ్బంధనం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వరి నారుమళ్ళు ఎండిపోతున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోరా అంటూ ఎండిన వరి నారుతో అన్నదాతల ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన తెలియజేశారు. మండుటెండలో రాస్తారోకో నిర్వహించారు. సాగునీరు ఇచ్చి ఆదుకోండి అంటూ నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కృష్ణా డెల్టా రైతులు పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. అనేక ప్రత్యామ్నాయ మార్గాల



ద్వారా కృష్ణా డెల్టాకు సాగునీరు ఇచ్చే అవకాశం ఉన్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ప్రకాశం బ్యారేజీకి పెద్ద ఎత్తున నీరు వస్తోందని ఈ నీటిని కృష్ణా డెల్టాకు సాగుకు ఇస్తున్నామని స్వయంగా ముఖ్యమంత్రే ప్రకటించారని చెప్పారు. అయినా కేఈ కెనాల్‌కు సాగునీరు ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. ఏలూరు రూరల్ మండలంలోని 10 పదివేల ఎకరాల కృష్ణా ఆయకట్టుకు పోణంగి పుంత కాలువ ద్వారా గోదావరి జలాలు అందించే అవకాశం ఉందన్నారు. ఈ కాలువకు వెంటనే నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా రైతులు,సుంకరవారి తోట తదితర గ్రామాల రైతులు కౌలు రైతులు పాల్గొన్నారు.

## చిన్నారుల్లో మౌలిక నైపుణ్యాల పెంపునకు శిక్షణ

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

మూడు నుంచి ఆరు ఏళ్ల చిన్నారుల్లో తెలుగు, ఆంగ్లం, గణితంలో మౌలిక అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు పునాది స్థాయి అభ్యసన (జ్ఞాన జ్యోతి)శిక్షణ దోహదపడుతుందని మండల విద్యాశాఖ అధికారి-2 కొవ్వలి ఆనంద్‌కుమార్ తెలిపారు. ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ టీచర్లకు ఆరు రోజులపాటు నిర్వహించే పునాది స్థాయి అభ్యసన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని చిన్నారుల్లో భాష, గణిత నైపుణ్యాల ను పెంపొందించాలని సూచించారు. శిక్షకులుగా అంగన్వాడీ పర్యవేక్షకురాలు గుర్రం రాగమయి, ఉపాధ్యాయులు అంకం వెంకటేశ్వరరావు, పి.సతీష్‌కుమార్, ఎన్.దేవిడ్‌రాజు వ్యవహరించారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో ఘంటా ప్రసాదరావు.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఏలూరు పోస్టల్ కాలనీలో కొలువై ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారిని ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు డా. ఘంటా ప్రసాద్ రావు గారు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా డా. ఘంటా ప్రసాద్ రావుకి ఆలయ అర్చకులు, నిర్వాహకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అర్చకుల ఆశీర్వచనాలు స్వీకరించారు. స్వామివారి సన్నిధిలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, ఏలూరు జిల్లా మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు

## ఏఎంసీ మాజీ చైర్మన్ వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు జె.జానకి రెడ్డి చింతలపూడిలో అంతిమయాత్ర.

ప్రజాభూమి ప్రతినిధి-చింతలపూడి



మాజీ ఏఎంసి చైర్మన్.. జిల్లా మహిళా అధ్యక్షురాలు. జగ్గవరపు. జానకిరెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్న చింతలపూడి నియోజకవర్గం వైస్సార్సీపీ పార్టీ ఇంచార్జ్ కంభం విజయరాజు శాసన మండలి చైర్మన్ కోయ్యే. మోషేన్ రాజు ఏలూరు జిల్లా వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు దూలం. నాగేశ్వరావు డిఎన్ఆర్ మైత్రి డెవలపర్ అధినేత వీవీఎస్ రెడ్డి( సూర్రారెడ్డి).. చింతలపూడి వైస్సార్సీపీ సైన్యం సైతం జానకి రెడ్డికి ఘనమైన నివాళులు అర్పించి. జోహార్ జానకిరెడ్డి అనే నినాదాలతో చింతలపూడి మొత్తం మారుమోగేలా ఆమె అంతిమయాత్రలో పాల్గొన్న చింతల పూడి వైస్సార్సీపీ పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాస శివరాత్రికి శివాలయాల్లో ప్రత్యేక పూజలు

ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



మాస శివరాత్రి సందర్భంగా ఆగిరిపల్లి లోని శైవక్షేత్రాల్లో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహిం చారు. శ్రీ శోభనాచల గట్టుపై స్వయంభు బ్రహ్మసూత్ర సహిత శ్రీ దుర్గా పార్వతీ సమేత మల్లికా ర్జున స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకవారాభిషేకం, పంచామృత, ఫలరసాభిషేకాలు, అలంకరణ, సహస్రనామార్చన నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి సి. హెచ్. సాయి పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు. వరాహ పుష్కరిణి సమీపంలోని శ్రీ బాలాత్రిపుర సుందరి సమేత విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో విశేష అభిషేకాలు, అర్చనలు, అష్టోత్తర శతనామావళి అనంతరం అన్నాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

## ఆదర్శ పాఠశాలలో పెరిగిన విద్యార్థుల సంఖ్య



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల చేరికకు విశేష స్పందన లభించింది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 38 మంది కొత్త విద్యార్థులు పాఠశాలలో చేరడంతో మొత్తం విద్యార్థుల సంఖ్య 88కి చేరింది. గత ఏడాది 71 మంది విద్యార్థులు ఉండగా, ఈ ఏడాది గణనీయంగా పెరగడం పాఠశాలపై తల్లిదండ్రుల నమ్మకానికి నిదర్శనమని ప్రధానోపాధ్యాయుడు మక్కే వేణుగోపాలరావు తెలిపారు. మండలంలోని ఏడు ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో అత్యధిక విద్యార్థులతో ఆగిరిపల్లి పాఠశాల ముందంజలో నిలిచిందన్నారు. విద్యార్థుల చేరికకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయుడు మక్కే వేణుగోపాలరావుతో పాటు ఉపాధ్యాయులు దాసరి విజయదుర్గ, భీమవరపు హర్షవర్ధని, సర్నాల అరుణ, అడిగోపుల చిదానంద అంజనాదేవిని మండల విద్యాశాఖ అధికారులు ఎం. సత్యనారాయణ, కే. ఆనంద్ కుమార్ మరియు గ్రామస్తులు అభినందించారు.

## ఎలినినో ప్రభావం... ఆరుతడి పంటలపై దృష్టి




ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఎలినినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి, అపరాల పంటల సాగుపై దృష్టి సారించాలని మండల వ్యవసాయాధికారి జె. భవాని సూచించారు. అడవినెక్కలంలో మంగళవారం నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించారు. ప్రతి రైతు 11 అంకెల రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని, ప్రభుత్వ పథకాలు, రాయితీలు పొందేందుకు ఇది అవసరమని తెలిపారు. కార్యక్రమంలో ఏలూరు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి ఎం. ఉషాకుమారి, సిబ్బంది మున్నీసా, జయలక్ష్మి పాల్గొన్నారు.

## చిన్నారుల్లో మౌలిక నైపుణ్యాల పెంపునకు శిక్షణ

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



మూడు నుంచి ఆరు ఏళ్ల చిన్నారుల్లో తెలుగు, ఆంగ్లం, గణితంలో మౌలిక అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు పునాది స్థాయి అభ్యసన (జ్ఞానజ్యోతి)శిక్షణ దోహదపడు తుందని మండల విద్యాశాఖ అధికారి-2 కొవ్వలి ఆనంద్‌కుమార్ తెలిపారు. ఆగిరిపల్లి జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ టీచర్లకు ఆరు రోజులపాటు నిర్వహించే పునాది స్థాయి అభ్యసన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని చిన్నా రుల్లో భాష, గణిత నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. శిక్షకులుగా అంగన్వాడీ పర్యవేక్షకు రాలు గుర్రం రాగమయి, ఉపాధ్యాయులు అంకం వెంకటేశ్వరరావు, పి.సతీష్‌కుమా ర్, ఎన్.దేవి డ్‌రాజు వ్యవహరించారు. కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్సిసిపై శిక్షణ తరగతులు.

**ప్రజా భూమి ప్రతినిధి-చింతలపూడి**

చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్సీసీ యూనిట్‌కు 7.62 మి.మీ. ఎస్ఎల్మ్మీ రైఫిల్స్ ప్రారంభంచింతలపూడి, ఆగస్టు 11, 2026స్థానిక చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ క్యాడెట్ల శిక్షణ కోసం దాతల సహకారంతో సమకూర్చిన7.62 మి.మీ. ఎస్ఎల్ఆర్ డమ్మీ రైఫిల్స్ ప్రారంభ కార్యక్రమం మంగళవారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతలపూడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. క్రాంతి కుమార్ హాజరై డమ్మీ రైఫిల్స్‌ను ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరావు, అధ్యాపకులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, సిబ్బంది మరియు పలువురు ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ, ఎన్‌సీసీ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు,




ఆత్మవిశ్వాసం, శారీరక దారుఢ్యం, బాధ్యతాయుతమైన ప్రవర్తనవంటి లక్షణాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. డమ్మీ రైఫిల్స్ ద్వారా క్యాడెట్లు డ్రిల్, రైఫిల్ హ్యాండ్లింగ్, పరేడ్ కదలికలు మరియు ప్రాథమిక ఎన్‌సీసీ శిక్షణను సురక్షితమైన వాతావరణంలో అభ్యసించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు.ఈ విలువైన డమ్మీ రైఫిల్స్ సమకూర్చేందుకు సహకరించిన దాతలకు ఎన్‌సీసీ అధికారిని లెఫ్టినెంట్ జి జీవన మౌనిక ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. సహకరించిన వారిలో: కె. రత్నకుమార్ రిటైర్డ్ జువాలజీ లెక్చరర్ఎన్. జె.కె. నరేంద్ర కుమార్ - ఫిజిక్స్ లెక్చరర్డా. వి. మదన్ మోహన్ బోటనీ లెక్చరర్ డా.జి. శ్రీనివాస్తెలుగు లెక్చరర్ డా. సయ్యద్ మీర్ హాసీం - ఇంగ్లీష్ లెక్చరర్డా. అమ్జద్ అలీ - ఫిజికల్ డైరెక్టర్ డి. శంకర్ పోలయ్య - ఎకనామిక్స్ లెక్చరర్శ్రీ పి. రాజాబాబు - కామర్స్ లెక్చరర్ . ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చింతలపూడి కాంట్రాక్ట్ లెక్చరర్ల ఫ్రాటర్నిటీ జి. జీవన మౌనికఎన్‌సీసీ ఏఎన్‌ఓవీరందరి సహకారం ఎన్‌సీసీ క్యాడెట్ల శిక్షణకు ఎంతో దోహదపడుతుందని, యువతలో క్రమశిక్షణ, నాయకత్వం, ఆత్మవిశ్వాసం, బృంద స్ఫూర్తి మరియు సేవాభావాన్ని పెంపొందించేందుకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్సిసి విద్యార్థులు కళాశాలలో ఎన్నో సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారని, చింతలపూడి పట్టణంలో ఎన్నో అవగాహన కార్యక్రమాలు కల్పించారని, వారు కళాశాలకు చేసిన సేవలను గుర్తు చేస్తూ ఎన్సిసి క్యాటలను కొనియాడారు. ఈ డమ్మీ రైఫిల్స్ ను సక్రమంగా ఉపయోగించుకుని భవిష్యత్తులో మంచి స్థానాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందు కు సహకరించిన ముఖ్య అతిథి శ్రీ టి. క్రాంతి కుమార్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, ఎన్‌సీసీ క్యాడెట్లు మరియు దాతలకు ఎన్‌సీసీ యూనిట్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమాన్ని ముగించారు.

## లబ్ధిదారుల ఇంటికే వెళ్లి సీఎం సహాయ నిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

కొయ్యలగూడెం మండలం రామానుజపురం, సరిపల్లి, కన్నాపురం గ్రామాల్లో లబ్ధిదారుల ఇంటికి నేరుగా వెళ్లి సీఎం సహాయ నిధి (సీఎంర్ఫ్ ) చెక్కులను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా వైద్య చికిత్సకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున అవసరమైన సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.లబ్ధిదారులు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పిన్నమనేని మధు,జనసేన నాయకులు వామిశెట్టి మధు, కొప్పుల రాజేష్, సుంకర రాజేష్ (ఎంపీటీసీ),ఉదయ్ కిరణ్,తోట మోహనమురళి,ఆవల్ల పేర్రాజు,కొత్తపెల్లి శీనుగంట రాంబాబు, పారెపల్లి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అచ్చం నాయుడుకు ఆక్వా రాష్ట్ర అధ్యక్షుడు గాంధీ భగవాన్ రాజు అందజేత



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

ఏపీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడుకు ఏపీ రాష్ట్ర ఆక్వా సంఘ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీభవన్రాజు మంగళవారం ఆక్వా రైతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో ఒక వినతి పత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి అచ్చం నాయుడు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ వినతి పత్రం అందజేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి త్సవటపల్లి నాగభూషణం, బోనం వెంకట నరసయ్య, కొటికల కలపూడి కృష్ణ శ్రీ, సజ్జ వీర వెంకట సత్యనారాయణ, మల్ల రాంబాబు, పి సత్యనారాయణ రాజు, మేడిది జాన్ డేవిడ్ రాజు, మేక పనింద్ర ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# గర్భిణుల ఆరోగ్యంపై అప్రమత్తత అవసరం

**ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణుల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించి ఏఎన్‌సీ కార్యక్రమాన్ని వైద్యులు టీన, మహిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్యుల సూచన మేరకు రక్తపోటు, రక్తహీనత, బరువు తదితర పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భధారణ సమయంలో పోషకాహారం



తీసుకోవడంతో పాటు ఐరన్, ఫోలిక్ యాసిడ్, కాల్షియం మాత్రలను వైద్యుల సూచన మేరకు క్రమం తప్పకుండా వినియోగించాలని తెలిపారు. గర్భిణులు విశ్రాంతి తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, ప్రమాద సూచనలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అవగాహన కల్పించారు. ప్రతి గర్భిణీ తన ప్రసవ తేదీ, వైద్య పరీక్షల వివరాలను నమోదు చేసుకుని సకాలంలో వైద్య సేవలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ ఫిర్యాదులు సత్వరమే పరిష్కారం

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**

ఏలూరు, జిల్లాలో గత నెలరోజులలో 22ఏ జాబితా నుండి తొలగింపునకు 434 అర్జీలు అందగా 167 అర్జీలు పరిష్కరించామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి సాయి ప్రసాద్ కి చెప్పారు. 22ఏ భూ సమస్యల పరిష్కారం,రీసర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, రెవిన్యూ వన్, పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం, తదితర అంశాలపై రాష్ట్ర సచివాలయం నుండి మంగళవారం రాష్ట్ర భూపరిపాలన శాఖ



ముఖ్య కమీషనర్ జి. జయలక్ష్మి తో కలిసి సిఎస్ సాయిప్రసాద్ రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ సాయిప్రసాద్ మాట్లాడుతూ 22ఏ జాబితా నుండి తొలగింపునకు అందిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనలమేరకు ఉన్న దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని, నిబంధనల మేరకు లేని దరఖాస్తులను కారణాలను అర్జీదారులకు తెలియజేస్తూ తిప్పిపంపాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన అర్జీలను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ, డిఆర్ఓ ఏమి. శ్రీదేవి, నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, ఆర్డీఓ లు లక్ష్మీప్రసన్న, రమణ, ప్రభృతులు పాల్గొన్నారు.

## 2047 వికసిత్ భారత్ లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరి ఆలోచనలు, సూచనలు అందించాలి.

-జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ .



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**

ఏలూరు,జిల్లా కలెక్టరేటు జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబరు నుండి మంగళవారం “2047 వికసిత్ భారత్ లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరి ఆలోచనలు, సూచనలు అందజేసి భాగస్వాములు కావాలి” అనే అంశంపై జిల్లా, మండల వివిధ శాఖలు అధికారులతో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ నేను అనే కార్యక్రమం ద్వారా తమ ఆలోచనలు, సూచనలు సంక్షిప్తంగా కొద్ది సెకన్ల వీడియో రూపంలో తెలియజేసి, నిర్దేశించిన విధంగా అప్లోడ్ చెయ్యాలని అన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావనను పెంపొందించడంతో పాటు, వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు ఆలోచనలు, సూచనలను భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. నేను అనే కార్యక్రమాన్ని రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచేలా జాతియస్ఫూర్తితో లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. అన్ని శాఖలు అధికారుల నుండి క్రింది స్థాయి సిబ్బంది వరకు, పాఠశాలలు, కళాశాలలు విద్యార్థిని, విద్యార్థులు నేను అనే కార్యక్రమాన్ని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలని అన్నారు.గూగుల్ మీట్ లో జిల్లా, డివిజన్, మండల వివిధ శాఖలు అధికారులు ఆయా కార్యాలయంలో పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం. రెండేళ్ల సుపరిపాలన.

-రెండేళ్లలో కూటమి ప్రభుత్వం విజయాలు...

**ప్రజా భూమి ప్రతినిధి-చింతలపూడి**

నియోజకవర్గం అభివృద్ధి వైపు పరుగులు.సుపరిపాలనకు రెండేళ్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వినాశకర, విధ్వంసకర మరియు అవినీతి పరిపాలన అంతమై అభివృద్ధికి సంక్షేమానికి సమాజ శ్రేయస్సుకు ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూ నీతివంతంగా కొనసాగుతున్న కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన సందర్భంగా ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాల గురించి తెలియజేస్తూ ఇంకా మెరుగైన సంక్షేమ పథకాలు కూడా త్వరలోనే అమలు చేస్తామని తెలియజేస్తూ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంతో ఈరోజు ధర్మాజీగూడెం గ్రామంలో నాల్గవ రోజు డోర్ టూ డోర్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ సుధాకర్, సీనియర్ నాయకులు వేంపాటి ప్రసాద్, పాలవాగు నీటి సంఘం అధ్యక్షులు మోరంపూడి ప్రసాద్, జిల్లా కార్యదర్శి చెరువుగట్టు రామ్మోహన్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు పాతూరి శ్రీనివాసరావు, బూత్ కన్వీనర్ సొంగా రాటాలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.



## ప్రమాద భరితంగా మారిన మలుపుల్లోని పొదలు

**ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు.**

ప్రధాన రహదారులకు ఇరువైపులా పెరిగిన చెట్లు పొదలు కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ విధంగా వేలేరుపాడు మండలంలోని ప్రధాన రహదారుల్లో పరిస్థితి భయాందోళనలను కల్పిస్తుంది. ముఖ్యంగా భూదేవి పేట నుంచి కోయిదా వెళ్లే ప్రధాన రహదారిలో చాగరపల్లి,భూదేవి పేట మధ్య ఈ విధమైన పరిస్థితి నెలకొంది. అనునిత్యం ఈ రహదారి కొండ వందల సంఖ్యలో పలు వాహనాలు వెళుతూ ఉంటాయి . ఎప్పుడైనా ప్రమాదం జరిగే పరిస్థితి ఉందని ఈ చెట్లు పొదలను తొలగించాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

# ఆక్వా రంగానికి కూటమి ప్రభుత్వం భరోసా

- నిబంధనలతో ఆక్వారంగాన్ని నాశనం చేసిన జగన్
- విద్యుత్ సబ్సిడీ యూనిట్ కు రూ.1.50 పైసలు అమలు జీవో విడుదల చేసిన మంత్రులు కే అచ్చం నాయుడు, గొట్టిపాటి రవికుమార్, నిమ్మల రామానాయుడు
- ప్రతి రైతుకి లబ్ధి చేకూరేలా జోన్ల విధానం, నిబంధనలు ఎత్తివేత
- ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు.
- పాలకొల్లులో ఆక్వా రైతుల భారీ బహిరంగ సభ.
- వేలాదిగా తరలివచ్చిన రైతులు

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ఆక్వా రంగాన్ని ఆదుకునేందుకు రూపాయిన్నరకే కరెంటు ఇస్తూ కూటమి ప్రభుత్వం పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో జీవో నెంబర్ 57 విడుదల చేసింది. దేశం, రాష్టం లోనే మొట్ట మొదటి సారిగా బహిరంగ వేదిక పై ఆక్వా రైతుల ఆనంద పరవశం మధ్య మంగళవారం ఉదయం పాలకొల్లులో బ్రాడీపేట బైపాస్ రోడ్డు రామచంద్ర గార్డెన్ వద్ద జరిగిన రాష్ట్ర ఆక్వా రైతుల కృతజ్ఞత బహిరంగ సభలో విద్యుత్తు, వ్యవసాయ, మత్స్య శాఖ, ఇరిగేషన్ మంత్రులు.. గొట్టిపాటి రవికుమార్, అచ్చన్నా యుడు, నిమ్మల రామానాయుడు, ఆక్వా రంగంతో సంబంధం ఉన్న ఎమ్మెల్యేలు, అనేక మంది ప్రముఖుల మధ్య సబ్సిడీ కరెంట్ జీవో విడుదల చేశారు. వేలాదిగా తరలివచ్చిన రైతులు హర్షమోదలు వ్యక్తం చేశారు. సభకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధ్యక్షత వహించారు. 2019-24 మధ్య జగన్ అరాచక పాలనలో ఆక్వా రంగం కుదేలు అయిపోయిందని వక్తలు ఆవేదన చెందారు. పాదయాత్రలో రూపాయిన్నరకే కరెంటు ఇస్తానని ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత మడమతిప్పి మాట మార్చాడని దుయ్యబట్టారు. ఆక్వాజోను, నాన్ ఆక్వా జోన్, 10 ఎకరాల రైతులకే పరిమితం అంటూ ఆక్వా రైతులను విభజించి సబ్సిడీ కరెంటు అందించే రైతులను సగానికి సగం తగ్గించేసాడని విమర్శించారు. ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాగేసుకున్నట్లు అయిందని ఎద్దేవా చేశారు. ఫ్రీ ట్రాన్స్ఫార్మర్ల విధానం ఎత్తివేసి ప్రైవేట్ గా కొనుగోలు విధానం ప్రవేశపెట్టి లక్షల రూపాయల భారం ఆక్వా రైతులు మీద మోపాడు అని చెప్పారు. వీటన్నింటి కంటే మించి గొడ్డలి పార్టీ తన ఐదేళ్ల పదవీకాలంలో ఆరుసార్లు కరెంటు చార్జీలు పెంచారు అన్నారు. రైతులకు ఇంత అన్యాయం చేసిన జగన్ ఓదార్పులు, మద్దతులు, పేరిట పరామర్శిల పేరిట ఆక్వా రైతులను కలిసి మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందన్నారు. ఆక్వా రైతుల అష్ట కష్టాలు ఎన్నికల ముందే కళ్లారా చూసిన కూటమి పార్టీలు ప్రభుత్వం ఏర్పడ్డాక ఆక్వా రైతులను ఆదుకుంటామని, రూపాయిన్నరకే కరెంటు ఇస్తామని, జోన్ల విధానం రద్దు చేస్తామని, 10 ఎకరాలు విస్తీర్ణ పరిమితిని తొలగిస్తామని.. ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని వక్తలు చెప్పారు.. సభాధ్యక్షుడు



నిమ్మల రామానాయుడు మాట్లా డుతూ రూపాయిన్నరకు కరెంటు ఇవ్వడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై 1100 కోట్లు భారం పడుతుందని.. చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోకపోయినా ఆక్వా రైతులను ఆదుకోవడానికి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని మోదీ కలసి ఆక్వా రైతులకు అండగా నిలబడ్డారని చెప్పారు. ఈ జీవో వల్ల ఎకరాకు 50 వేల పైబడి ఆక్వా రైతులకు ఆదావు తుందని రామానాయుడు చెప్పారు. ముఖ్య అతిథి.. వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి అచ్చన్నాయుడు మాట్లాడుతూ ఆక్వా ఉత్పత్తుల వ్యయం ఈక్వెడార్ లాంటి ప్రపంచ దేశాలతో పోల్చి చెప్పారు. అక్కడ కిలో ఉత్పత్తికి 190 రూపాయలు అయితే మన దగ్గర 270.. 280 వరకు అవుతుందన్నారు. ఈ వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నట్లు చెప్పారు.

ప్రస్తుతం విడుదల చేసిన జీవో తో కూటమి ప్రభుత్వం ఇంచుమించు అన్ని హామీలు నిలబెట్టుకున్నట్లు అయిందన్నారు. ఆక్వా యూనివర్సిటీకి 27 కోట్లు మంజూరు చేసినట్లు అచ్చన్నాయుడు చెప్పారు. ఆక్వా రంగంతో పాటు జగన్ అన్ని రంగాలకు చేసిన అన్యాయాలను, అరాచకాలను మంత్రి అచ్చంనాయుడు ఎండగట్టారు. ఆక్వా రంగానికి సంబంధించి ఫీడ్ తయారీ పరిశ్రమలకు నిస్సిగ్గుగా కుల రంగు పూయడానికి ప్రయత్నించాడని ఆయన విమర్శించారు. ఫీడ్ పరిశ్రమలు రాత్రికి రాత్రి పుట్టుకొచ్చినవి కావని వాళ్ళ నాన్న హయాం కంటే ముందు నుంచి ఉన్నాయన్న ... సంగతి గుర్తు చేశారు. జగన్ ఈ రాష్ట్రానికి పట్టిన శని అని.. విమర్శించారు.. గొడ్డలి పార్టీని ఎట్టి పరిస్థితుల్లోనూ అధికారులు రాకుండా వెయ్యి అడుగుల గొయ్యి తీసి పాతిపెట్టేయాలని ఆయన పిలుపునిచ్చారు. 2019లో నెత్తి నోరు కొట్టుకున్న గొర్రె కసాయి వాడి నమ్మినట్లు ఒక దొంగ, దుర్మార్గుడు, గొడ్డలి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసి రాష్ట్రానికి శనిలా మారాడు అన్నారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛగా తిరగడం గాని, మాట్లాడ్డం గాని లేకుండా పోయిందన్నారు. గొడ్డలి పార్టీ ఐదేళ్ల పాలనలో అరాచకాలు, వ్యతిరేక విధానాలు, కక్షలు, విధ్వంసాలతో ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేసాడు అన్నారు. 20 24 లో ప్రజలు సరైన తీర్పునిచ్చారని, స్వేచ్ఛగా తిరిగే, మాట్లాడుకునే పరిస్థితులు వచ్చాయన్నారు. గొడ్డల పార్టీతో జాగ్రత్తగా ఉండాలని, భవిష్యత్తులో మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రం మరింత సర్వనాశనం అయ్యి బాగు చేయలేని. పరిస్థితుల్లోకి వెళ్తుందని అచ్చం నాయుడు తెలిపారు. రాష్ట్రానికి ఆక్వా రంగమే ప్రధాన ఆదాయం అని, ఇటువంటి రంగాన్ని ముందడుగు వేసి దేశంలోనే రోల్ మోడల్ గా. ఉండేలా తీసుకువెళుతున్నామని చెప్పారు.

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రూపాయిన్నర కరెంటు జీవో విడుదలకు వెనుకున్న కష్ట నష్టాలు తన ప్రసంగంలో వివరించారు. పెద్దలు ప్రధాని మోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లా అవిరళ కృషి కారణంగానే మనం ఈరోజు ఆక్వారైతులను ఆదుకోగలుగుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయం,ఆక్వా, తదితర అన్ని రంగాలకు కలిపి విద్యుత్ శాఖ 15 వేల కోట్ల సబ్సిడీ ఇస్తోందని చెప్పారు. డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణంరాజు మాట్లాడుతూ ఆక్వా యూనివర్సిటీకి భవనం ఏర్పాటు చేసిన విషయాన్ని, కృషి విజ్ఞాన కేంద్రంలో అత్యాధునిక ఆక్వా ల్యాబ్లు ఉన్న సంగతిని గుర్తుచేసి కొద్దిపాటి వ్యయంతో వాటిని ఉపయోగించుకో వచ్చునని చెప్పారు. భాజపా ముఖ్య నేత, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఆచంట ఎమ్మెల్యే పీతాని సత్యనారాయణ, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి అంజిబాబు, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, రాష్ట్ర ఆక్వా రైతుల సంఘం అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, రాజోలు ఎమ్మెల్యే, తదితరులు మాట్లాడారు. వీరితోపాటు మత్స్య శాఖ ఉన్నతాధికారి నాయక్, కలెక్టర్ నాగరాణి కూడా ప్రసంగించారు. వక్తలంతా కూడా తమ తమ ప్రసంగాలలో ఆక్వా రైతులకు ఉద్దేశించిన ఈ జీవో విడుదల పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ.. ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రి కి , వీరికి సహకరిస్తున్న మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. జీవో విడుదల సందర్భంగా ఏర్పాటైన సభలో మంత్రులు అచ్చం నాయుడు, గొట్టిపాటి రవికుమార్, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజులను మంత్రి రామానాయుడు సన్మానించారు. రామానాయుడు ని వారు కూడా సత్కరించారు. ఆక్వా రైతుల సమస్యలపై మంత్రులకు ఆక్వా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, కార్యదర్శి టీ నాగభూషణం తో కలసి వినతిపత్రం అందజేశారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
బుధవారం 12 ఆగష్టు 2026

## జాతీయ ఉపకార వేతనాలకు మోదా విద్యార్థులు ఎంపిక-అభినందించిన ఉపాధ్యాయులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
పరిగి మండలం మోదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు (ఎన్ఎంఎంఎస్) నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సాహిల్, మధుప్రియ, చేతనలు ఎన్ఎంఎంఎస్ లో ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ విద్యార్థులు గత ఏడాది 8వ తరగతిలో పరీక్షలు రాయగా వీరికి పాఠశాలలో సాంఘిక ఉపాధ్యాయులు రాజశేఖర్, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రామా రెడ్డి ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. పాఠశాల కమిటీ చైర్ పర్సన్ సునందమ్మ, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులను కొనియాడుతూ హర్షం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ఈ స్కాలర్ షిప్ లకు మోదా పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపిక కావడం హర్షదాయకమని పాఠశాల విద్యా కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## అవయవదానం మహోపకారం

ప్రజాభూమి, హిందూపురం టౌన్
మరణాంతరం కూడా జీవించి ఉండాలంటే అవయవదానంలో భాగస్వాములు కావాలని ఆంధ్రప్రదేశ్ బాడీ డోనర్స్ అసోసియేషన్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆపదలో ఉన్నవారికి అవసరమైన రక్తాన్ని అందించడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చన్నారు. అలాగే మరణించిన తర్వాత కూడా కళ్లు, వైద్య విద్యార్థుల జ్ఞాన సమపార్థన కోసం శరీర దానం చేయాలన్నారు. వాటికోసం బతికి ఉన్న సమయంలోనే విల్లు రాయాలని ఆయన సూచించారు. ఈ సామాజిక ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మానవాళి శ్రేయస్సుకు దోహదపడాలన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### -ఇంటింటి కార్యక్రమంలో నేతలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి నేతలు పేర్కొన్నారు. అధిష్టాన ఆదేశాల మేరకు మంగళవారం మున్సిపల్ పరిధిలోని కోట్లు ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించి రెండు సంవత్సరాల్లో ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, ప్రజల ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తూ పెన్షనర్లు ను ఆదుకొని రూ.4 వేలు అందించి వారికి బాసటగా నిలిచిందన్నారు. ఆ తర్వాత విద్యార్థుల తల్లుల ఖాతాలో తల్లికి వందనం పారదర్శకంగా అమలు చేయడం, ప్రతి సంవత్సరం మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తోందని తెలిపారు. మహిళలు కోసం ప్రత్యేకంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ ప్రజాసంక్షేమం కోసం పనిచేస్తోందన్నారు. అలాగే శాసనసభ్యులు బాలకృష్ణ ఆధ్వర్యంలో హిందూపురం అభివృద్ధికి నోచుకోందన్నారు. వార్డుల్లో రహదారులతోపాటు కాలువలు, ప్రధాన రహదారులు నిర్మాణాల చేపట్టి అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి మంచి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ డీఈ రమేష్ కుమార్, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రమోహన్ యాదవ్, న్యాయవాది శివశంకర్, వార్డు ఇంచార్జ్ చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, నాయకులు కొట్నూరు నాగభూషణం, లక్ష్మణ్, అశోక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి ఓటు హక్కులు తొలగించుకున్న అధికారులను సూచించిన


### -మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్



ప్రజాభూమి శింగనమల
శింగనమల నియోజకవర్గం లో ఓటర్ల సమస్యలపై మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ ఆరా. బుక్కరాయసముద్రం, నార్పల, పుట్లూరు మండలాల తహసీల్దార్లను కలిసి ఓటర్ల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లిన మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్.ఓటర్ల జాబితా సవరణలో భాగంగా అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్ కోరారు.2002 నాటి ఓటరు కార్డులోని వివరాలకు, ప్రస్తుత ఓటరు కార్డులోని వివరాలకు తేడాలు ఉన్న పలువురు ఓటర్లకు బి ఎల్ ఓ లు నోటీసులు జారీ చేస్తున్నారని తాసిల్దార్లకు ఫిర్యాదు చేశారు.ఇప్పటికే తొలగించిన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చేందుకు సంబంధిత ఫారాలు అందజేసినా.. వాటిపై బి ఎల్ ఓ లు సక్రమంగా స్పందించడం లేదని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు.అర్హత కలిగిన ఒక్క ఓటరు పేరు కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిపోకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అధికారులు పార్టీలకు అతీతంగా, పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్ రెడ్డి, ఖాదర్ వలి, మహేశ్వర్ రెడ్డి, ఎంపిపి నాగేశ్వర్ రావు, వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండ్లపల్లి ప్రతాప్ రెడ్డి,వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు

**దృష్టిలోపం ఉన్న విద్యార్థిని విద్యార్థులకు కళ్ళ అద్దాలు పంపిణీ ప్రిన్సిపాల్ జి కవిత, అప్తాల్మిక్ అధికారి వి.హరి ప్రసాద్**



ప్రజా భూమి శింగనమల
శింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జిల్లా అంధత్వ నివారణ సంస్థ అనంతపురం వారి ఆధ్వర్యంలో అప్తాల్మిక్ అధికారి వి.హరి ప్రసాద్ విద్యార్థినీ విద్యార్థులకు దృష్టి లోపాల కు సంబందించి కంటి పరీక్షలు నిర్వహించడమైనది. కళాశాలకు హాజరైన 80 మంది విద్యార్థులను పరీక్షించి అందులో 9 మందికి దృష్టి లోపాల్ని గుర్తించి కళ్ళ అద్దాలు అవసరము గా గుర్తించడమైనది. ప్రభుత్వం మంజూరు చేసిన వెంటనే వీటిని పంపిణీ చేయడం జరుగును అని తెలియ పరచడమైనది.ఈ సందర్భంగా కంటి ఆరోగ్యానికి సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలు, విటమిన్ ఎ అధికంగా గల ఆహారం తీసుకోవడం తదితర విషయాలను తెలియ జేయడమైనది. కళాశాల ప్రిన్సిపల్ డా.జీ.కవిత మరియు వారి సిబ్బంది తో పాటు తరిమెల పి హెచ్ సి హ్రీంజూ చంద్రశేఖర్ రెడ్డి సిబ్బంది ఆంజనేయులు పాల్గొనడమైనది.

# రైతాంగానికి బాసటగా నిలవడానికి చేయాల్సిన ప్రతి ప్రయత్నాన్ని కూడా చేస్తాం..


### - : రాష్ట్రంలో సూపర్ ఎల్‌నినో పరిస్థితులను మంత్రివ పయ్యావుల కేశవ్ కు వివరించిన వీసీ సత్యనారాయణ



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
రైతాంగానికి బాసటగా నిలవడానికి చేయాల్సిన ప్రతి ప్రయత్నాన్ని కూడా ప్రభుత్వం నుంచి చేస్తామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులపై ప్రభుత్వానికి నివేదిక అందగానే యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటామన్నారు. మంగళవారం అనంతపురం జిల్లాలో సూపర్ ఎల్‌నినో పరిస్థితులపై క్షేత్రస్థాయిలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ వర్సిటీ వీసీ పాలడుగు సత్యనారాయణ, వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం పర్యటించగా, అనంతపురం నగరంలోని రామ్ నగర్ లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి పయ్యావుల కేశవ్ ను కలిసి రాష్ట్రంలో సూపర్ ఎల్‌నినో పరిస్థితులను ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ వర్సిటీ వీసీ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి జిల్లాను కూడా తిరగడానికి అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వచ్చారన్నారు. జిల్లాల్లో ప్రతి ఆర్ఎస్కే పరిధిలోను, క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ప్రతి పల్లెలోనూ కూడా ఎన్జీరంగా వ్యవసాయ వర్సిటీ వీసీ పాలడుగు సత్యనారాయణ, వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం వారం రోజులుగా పర్యటనలు చేయడం జరిగిందన్నారు. ఇవాళ ఫైనల్‌గా వైస్ ఛాన్సలర్ వచ్చారని, సూపర్ ఎల్‌నినో పరిస్థితులను వివరించారన్నారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంపై వ్యవసాయ శాస్త్రవేత్తల బృందాలతో క్షేత్రస్థాయి పరిశీలన చేయిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా సూపర్ ఎల్నినో ప్రభావం తీవ్రంగా ఉందన్నారు. రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో ఏ మేరకు ఇబ్బందులు కలిగిస్తుందో పరిశీలనకు వ్యవసాయ శాస్త్రవేత్తలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అనేక జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని మంత్రి తెలిపారు. జిల్లా మీద ఒక సమగ్రమైనటువంటి నివేదికను రూపొందించుకుని ప్రత్యామ్నాయ పంటలు వేయాలా? ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఏం చేయాలి? అనేటటువంటి ఆలోచనలు చేసుకునేటటువంటి ప్రయత్నం చేయడం జరుగుతోందన్నారు. రైతాంగానికి బాసటగా నిలవడానికి ఈ ప్రభుత్వం చేయాల్సినటువంటి ప్రతి ప్రయత్నాన్ని కూడా చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా ఈసారి సూపర్ ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందని, తీవ్ర వర్షాభావ జిల్లాల్లో ప్రత్యామ్నాయ పంటలకు ప్రణాళిక చేయాలని ఆదేశించామన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలపై ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ వర్సిటీని సమగ్ర నివేదిక కోరామన్నారు. ఎల్‌నినో పరిస్థితులపై ప్రభుత్వానికి నివేదిక అందగానే యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎల్‌నినో పరిస్థితి దృష్ట్యా రైతు సేవ కేంద్రాల పరిధిలో రైతన్న మీకోసం యాక్షన్ కమిటీ ప్రతి సర్వే నంబర్ ను పరిశీలించి జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సాలు రెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం పాల్గొన్నారు.

# కనేకల్లు రోడ్డు రైల్వే వంతెనకు త్వరలో మోక్షం!

### - ప్రజా ప్రతినిధులకు కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్న హామీ



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
రాయదుర్గం పట్టణంలోని కనేకల్లు రహదారిపై గత ఏడేళ్లుగా అర్థాంతరంగా నిలిచిపోయిన రైల్వే వంతెన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నను జిల్లా ప్రజాప్రతినిధులు కోరారు. ఢిల్లీలోని రైల్ భవన్‌లో మంగళవారం మంత్రి కార్యాలయంలో ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ బి. కె. పార్థసారధి కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. రాయదుర్గం పట్టణ పరిధిలోని కనేకల్లుబి అనంతపురం ప్రధాన రహదారులపై చేపట్టిన రైల్వే వంతెన నిర్మాణ పనులు గత ఏడేళ్లుగా నిలిచిపోయిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో రాయదుర్గం నుండి అనంతపురం, కనేకల్లు రెండు రైల్వే వంతెనల నిర్మాణ పనులను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు గుర్తు చేశారు. అనంతరం వివిధ కారణాలతో పనులు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. అనంతపురం రహదారిపై నిర్మాణంలో ఉన్న రైల్వే వంతెన పనులను పూర్తి చేసేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అంగీకరించి రూ.46 కోట్లు మంజూరు చేసిందని ప్రజాప్రతినిధులు తెలిపారు. అయితే కనేకల్లు రోడ్డులోని రైల్వే వంతెన నిర్మాణాన్ని రైల్వే శాఖ ఆధ్వర్యంలోనే పూర్తి చేయాల్సి ఉందని వివరించారు. ముఖ్యంగా బళ్లారి--చిక్‌జాజూరు రైల్వే మార్గం డబ్లింగ్ పనులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో కనేకల్లు రహదారిపై ఉన్న రైల్వే వంతెన నిర్మాణానికి మరింత ప్రాధాన్యత ఏర్పడిందని వారు పేర్కొన్నారు. డబ్లింగ్ పనులు పూర్తయిన తర్వాత రాయదుర్గం--తుమకూరు రైల్వే మార్గంలో రైళ్ల రాకపోకలు, రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున ఈ వంతెన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని మంత్రికి వివరించారు. ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తిపై కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న సానుకూలంగా స్పందించారు. వెంటనే రైల్వే బోర్డు సభ్యులతో పాటు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ వంతెన నిర్మాణాన్ని ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టుల జాబితాలో చేర్చి, పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. కేంద్ర మంత్రి సానుకూల స్పందనతో ఏడేళ్లుగా నిలిచిపోయిన కనేకల్లు రైల్వే వంతెన నిర్మాణ పనులకు త్వరలో కదలిక వచ్చే అవకాశం ఉందని ప్రజాప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. వంతెన పూర్తయితే రాయదుర్గం పట్టణ ప్రజల రాకపోకలకు మెరుగైన సౌకర్యం కలగడంతో పాటు, భవిష్యత్‌లో పెరగనున్న రైల్వే రద్దీకి అనుగుణంగా రహదారి రవాణాకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరనుంది. కల్లూరు వద్ద వున్న రైల్వే అండర్ బ్రిడ్జి లో నిత్యం నీళ్లు నిలిచి ఉంటాయి దీనివల్ల రెండువైపులా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు, వెంటనే చర్యలు చేపట్టాలని అనంతపురం ఎంపీ మంత్రిని కోరారు.

# గర్భవతులకు బాలింతలకు కిషోర్ బాలికలకు మెరుగైన సేవలు అందించాలి -ఎంఈఓ శివప్రసాద్



ప్రజాభూమి శింగనమల
శింగనమల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో అంగన్వాడి కార్యకర్తలకు మూడు రోజులు పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ శివప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంఈఓ శివప్రసాద్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలుచేపడుతున్నారు. కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, ప్రాథమిక విద్యతో పాటు గర్భిణులు, బాలింతలకు అవసరమైన ఆరోగ్య, పోషకాహార సేవలను అందిస్తూ ప్రజలకు చేరువవుతున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు వయసుకు అనుగుణంగా పౌష్టికాహారం అందించడంతో పాటు ఆటలు, పాటలు, కథలు, అభ్యసన కార్యక్రమాల ద్వారా ప్రాథమిక విద్యపై ఆసక్తి పెంచుతున్నారు. చిన్నారుల ఎదుగుదల, బరువు, ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు అందిస్తున్నారు. తల్లిదండ్రులకు కూడా పిల్లల పోషణ, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పిస్తున్నారు. గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక శ్రద్ధ గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పౌష్టికాహారం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తున్నారు. కిశోర బాలికలకు పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. అవసరమైన సందర్భాల్లో వైద్య సిబ్బంది సహకారంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. నవచేతన యాప్ తో సేవల పర్యవేక్షణ అంగన్‌వాడీ కార్యకర్తలకు నవచేతన యాప్ పై శిక్షణ ఇవ్వడం ద్వారా కేంద్రాల్లో అందుతున్న సేవలను మరింత సమర్థవంతంగా నమోదు చేసి పర్యవేక్షించే అవకాశం కల్పిస్తున్నారు. లబ్ధిదారుల వివరాలు, చిన్నారుల అభివృద్ధి, పోషకాహార పంపిణీ తదితర అంశాలను సాంకేతిక పరిజ్ఞానంతో నమోదు చేయడం ద్వారా సేవల్లో పారదర్శకత పెంచుతున్నారు. అంగన్ వాడీ కేంద్రాలకు చిన్నారులను క్రమం తప్పకుండా తీసుకువచ్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. కేంద్రాల్లో చిన్నారులకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించి వారి మానసిక, శారీరక అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు బాధ్యతతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా కృషి చేస్తున్నారు. అన్నారు ఈ కార్యక్రమంలో డి ఆర్ పి లు పరశురాముడు , శ్రీనివాసులు, రామ్ మూర్తి, ప్రధాన ఉపాధ్యాయురాలు చంద్రకళ ఐసిడిఎస్ సూపర్వైజర్లు కల్పన, నేతాజీ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

## ముందస్తు ప్రణాళికతో సురక్షిత ప్రసవం

### -ఏఎన్ఎంల శిక్షణా తరగతుల్లో వైద్యాధికారులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
ముందస్తు ప్రణాళికల ద్వారా సురక్షిత ప్రసవం సాధ్యమవుతుందని డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ మంజువాణి, డిపిఎంఓ డాక్టర్ పద్మజ సూచించారు. మంగళవారం స్థానిక జిల్లాస్థాయి ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ఏఎన్ఎం లకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు.



ఈ సందర్భంగా డిపిఎంఓ డాక్టర్ పద్మజ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీలకు మెరుగైన సేవలు అందించేందుకు హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించడం, ప్రమాద సూచనలను సకాలంలో గుర్తించి వైద్యాధికారులకు సమాచారం అందించడం, అవసరమైనప్పుడు సమయానుకూలంగా రిఫరల్ చేయడం, సురక్షిత ప్రసవానికి ముందస్తు ప్రణాళిక రూపొందించడం వంటి అంశాలపై ఇచ్చిన శిక్షణ ఎంతో దోహదపడుతుందన్నారు. తల్లి, శిశు ఆరోగ్య రక్షణలో ఏఎన్ఎంల పాత్రను వివరించారు. ఏఎన్ఎంలు నిరంతర అభ్యాసం కోసం ఏఎన్ఎం ఎల్ఎంఎస్ యాప్‌ను ఆవిష్కరించి, శిక్షణ వీడియోలు, నాలెడ్జ్ అసెస్‌మెంట్‌లు, పరీక్షల ద్వారా తమ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పునశ్చరణ చేసుకునే అవకాశం కల్పించినట్లు చెప్పారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత చాట్ బూట్ ను ఇప్పటికే నేర్చుకున్న వైద్య పరిజ్ఞానాన్ని అప్‌డేట్ చేసుకునే సహాయక సాధనంగా ఎలా ఉపయోగించుకోవాలో అవగాహన కల్పించారు. ఈ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఏఎన్ఎంల జ్ఞానాన్ని మరింత బలోపేతం చేసి, గ్రామీణ గర్భిణీలకు ముందస్తు గుర్తింపు, ముందస్తు ప్రణాళిక, మెరుగైన మరియు సురక్షితమైన ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్. జయంత్ నాయక్, డాక్టర్ ఎస్.స్వరూపారెడ్డి, డాక్టర్ కె.టి. చరణ్ తేజ రెడ్డి, గైనిక్ నిపుణులతో పాటు ఆరోగ్య సిబ్బంది ముస్తఫా, నరసింహులు, భాస్కర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ అయిన ఇద్దరు గురుకుల విద్యార్థుల ఆచూకీ కేసు 24 గంటల్లో ఛేదింపు

### చిన్నారుల ఆచూకీ కోసం 5 ప్రత్యేక పోలీస్ బృందాలు ఏర్పాటు... గాలింపు

### -పోలీసు బృందాలను అభినందించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
వజ్రకరూరు మండల పరిధిలోని కొనుకొండ్ల గురుకుల పాఠశాల నుంచి సోమవారం సాయంత్రం 4:30 గంటల సమయంలో మిస్సింగ్ అయిన ఇద్దరు 9వ తరగతి విద్యార్థుల ఆచూకీ సురక్షితంగా లభ్యమైంది. ప్రిన్సిపాల్ ఝాన్సీ రాణి ఫిర్యాదు మేరకు 82/2026 కింద కేసు నమోదు చేసిన పోలీసులు గాలింపు చర్యలు వేగవంతం చేశారు. గుంతకల్లు డీఎస్పీ ఏ శ్రీనివాసులు మంగళవారం పర్యవేక్షణలో ఉరవకొండ యూపీఎస్ సీఐ మహానంది, యూపీఎస్ ఎస్సై జనార్ధన్ నాయుడు బెళుగుప్ప, విడపనకల్, వజ్రకరూరు ఎస్సైలు శివ, ఖాజా, నాగస్వామిల ఆధ్వర్యంలో 5 ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, దేవాలయాలు, దర్గాల పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ?సహ విద్యార్థుల సమాచారంతో ఛేదన పోలీసులు పాఠశాలలోని సహ విద్యార్థులను విచారించగా కీలక సమాచారం లభించింది. ఆ ఆధారాలతో ఆరా తీయగా ఉరవకొండ మండలం మోపిడి గ్రామంలోని తమ స్నేహితుడు భరత్ ఇంటికి సదరు బాలురు వెళ్లినట్లు తేలింది. ?ఓల్డ్ గుంతకల్లుకు చెందిన కొత్తపల్లి ప్రశాంత్ కుమార్ (15), గొల్లలదొడ్డికి చెందిన వడ్ల బద్రి (15)లు తమ స్నేహితుడితో మాట్లాడుతూ ఉరవకొండలో స్పోర్ట్స్ ఉన్నందున వచ్చామని, ఈ విషయాన్ని ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పే వచ్చామని నమ్మబలికి మోపిడిలోనే ఉండిపోయినట్లు పోలీసులు గుర్తించారు. ప్రత్యేక బృందాలు మోపిడికి చేరుకుని ఇద్దరు విద్యార్థులను సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు.

## సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా -అధికారి చాంబర్‌లోనే ఆందోళనకు దిగిన సిపిఐ కార్యదర్శి నారాయణస్వామి



ప్రజాభూమి శింగనమల
బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా. అధికారి చాంబర్‌లోనే ఆందోళనకు దిగిన సీపీఐ శింగనమల నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి. దండవారిపల్లి గ్రామంలో తీవ్ర నీటి కొరత ఉందని సీపీఐ ఆరోపణ గత కొద్ది రోజులుగా నీటి సమస్యతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం. నీటి ఎద్దడి తీరిందంటూ టీడీపీ నాయకులు సోషల్ మీడియాలో ప్రచారం చేయడంపై నారాయణస్వామి మండిపాటు ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతుంటే.. సమస్య,పరిష్కారమైందంటూ ప్రచారం చేయడమేంటని ప్రశ్న గ్రామంలో వాస్తవ పరిస్థితులను అధికారులు పరిశీలించి తక్షణమే నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్

# విద్యార్థుల భద్రతకు బాధ్యత ఎవరిది? అవినాష్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

- స్కూల్ యాజమాన్యాలపై బ్లాక్‌మెయిలింగ్... మైనర్ పిల్లలను రాజకీయాలకు వాడొద్దు - బీటెక్ రవి ఫైర్
- నారాయణ కాలేజీ సిబ్బందిని బెదిరించారు... 'రేపు మా ప్రభుత్వమే వస్తుంది' అని హెచ్చరిక
- తల్లిదండ్రుల అనుమతి లేకుండా ర్యాలీకి విద్యార్థులు... ఎంపీ బాధ్యత వహించాలి

ప్రజాభూమి,పులివెందుల



విద్యార్థుల భద్రతకు బాధ్యత ఎవరిది? రాజకీయాల్లోకి పిల్లలను లాగినందుకు ఎంపీ అవినాష్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి అని పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి డిమాండ్ చేశారు. సోమవారం టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడిన ఆయన, వైఎస్సార్‌సీపీ డీఎస్సీకి వ్యతిరేకంగా చేపట్టిన ర్యాలీలో పులివెందులలోని పాఠశాలలు, ఇంటర్ కాలేజీల యాజమాన్యాలను భయపెట్టి, బెదిరించి 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులను తీసుకెళ్లారని ఆరోపించారు.''రాజకీయ ర్యాలీకి పిల్లలను వాడటం దారుణం.గతంలో కార్గిల్ యుద్ధం, జాతీయ సమైక్యత, సమైక్యాంధ్ర, స్టీల్ ప్లాంట్ లాంటి జాతీయ అంశాలకు స్కూళ్లు స్వచ్ఛందంగా విద్యార్థులను పంపేవన్నారు. కానీ విద్యాశాఖ మంత్రి రాజీనామా కోసం చేసే రాజకీయ కార్యక్రమానికి మైనర్ విద్యార్థులను తీసుకెళ్లడం తప్పు అన్నారు. తల్లిదండ్రుల అనుమతి లేకుండా తీసుకెళ్లడమే కాకుండా విద్యార్థినులకు పార్టీ కండవాలు కప్పారని మండిపడ్డారు. ర్యాలీ సమయంలో గేట్లు తోసుకోవడం, రచ్చ, లాఠీచార్జ్ వరకు వెళ్లిందని, ఈ సమయం లో పిల్లలకు ఏమైనా జరిగితే స్కూల్ యాజమాన్యం బాధ్యత వహిస్తుందా? లేక ర్యాలీకి నాయకత్వం వహించిన ఎంపీ అవినాష్ రెడ్డి బాధ్యత వహిస్తారా? అని ప్రశ్నించారు.నారాయణ కాలేజీ సిబ్బందిని బెదిరింపులు, మంత్రి నారాయణకు చెందిన నారాయణ కాలేజీ ప్రిన్సిపాల్, వార్డెన్లను రేపు మళ్లీ మా ప్రభుత్వమే వస్తుంది, కాలేజీ ఎలా నడుపుతారో చూస్తాం అని బెదిరించి విద్యార్థులను ర్యాలీకి తీసుకెళ్లారని ఆరోపించారు.వైసీపీది బెదిరింపుల రాజకీయం ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా వైసీపీ ఇలాంటి బెదిరింపులకే పాల్పడుతోందన్నారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎనమల రామకృష్ణుడు ప్రోగ్రామ్ కోసం కళ్యాణ మంటపం బుక్ చేస్తే, వైసీపీ నేతలు యాజమాన్యాన్ని బెదిరించి ఆపారని, వివేకా జయంతికి కూడా అదే తంతు జరిగిందని గుర్తు చేశారు. టీడీపీ ఎప్పుడూ విద్యాసంస్థలు, వ్యాపారాల జోలికి వెళ్లలేదని స్పష్టం చేశారు.ఎంపీ అవినాష్ రెడ్డి పిల్లలు హైదరాబాద్‌లో చదువుతు న్నారని, కానీ పులివెందుల విద్యార్థులను మాత్రం స్వార్థ రాజకీయాల కోసం రోడ్లపైకి లాగుతున్నారని విమర్శించారు. విద్యాసంస్థల యాజమాన్యాలు తమను బెదిరించడం వల్లే విద్యార్థులను పంపామని చెప్పారని, ఈ బెదిరింపులపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించినట్లు తెలిపారు.భవిష్యత్తులో పిల్లలను రాజకీయాల్లోకిలాగొద్దని ఎంపీకి హితవు పలికారు.

## మరణించినా జీవించాలంటే అవ యవదానమే మార్గం - డాక్టర్ జె. ప్రభాకర్

### -స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశా ల విద్యార్థులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



మనం మరణించినా ఈ సమాజంలో చిరకాలం జీవించి ఉండాలంటే ప్రతి ఒక్కరూ అవయవదానం చేయడమే మార్గమని అఖిలభారత అవయవదాతల సంఘం, సావిత్రిబాయి పూలే ఎడ్యుకేష నల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ గూడూరు సీతామహాలక్ష్మి ఆదేశాల మేరకు, ఆ సంఘం ప్రెసిడెంట్ ఉ లీగల్ అడ్వైజర్, న్యాయవాది డాక్టర్ జె.ప్రభాకర్, జనరల్ సెక్రటరీ శివశంకర్, ఎస్సై పి.హనుమంతు, పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రి పిజియోథె రపిస్టు ఆనంద్, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సెక్రెటరీ పణిరావులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం పోరుమామిళ్ల పట్టణంలో అవయవదాన ప్రాముఖ్యతపై విస్తృతమైన ర్యాలీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల కరస్పాండెంట్ శివరా మిరెడ్డి, పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని, నినాదాలు చేస్తూ ప్రజల్లో అవైర్‌నెస్ తీసుకువచ్చారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల లో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అవయువ దానాలపై ఒక అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ నేడు రోడ్డు ప్రమాదా లు పెరిగిపోతు. న్నాయని, బ్రెయిన్ డెడ్ అయిన వారి అవయవాలను సకాలంలో దానం చేయడం ద్వారా అనేక మంది ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి పునర్జీవం కల్పించవచ్చని తెలిపారు. తోటా చట్టం1994 లోని అధ్యాయాలను వివరిం చారు. వ్యాసపార అవయవా లను మార్పిడి చేసి యడల శిక్షలు తప్పవన్నారు. ఒకరి మరణం మరొకరికి జీవితాన్ని ప్రసాదిస్తుందని, దీనిపై ప్రజల్లో నెలకొన్న అపోహాలను తొలగిం చాల్సిన బాధ్యత యువతపైనే ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి అవ యవాలు దానం చేసి, ప్రాణాపా యంలో ఉన్న వారిని కాపాడు తూ వారి కుటుంబాలకు పెద్దది క్కుగానిల వాలనిపిలుపునిచ్చారు.

విద్యార్థుల ఘన ప్రతిజ్ఞ: కార్యక్రమ ముగింపులో విద్యార్థు లందరూ స్వచ్ఛందంగా ముందు కు వచ్చారు.ఆపదలోఉన్నవారికి ప్రాణం పోయడంలో తాముకూడా భాగస్వామ్యం అవుతామని, భవిష్యత్తులో విధిగా అవయవదానం చేస్తామని స్పష్టం చేస్తూ ఘనంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాలల ఉపాధ్యాయులు, అధికారులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రయాన్స్ టైలరింగ్ సెంటర్‌లో 4వ బ్యాచ్ ప్రారంభం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



మదర్ తెరిసా ఫౌండేషన్ మరియు బ్లెస్డ్ బ్రయాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రయాన్స్ టైలరింగ్ సెంటర్లో 3వ బ్యాచ్ గ్రాడ్యుయేషన్ డే మరియు 4వ బ్యాచ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అవర్ లేడీ ఆఫ్ ఫాతిమా గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఆదూరి ఆరోగ్యరాణి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆగస్టు 11న ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మదర్ థెరెసా ఫౌండేషన్ ట్రెజరర్ ప్రజల రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 3వ బ్యాచ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు, చీరలు పంపిణీ చేశారు. 4వ బ్యాచ్‌లో చేరిన మహిళలకు నూతన కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా 4వ బ్యాచ్ మహిళలకు ఆరు నెలల శిక్షణ అనంతరం కుట్టు మిషన్లు పూర్తిగా వారికే ఉచితంగా అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. శిక్షణ కాలంలో వారానికి ఐదు రోజులు, రోజుకు మూడు గంటల చొప్పున తరగతులకు హాజరు కావడంతో పాటు కనీసం 80 శాతం హాజరు తప్పనిసరిగా ఉండాలని, నిబంధనలు పాటించని వారికి ఆరు నెలల అనంతరం కుట్టు మిషన్ ఉచితంగా అందజేయడం జరగదని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీటీసీలు షేక్ ముంతాజ్, కాకర్ల పుష్పలత, మాజీ ఎంపీటీసీ రోసిలీనా, మదర్ థెరెసా ఫౌండేషన్ చైర్మన్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, వైస్ చైర్మన్ గిరి ప్రణీత్ రెడ్డి మరియు విశ్రాంత ఉపాధ్యాయులు రాజానంద రెడ్డి, కాకర్ల బాలుడు, మహబూబ్ వీరా తదితరులు పాల్గొన్నారు. కాకర్ల పుష్పలత మాట్లాడుతూ మదర్ థెరెసా ఫౌండేషన్ నిర్వహిస్తున్న అనేక మహోన్నత సేవా కార్యక్రమాల్లో మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించే బ్రయాన్స్ టైలరింగ్ సెంటర్ ఒక గొప్ప కార్యక్రమమని అన్నారు. 4వ బ్యాచ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తనను ఆహ్వానించి ఈ సేవా కార్యక్రమం లో భాగస్వామ్యం చేసినందుకు ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. చిత్తా రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు కొనసాగు తున్నాయని, అనాథలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, అవసరంలో ఉన్న ఎంతోమందికి సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించాలనే ఉద్దేశంతో టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. ఇప్పటివరకు 60 మంది మహిళలు శిక్షణ పూర్తి చేసి ఉచితంగా కుట్టు మిషన్లు పొందారని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా తమ కుటుంబాలకు అండగా నిలవడం ఎంతో సంతృప్తిని ఇస్తోందని అన్నారు. ఆదూరి ఆరోగ్యరాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తన జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళలకు చీరలు పంపిణీ చేస్తూ ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. మహిళల జీవితాల్లో ఉపయోగపడే కార్యక్రమంలో తన పుట్టినరోజును జరుపుకోవడం ఒక మధురస్మృతిగా ఎప్పటికీ నిలిచిపోతుందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. మహిళలకు శిక్షణ -- స్వయం ఉపాధికి ప్రోత్సాహం -- ఆర్థిక స్వావలంబనకు బాట అనే లక్ష్యంతో బ్రయాన్స్ టైలరింగ్ సెంటర్ సేవలు కొనసాగు తున్నాయని నిర్వాహకులు తెలిపారు.

## ప్రకృతి సమతుల్యత ... సహజీవన సౌరభం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ప్రకృతి ఒడిలో స్వేచ్ఛగా జీవించే వన్యప్రాణులలో ఏనుగులు అత్యంత శక్తివంతమైనవి, తెలివైనవి మాత్రమే కాదు.. అటవీ వ్యవస్థను కాపాడే "అడవి సంరక్షకులు". మానవ నిర్మిత సరిహద్దులు, అడవుల క్షీణత వల్ల ఇటీవల కాలంలో మానవ-ఏనుగుల సంఘర్షణ పెరిగి, ఇటు పంటలకు, ప్రజల ప్రాణాలకు, అటు ఏనుగుల ఉనికికి ముప్పు వాటిల్లుతోంది. ఈ సమస్యకు శాస్త్రీయ, సున్నితమైన పరిష్కారం చూపడమే నిజమైన వన్యప్రాణి సంరక్షణ. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో కర్ణాటక ప్రభుత్వం నుండి ఏపీకి ప్రత్యేకంగా శిక్షణ పొందిన 'కుంకీ' ఏనుగులను తీసుకురావడం జరిగింది. అడవుల సరిహద్దు ప్రాంతాల్లోకి వచ్చే అడవి ఏనుగుల గుంపులను నియంత్రించి, ప్రజల ప్రాణాలను, పంటలను కాపాడేందుకు ఈ కుంకీ ఏనుగులు కీలక పాత్ర పోషిస్తాయి. కర్ణాటక నుండి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన ఆ నాలుగు ప్రముఖ కుంకీ ఏనుగుల పేర్లు: కృష్ణ (15 సంవత్సరాలు) అభిమన్యు (14 సంవత్సరాలు) దేవ్ / దేవా (39 సంవత్సరాలు) రంజన్ (26 సంవత్సరాలు)మొత్తం 6 కుంకీ ఏనుగుల ఒప్పందంలో భాగంగా మొదటి విడతలో ఈ నాలుగు ఏనుగులు చిత్తూరు జిల్లా పలమనేరులోని ముసలమడుగు శిక్షణ కేంద్రానికి చేరుకున్నాయి. ప్రేరణదాయక సందే శం : "ప్రకృతికి మనం ఇచ్చే గౌరవమే మన భవిష్యత్తుకు రక్షణ." ఏనుగులు కేవలం భారీ శరీరం ఉన్న జంతువులు మాత్రమే కావు, అవి పర్యావరణ వ్యవస్థను నడిపించే సూత్రధారులు. అడవిలో విత్తనాల విస్తరణ నుంచి కొత్త నీటి వనరుల



ఆనవాళ్లు కనుగొనడం వరకు ప్రతి దశలోనూ ఏనుగుల పాత్ర అమూల్యం. కర్ణాటక - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య జరిగిన ఈ భాగస్వామ్యం కేవలం వన్యప్రాణి నిర్వహణ మాత్రమే కాదు, సరిహద్దులు దాటి పర్యావరణ పరిరక్షణకు, మానవ-జంతు సహజీవనానికి వేసిన ఒక బలమైన అడుగు. ఈ ప్రపంచ ఏనుగుల దినోత్స వం సందర్భంగా, ప్రకృత్యనుకూల ఆలోచనలతో, జీవవైవిధ్యాన్ని గౌరవిస్తూ, సకల జీవులతో సామరస్యంగా జీవించే బాధ్యతను మనమందరం భుజస్కంధాలపై వేసుకుందాం.

వ్యాసరచన : బొల్లు రామమోహన్, రచయిత, పోరుమామిళ్ల

## పోరుమామిళ్ల 13,14,15, వార్డులోని సమస్యలు పరిష్కరించాలి సిపిఐ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



దోమలు, పందులు, కుక్కల పై చర్యలు తీసుకోవడంలో విఫలమైన పంచాయితీ అధికారులు సిపిఐ మండల సహాయ కార్యదర్శి కేశవ అధికారులపై ఆగ్రహం పోరుమామిళ్ల పట్టణంలో శ్రీరామ్ నగర్, బెస్తవీధి, పాత పోస్ట్ ఆఫీస్ వీధి, రామ్మోహన్ రెడ్డి సందులలో సిమెంట్ రోడ్లు వేయాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి కోడూరు కేశవ, నాయకులు సఫా ప్రభుత్వ అధికారులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలోని రంపాడు రోడ్డు నుండి గోవింద్ రెడ్డి నగర్ వరకు అనేక వీధుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, అధ్వానంగా ఉండడం వలన సాయంత్రం 6 గంటలు దాటితే మనిషి బయటకు రావాలంటే దోమలు ముఖంపై జోరీగలు వలె ఉన్నాయని, అన్నారు. అలాగే ఉదయం సమయంలో పిల్లలు బయటికి రావాలంటే అధ్వానంగా రోడ్లు, దానికి తోడు పందులు, కుక్కల వలన ఏ పిల్లవాడికి ఏ విధంగా ఆపద వస్తుందో తెలియని పరిస్థితిగా ఉన్నదని అన్నారు పంచాయతీ అధికారులు దోమల కోసం పాగింగ్, స్ప్రేయింగ్, బ్లీచింగ్ చేయకపోవడం ఈ సమస్యల ఎక్కువవుతుంది. వెంటనే పోరుమామిళ్ల పంచాయతీ అధికారులు, ఈ వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు పూర్తి చేయాలని వారు అధికారులను కోరారు అలాగే సిపిఐ ప్రజా సమస్యలపై ఆగస్టు 6 నుండి 15 వరకు పట్టణం గ్రామ లలోని సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా 12వ తేదీ బద్వేల్ పట్టణంలో సాయంత్రం నాలుగు గంటలకు బహిరంగ సభ కు మండలంలోని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు విష్ణు,జ్యోతి, శ్రీనివాసులు,అదేమ్మ, విశ్వాసమ్మ, బాలమ్మ, రామసుబ్బయ్య, చాంద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీపై ఆరోపణలకు ఆధారాలు చూపాలి

### అభ్యర్థుల గౌరవాన్ని దెబ్బతీసేలా రాజకీయాలు చేయడం సరికాదు-టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



మెగా డీఎస్సీపై వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపాలని కడప జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిభతో, కష్టపడి మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన వేలాది మంది ఉపాధ్యాయ అభ్యర్థుల గౌరవాన్ని దెబ్బతీసేలా రాజకీయాలు చేయడం సరికాదన్నారు. డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపణలు చేస్తున్న వారు అందుకు సంబంధించిన ఆధారాలను ప్రజల ముందు ఉంచాలని కోరారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం వల్ల ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల్లో ఆందోళన కలిగే అవకాశం ఉందన్నారు. కూటమి ప్రభుత్వంపై రాజకీయ విమర్శలు చేయడం కంటే, డీఎస్సీ నియామకాల్లో అవకతవకలు జరిగాయని భావిస్తే వాటికి సంబంధించిన ఆధారాలను వెల్లడించాలని సూచించారు. యువగళం రథసారథి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సైతం డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపణలు చేస్తున్న వారు అందుకు సంబంధించిన ఆధారాలను ప్రజల ముందు ఉంచాలని సవాల్ చేశారని వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

## కుటుంబ కలహాలతో ఆత్మహత్య -మృతుడి భౌతికకాయానికి బీటెక్ రవి నివాళులు

**ఎర్రబల్లె కొత్తపల్లిలో విషాదం... బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా**

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మండలం ఎర్రబల్లె కొత్తపల్లి ఎస్సీ కాలనీలో మంద హరికృష్ణ అనే వ్యక్తి కుటుంబ కలహాల కారణంగా ఆత్మహత్య చేసుకున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి, తుంగభద్ర హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, వేంపల్లె ఇన్‌చార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి ఘటనా స్థలానికి చేరుకున్నారు.మృతుడి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కష్టసమయంలో అధైర్యపడవద్దు. టీడీపీ తరపున అన్ని విధాలా అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్లలో బాధిత కుటుంబానికి ఎంపీటీసీ కలువకూరి రమణ అండ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని రంగసముద్రం పంచాయతీ ఎస్టీ కాలనీలో ఇటీవల యాక్సిడెంట్‌కు గురై, లేవలేని స్థితిలో ఉన్న మున్నా కుటుంబాన్ని ఎంపీటీసీ కలువకూరి రమణ పరామర్శించారు. మున్నా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కలువకూరి రమణ.. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సహాయం అందించి, మున్నా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.గతంలో మాదిరిగానే మున్నా ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నానని రమణ తెలిపారు. అంతేకాకుండా.. ఈ ప్రమాదానికి కారణమైన వారిపై తగిన చర్యలు తీసుకునేలా చట్టపరంగా పోరాడుతామని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎంపీటీసీ కలువకూరి రమణను కుటుంబ సభ్యులు, స్థానికులు అభినందించారు.

## మాతా-శిశు ఆరోగ్య పరిరక్షణ

**- గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు**
**- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**

ప్రజాభూమి, వేంపల్లె



దేశంలోని ప్రతి తల్లి, శిశువు ఆరోగ్యం దేశ భవిష్యత్తుకు పునాది అని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ 300 తల్లి--బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలను ప్రారంభిస్తున్నారని పేర్కొన్నారు. మాతా--శిశు ఆరోగ్య పరిరక్షణలో భాగంగా గర్భిణీలకు వైద్య పరీక్షలు, పోషకాహారంపై అవగాహన, సురక్షిత ప్రసవం, శిశువులకు టీకాలు వంటి సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన, జననీ శిశు సురక్షా కార్యక్రమం, సుమన్ వంటి పథకాల ద్వారా ఆరోగ్య సేవలను మరింత చేరువ చేస్తున్నట్లు చెప్పారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని, గర్భధారణ దశ నుంచే తగిన పోషకాహారం, వైద్య పరీక్షలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మాతా--శిశు ఆరోగ్య సేవలు అందించడంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రజలు ప్రభుత్వ ఆరోగ్య పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రవియాదవ్, రంగారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎగువపేట విద్యార్థి ఎంపిక- అభినందించిన ఉపాధ్యాయులు



ప్రజాభూమి, సిద్ధవటం: మండల పరిధిలోని ఎగువపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి దాసరి అఖిలేష్ ప్రతిష్టాత్మక నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ కు ఎంపికయ్యాడు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి ప్రతిభతో స్కాలర్‌షిప్ సాధించడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. సునీత పేర్కొన్నారు. ఎన్ఎంఎంఎస్ పథకం కింద ఎంపికైన విద్యార్థికి ప్రభుత్వం ఏడాదికి రూ.12 వేల చొప్పున నాలుగేళ్ల పాటు స్కాలర్‌షిప్ అందజేస్తుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా అఖిలేష్‌ను ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఉపాధ్యాయులు రామమూర్తి, దత్తాత్రేయతో పాటు పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విద్యార్థి విజయంపై హర్షం వ్యక్తం చేశారు.

## జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

### -హిజ్రాలకు పోలీసుల కౌన్సిలింగ్

ప్రజాభూమి, సిద్దవటం:



కడప--చెన్నై జాతీయ రహదారిపై వాహనాలను నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న హిజ్రాలకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. మండలంలోని కనుమలోపల్లె సమీపంలోని మందగిరి శనీశ్వర ఆలయం వద్ద జాతీయ రహదారిపై కొందరు హిజ్రాలు వాహనాలను నిలిపివేసి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ సుబ్బరామచంద్ర మాట్లాడుతూ ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు హైవేపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇకపై వాహనాలను రహదారిపై నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక పోలీసులు, రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

బుధవారం 12 ఆగష్టు 2026

## రేణిగుంట సబ్-డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు-డీఎస్పీవై. శ్రీనివాస రావు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట సబ్–డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కు ఎటువంటి అవాంచనీయసంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు, రేణిగుంట సబ్–డివిజన్ పరిధిలో 2026 ఆగస్టు నెల 1 వ తేదీ నుండి ఆగస్టు నెల 31 వ తేదీ వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్‌కు సంబంధించిన నిషేధిత కార్యక్రమాలు చేయకూడదని రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాస రావు ప్రెస్ నోట్ ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీసు శాఖ నుండి ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు ఇత ఇతర కార్యక్రమాలు గుంపులుగా నిర్వహించరాదని సూచించారు. రేణిగుంట సబ్–డివిజన్ పరిధిలోని రేణిగుంట, గాజులమండ్యం, ఏర్పేడు, రైల్వే కోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేల్, పుల్లంపేట మరియు పెనగలూరు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని తెలిపారు. పై నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయానికి ప్రజలు సహకరించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రి లో చిన్న వర్షానికే చెరువులా మారిన ఆవరణం



ప్రజాభూమి ప్రతినిధి (నాయుడుపేట)..

తిరుపతి జిల్లా నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రుల ను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతామని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని పాలకులు చెబుతున్న మాటలు కోటలు దాటుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితులు



మాత్రం అగమ్యగోచరంగా ఉన్నాయి. దీనికి సాక్ష్యంగా నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రి నిలుస్తోంది. రాత్రి కురిసిన చిన్నపాటి వర్షానికే ఆసుపత్రి ఆవరణ మొత్తం నీట మునిగి, రోగులు, నరకయాతన అనుభవిస్తున్నారు. కురిసిన స్వల్ప వర్షానికి ఆసుపత్రి ముఖద్వారం నుండి లోపలి వరకు అంతా జలమయమైంది. మోకాళ్ళ లోతు నీటిలో నడవలేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు, చిన్న పిల్లలను ఎత్తుకుని నీటిలో నడవడం వారి ప్రాణాల మీదకు తెస్తోంది. తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారిని స్ట్రెచర్ల మీద లోపలికి తీసుకెళ్లడం కూడా సిబ్బందికి తలకు మించిన భారంగా మారింది. ఆసుపత్రిలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడమే ఈ పరిస్థితికి ప్రధాన కారణం. వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక ఆవరణలోనే నిలిచిపోతోంది. ఈ మురుగు నీటిలో నడవడం వల్ల రోగులు కొత్త రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇటీవల కాలంలో సూళ్లూరుపేట శాసనసభ్యులు ఆసుపత్రిని సందర్శించి, సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చారు. కానీ, చిన్న చిన్న హామీలు కూడా నెరవేరడం లేదని హాస్పిటల్ అభివృద్ధి కమిటీ ఏమైందని ప్రజలు మండిపడుతున్నారు. పాలకులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, వారి నిర్లక్ష్యానికి తాము బలి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి ఆవరణలో నిలిచిన నీటిని వెంటనే తొలగించడాని కి అధికారులు చర్యలు చేపట్టాలి. శాశ్వత పరిష్కారం కోసం డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి. అలాగే, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలి. పేద ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడటం తగదని, పాలకులు తక్షణమే స్పందించాలని నాయుడుపేట ప్రజలు కోరుకుంటున్నారు.

## పుదుకుప్పంలో మెయిన్ రోడ్డు పక్కనే తాగునీటి పైపులు లీకేజీలు

### -పట్టించుకోని మండల పంచాయతీ అధికారులు.




ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం పుదుకుప్పం గ్రామంలో మెయిన్ రోడ్డుకు పక్కనే తాగునీటి పైపులు దెబ్బతినడంతో లీకేజీ మయంగా మారింది. గత మూడు వారాలుగా దెబ్బతిన్న పైపు ద్వారా తాగునీరు లీకేజ్ అవుతున్న సంబంధిత పంచాయతీ అధికారులు కానీ, ప్రత్యేక పర్యవేక్షణ అధికారి గాని పట్టించుకోకపోవడం విమర్శలకు దారితీస్తోంది. సత్యవేడు టు ఊతుకోట ప్రధాన రోడ్డు మార్గంలో పుదుకుప్పం గ్రామం వద్ద ప్రధాన తాగు నీటి పైపు పోతోంది. ఈ క్రమంలో పైపు దెబ్బ తినడంతో తాగునీరు లీకేజ్ అవుతూ మురుగు నీటిలో కలుస్తోంది. ఈ నేపథ్యంలో కలుషితమైన తాగునీటి సరఫరా కావడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై అధికారులు స్పందించి దెబ్బతిన్న పైపులైన్లు తొలగించడంతోపాటు కొత్తవి ఏర్పాటు చేసి తాగునీరు లీకేజీలు కాకుండా చూడాల్సిన అవసరం ఉంది.

## గుంతల మయంగా మారిన రోడ్లు... జలపాతంలా మారి ప్రజల అవస్థలు



ప్రజా భూమి ప్రతినిధి పిచ్చాటూరు

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం పిచ్చాటూరు మండలం పరిధిలోని ఎస్ఎస్బి పేట – హనుమంతపురం గ్రామాల మధ్య రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరింది. ఈ రోడ్డు ద్వారా 23 గ్రామాల ప్రజలు, ఉద్యోగులు, కంపెనీలకు వెళ్లేవారు, విద్యార్థులు రోజూ తమిళనాడులోని ఉత్తకోట మీదుగా ప్రయాణిస్తుంటారు. కానీ రోడ్డు మొత్తం గుంతలతో నిండిపోయి వర్షాలకు జలపాతంలా మారింది. రాత్రి సమయంలో ప్రయాణం చేయాలంటేనే భయంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతల్లో నీళ్లు నిలవడం వల్ల ఎక్కడ గోతులు ఉన్నాయో, ఎక్కడ బాయ్ లాగా ఉందో తెలియడం లేదని చెబుతున్నారు. ఈ సమస్యపై ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. స్కూల్ పిల్లలు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రజలకు సురక్షిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని హనుమంతపురం, ఎస్ఎస్బి పేట గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు

## వైయస్సార్సీపి నేతలకు హితబోధ చేసిన డాక్టర్ రెడ్డి వారి గురువారెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

రాష్ట్రంలో మెగా డీఎస్సీ పై అపద్దపు ప్రచారం చేస్తూ జగన్మోహన్ రెడ్డి డైరెక్షన్లో మధుసూదన్ రెడ్డి సారధ్యంలో శ్రీకాళహస్తిలో జరిగిన ర్యాలీని తీవ్రంగా ఖండించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు నెల్లూరు అర్బన్ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు డాక్టర్ రెడ్డివారి గురువారెడ్డి ఈరోజు శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు నెల్లూరు అర్బన్ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు డాక్టర్ రెడ్డివారి గురవారెడ్డి పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో మెగా డీఎస్సీ 16,340 ఉద్యోగాలని ఒక జవాబుదారీగా పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగింది మరి జరగని తప్పులను జరిగినట్టుగా అబద్దపు ప్రచారాన్ని ఒక విష ప్రచారాన్ని ప్రజల్లోకి చూపించడానికి తన ఉనికిని కాపాడుకోవడం కోసం రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తనున్నానని విషయం ప్రజల్లో కల్పించడానికి మెగా డీఎస్సీ పై జగన్మోహన్ రెడ్డి వారి అనుచరులు చేస్తున్నటువంటి నిరసన దీక్షలు ర్యాలీలు అనే విషయాన్ని ప్రజలకు తెలియపరుస్తున్నాం వీటన్నింటిని తీవ్రంగా ఖండిస్తున్నాం మరి మీరు అధికారం ఉన్న రోజుల్లో 2019 24 మధ్య ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ జనవరి కానీ చెప్పి నమ్మబలికి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి మరి ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు ఎన్ని డీఎస్సీలు నడిపారు అనే విషయాన్ని ప్రజల పక్షాన నిరుద్యోగ ఉపాధ్యాయ యువత పక్షాన ఈరోజు డిమాండ్ చేస్తున్నామని గురవారెడ్డి అన్నారు అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అన్న నందమూరి తారకరామారావు నుండి చంద్రబాబునాయుడు నుండి నేటి లోకేష్ వరకు 11 డిఎస్సి లు పైచిలుకు సమర్థవంతంగా నడిపి లక్షలాదిమంది నిరుద్యోగ ఉపాధ్యాయ యువతకు ఉద్యోగ కల్పన కల్పించింది వాస్తవం కాదా అని సూటిగా వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాం అదేవిధంగా ఉపాధ్యాయుల బదిలీలు కోసం ఒక జవాబుదారీగా కౌన్సిలింగ్ తీసుకువచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు ది అన్నారు ఈరోజు లోకేష్ రాజీనామా చేయాలి అని డిమాండ్ చేస్తున్న చవట దద్దమ్మలైన వైసిపి నేతలు మరి దేనికి రాజీనామా చేయాలా 16340 మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులను జవాబుదారీగా భర్తీ చేసినందుకా విద్యా వ్యవస్థలో సమూలమైనటువంటి మార్పులు తీసుకొచ్చి వారి కోసం అహర్నిశలు తప్పిస్తూ రాధాకృష్ణ కిట్లు అందజేసినందుకా 67 లక్షల పైచిలుకు ఉన్నటువంటి విద్యార్థులకు పదివేల కోట్లు పై చీలుకు రెండు సంవత్సరాలుగా 40 రెండు లక్షల పై చీలుకు ఉన్నటువంటి తల్లుల అకౌంట్లో తల్లికి వందనం జమ చేసినందుకా ఉపాధ్యాయులు విద్యార్థులు పేరెంట్స్ ను కలిపిమెగా పేరెంట్స్ డే కార్యక్రమం నిర్వహించి చైతన్యం తీసుకువచ్చినందుకా రాధాకృష్ణ కిట్లను అందిస్తున్నందుకా ఉత్తమ ఉపాధ్యాయులతో తను మమేకమై ఉత్తమ ఉపాధ్యాయులు ఎన్నో మెలకువలు నేర్చుకోవడానికి



విదేశీ పర్యటనలు చేపించి వారి ద్వారా విద్యార్థులకు మెరుగైనటువంటి విద్య అందించాలని లక్ష్యముతో పని చేస్తున్నందుకా అందుకే రాజీనామా చేయాలా లోకేష్ అనే విషయాన్ని జగన్ మోహన్ రెడ్డిని సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు మరి ఉద్యోగాలు పొందినటువంటి వారు ఈరోజు కర్నూలులో పెద్ద ఎత్తున మీకు వ్యతిరేకంగా కొండారెడ్డి బురుజు వద్ద నిరసన తెలిపిన మీ విధానాల్లో మార్పు రాకపోవడం చాలా బాధాకరమైన విషయాన్ని జగన్ మోహన్ రెడ్డిని పార్టీ నాయకులను ఈ మీడియా సమావేశం ద్వారా ప్రశ్నిస్తున్నామని గురవారెడ్డి అన్నారు మరి మీరు చేసేటటువంటి నిరసన దీక్షలో మీరు చేసేటటువంటి ర్యాలీలో ఎక్కడ నిరుద్యోగ యువత ఉందో ఒక్కసారి ఆలోచించుకోవాలని డిమాండ్ చేస్తూ మీరు ఎక్కడైనా చర్చించడానికి ప్లేస్ మీరు చెప్పిన ఒకే ఎక్కడికి రమ్మన్నా రావడానికి సిద్ధంగా ఉంది తెలుగుదేశం పార్టీ అనే విషయాన్ని జగన్ మోహన్ రెడ్డికి తెలియపరుస్తూ ఇకనైనా ఇటువంటి అబద్ధపు ప్రచారాన్ని విష ప్రచారాన్ని ప్రజలు లోకి చొపించవద్దని ప్రజల పక్షాన నిరుద్యోగ యువత తరపున హెచ్చరిస్తున్నాం వైసిపిని జగన్మోహన్ రెడ్డిని వారి స్థానిక మాజీ శాసనసభ్యుడు మధుసూదన్ రెడ్డి అనే విషయాన్ని ప్రజలకు తెలియపరుస్తున్నాం ప్రజాస్వామ్య యుతంగా జరిగినటువంటి ఎన్నికల్లో మీకు ప్రతిపక్ష స్థానాన్ని గల్లంత చేసి 11 సీట్లు ఇచ్చిన మీకు బుద్ధి రాకపోవడం చాలా బాధాకరం రేపు రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున మీకు ప్రజాస్వామ్యతంగా బొంద పెట్టి మిమ్మల్ని మీ పార్టీని సమాధి చేస్తారనివిషయాన్ని తెలియపరుస్తున్నాం నిరుద్యోగ యువతకి మీరున్న రోజుల్లో ఉద్యోగాలు ఇవ్వకపోవడమే మీ విధానమా మరి ఉద్యోగాలు ఇచ్చే వాళ్ళని తప్పు లేకపోయినా అబద్ధపు ప్రచారం చేసి నిరుద్యోగ యువత కడుపు కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి నిరుద్యోగులంతా కూడా మిమ్మల్ని చీకొడుతున్న మీకు కొంతైనా మార్పు రాకపోవడం చాలా బాధాకరం అదేవిధంగా ఈరోజు శ్రీకాళహస్తి స్థానిక వైసిపి మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో చేసినటువంటి మెగా డీఎస్సీ పై అపద్దపు మాటలతో నిర్వహించినటువంటి ర్యాలీని ఈ మీడియా సమావేశం ద్వారా గురవారెడ్డి తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు ఇకనైనా మీ ప్రవర్తన మార్చుకోవాలని డిమాండ్ చేశారు. మీ డాక్టర్ రెడ్డి వారి గురువారెడ్డి ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు నెల్లూరు అర్బన్ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు, శ్రీకాళహస్తి.

## గ్రంథాలయంలో పాఠకులతో ముఖాముఖి -డాక్టర్ రెడ్డి వారి గురువారెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

శ్రీకాళహస్తి లోని ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయం నందు పాఠకులతో గ్రంథాలయం లో అందుతున్న సౌకర్యాలపై ముఖాముఖి చర్చించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి గురువారెడ్డి. ఈసందర్భంగా చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి గురవారెడ్డి రీడర్స్ తో ఇంట్రాక్ట్ అయి మాట్లాడుతూ అన్ని పత్రికలు కాంపిటీటివ్ పుస్తకములు అందుబాటులో ఉన్నాయ ఆనే విషయాని అడిగి తెలుసుకొని ఇంకా గ్రంథాలయ అభివృద్ధి కి మీ సలహాలు ఇవ్వాలని కోరారు రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మంత్రి నారా లోకేష్ సారధ్యంలో గ్రంథాలయాల్లో ఈ ఆధునిక యుగములో డిజిటలైజేషన్ వైపు మొగ్గు చూపే దాంట్లో భాగంగా ఈరోజు రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని గ్రంథాలయాల్లో క్యూఆర్ కోడ్ ద్వారా రీడర్స్ సులభంగా హాజరు నమోదు చేసుకోవడం జరుగుతుందని అన్నారు ఈరోజు ఆ డిజిట్లైజేషన్



కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని గ్రంథాలయాలు సంబంధించిన నాలుగు లక్షల పుస్తకాలను డిజిటలైజేష్ చేయడం జరిగింది. మరి పాఠకులుగా ఉన్నటువంటి అందరికీ ఇంట్లో నుంచే బుక్స్ ఎంపిక చేసుకునే అవకాశం కలగతా ఉంది అదేవిధంగా ఏ గ్రంథాలయాల్లో రీడర్స్ సీటింగ్ కెపాసిటీ ఎంత ఉందనే విషయాన్ని ఈ యొక్క యాప్ ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు వారు గ్రంథాలయాలకి వచ్చినప్పుడు వారి ఫోన్ ద్వారా రాష్ట్ర గ్రంథాలయ యాప్ ని డౌన్లోడ్ చేసుకుని ఇన్స్టాల్ చేస్తే ఈ ప్రయోజనాలన్నీ పొందవచ్చు అని గురవారెడ్డి అన్నారు రీడర్స్ కాంపిటేటివ్ విద్యార్థులు గ్రంథాలయ పుస్తకాలను ముందుగానే ఈ యాప్ ద్వారా వారికి కావలసినటువంటి పుస్తకాలను ఎంపిక చేసుకోవచ్చని విషయాన్ని తెలియపరుస్తున్నాం అదేవిధంగా రీడర్స్ నమోదు కూడా ఈ యాప్ ద్వారా పొందవచ్చు ఈ యాప్ పూర్తి ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగిందని చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రి నారా లోకేష్ ఒక దూర దృష్టితో గ్రంథాలయాల్ని అభివృద్ధి చేసి ప్రజలందరికీ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని పుస్తక పఠనం వైపు ఎక్కువమంది మొగ్గు చూపే విధంగా అన్ని సౌకర్యాలను కల్పిస్తా ఉన్నారనే విషయాన్ని సరస్వతి దేవి నిలయాలైన గ్రంథాలయాలను అభివృద్ధి చేసి విజ్ఞానాన్ని సమపాదించేటటువటి విజ్ఞాన భాండాగారాలుగా తీర్చిదిద్దాలని లక్ష్యముతో ఈరోజు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రివర్యులు నారా లోకేష్ పనిచేస్తున్నారనే విషయాన్ని ప్రజలందరికీ తెలియపరుస్తున్నామని గురువారెడ్డి అన్నారు అటువంటి ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా మీరు లబ్ధి చేకూర్చుకుని ఈ యాప్ ద్వారా అన్ని సౌకర్యాలను పొందే విధంగా ఉపయోగించుకోవాలని మీలో చైతన్యం తీసుకురావడానికి ఈరోజు ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామనే విషయాన్ని తెలియపరుస్తున్నామన్నారు డిజిటలైజేషన్లో భాగంగా ఉమ్మడి జిల్లాలో తిరుపతి మదనపల్లి పలమనేరులను డిజిటల్ లైబ్రరీలుగా చేయడం సిఎస్ఆర్ నిధులు ద్వారా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో శ్రీకాళహస్తి సత్యవేడు గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేసే బాధ్యతను ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటా ఉందనే విషయాన్ని తెలియపరుస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి హరిక్రిష్ణ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడు చెక్ బౌన్స్ కేసుల్లో నిందితుడికి జైలు శిక్ష

- ఒక్కో కేసులో ఆరు నెలల చొప్పున శిక్ష విధించిన నాయుడుపేట కోర్టు.
- రూ.22 లక్షల విలువైన చెక్కుల బౌన్స్ వ్యవహారంలో తీర్పు.

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట.

తిరుపతి జిల్లా నాయుడుపేటలో బాకీ మొత్తాన్ని చెల్లించకుండా చెక్కులు జారీ చేసి అవి బౌన్స్ అయిన కేసుల్లో నేరం రుజువు కావడంతో నిందితుడికి నాయుడుపేట జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు జైలు శిక్ష విధించింది. మూడు కేసుల్లోనూ ఒక్కో కేసుకు ఆరు నెలల చొప్పున శిక్ష విధిస్తూ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పి. మీనాక్షి సుందరి తీర్పు వెలువరించారు. కేసు వివరాల ప్రకారం.. నాయుడుపేటకు చెందిన మొలకలపూడి మధుసూదన్‌రావు, లక్ష్మీనారాయణ కుమారుడు, రాగి షణ్ముఖ శ్రీనివాస్ వద్ద తీసుకున్న రుణానికి సంబంధించి రూ.12 లక్షలు, రూ.8 లక్షల విలువైన రెండు బ్యాంకు చెక్కులను ఇచ్చారు. అలాగే దాసరి పోలయ్యకు రూ.2 లక్షల విలువైన మరో చెక్కును అందజేశారు. నిందితుడు తీసుకున్న మొత్తాన్ని తిరిగి చెల్లించకపోవడంతో బాధితులు చెక్కులను బ్యాంకుల్లో జమ చేశారు. అయితే ఖాతాల్లో తగినంత నిధులు లేకపోవడంతో మూడు చెక్కులు బౌన్స్ అయ్యాయి. దీంతో షణ్ముఖ శ్రీనివాస్ రెండు చెక్కులకు సంబంధించి రూ.20 లక్షల కోసం, దాసరి పోలయ్య ఒక



చెక్కుకు సంబంధించి రూ.2 లక్షల కోసం నాయుడుపేట కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు నమోదైన మూడు చెక్ బౌన్స్ కేసులు కొంతకాలంగా కోర్టులో విచారణలో ఉన్నాయి. ఇరుపక్షాల వాదనలు, సమర్పించిన ఆధారాలను పరిశీలించిన అనంతరం నిందితుడిపై నేరం రుజువైనట్లు న్యాయస్థానం నిర్ధారించింది. దీంతో మూడు కేసుల్లోనూ ఒక్కో కేసుకు ఆరు నెలల చొప్పున జైలు శిక్ష విధిస్తూ మేజిస్ట్రేట్ పి. మీనాక్షి సుందరి తీర్పు ఇచ్చారు. బాధితులకు న్యాయం జరిగేలా తీర్పు వెలువడటంతో ఈ వ్యవహారం పట్టణంలో చర్చనీయాంశమైందిమూడు కేసులకు సంబంధించిన చెక్కుల మొత్తం విలువ రూ.22 లక్షలుగా ఉంది.

## గాడి తప్పిన మోడీ పాలన నిరసనకు సిద్ధం - సిపిఐ

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.




కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక పాలనను నిరసించండి అని సిపిఐ ఆధ్వర్యంలో ఆగస్టు ఆరు నుండి ఆగస్టు 14 వరకు దేశవ్యాప్త ప్రచార పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా సత్యవేడు మండల కేంద్రంలో పాదయాత్ర కరపత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ సత్తిబాబు నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ. కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాలు దేశ సంపదను కార్పొరేట్లకు దోశి పెడుతూ దేశ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించడంలో అందరికీ విద్యా వైద్యం అందుబాటులోకి తేవడంలో విఫలమయ్యాయని రైతులకు పంట గిట్టుబాటు ధర ఎం ఎస్ పి కల్పించలేదని చిన్ని రాజు ఆవేదన వ్యక్తం చేశారు రాబోయే ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా పనిచేయించి బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు అలాగే ప్రతి యువకులకు ఉద్యోగం కల్పించాలని, కార్మికుల హక్కులు కాపాడాలని దళిత ఆదివాసులపై అకృత్యాలు దాడులను నిలిపివేయాలని దేశ సార్వభౌమ అధికరణ కాపాడి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని దేశ రాజ్యాంగానికి విఘాతం కలగకుండా పరిపాలించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో పరిపాలిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు అమలు చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఇంటి స్థలాలు లేని ప్రజలకు మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు రెండు సెంట్లు వెంటనే ఇవ్వాలని అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వాలని 22ఏ క్రింద ఉన్న భూములను రైతులకు సంపూర్ణ హక్కు కల్పించాలని చిన్ని రాజ్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ట్రెజరర్ ధనంజయల్ శెట్టి. ఏ ఐ టి యు సి సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి చంద్ర ఏఐవైఎఫ్ నాయకులు నాగార్జున స్థానిక రైతు నాయకులు రవి. ధనుంజయ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్పీ జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలి

### బండ్ల వీధి, మార్కెట్, హెడ్ పోస్టాఫీస్ వీధి పరిసరాల్లో డోర్ టు డోర్ ప్రచారం



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

ఈ నెల 20వ తేదీన తిరుపతిలో నిర్వహించనున్న ఆర్ఎస్పీ పార్టీ జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బండ్ల వీధి, మార్కెట్, హెడ్ పోస్టాఫీస్ వీధి పరిసర ప్రాంతాల్లో ఆర్ఎస్పీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఆర్ఎస్పీ కన్వీనింగ్ కమిటీ సభ్యురాలు కామ్రేడ్ బి. సుజాత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలకు



కరపత్రాలు పంపిణీ చేస్తూ జిల్లా ప్రథమ మహాసభల ఉద్దేశాలు, పార్టీ విధానాలు, ప్రజా సమస్యలపై ఆర్ఎస్పీ చేపడుతున్న పోరాటాలను వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, పేదలు, మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మరింత బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యలను చర్చించి, భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలకు దిశానిర్దేశం చేసే వేదికగా జిల్లా ప్రథమ మహాసభలు నిలవనున్నాయని తెలిపారు. మహాసభలకు ప్రజలు, కార్మికులు, యువత, మహిళలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. మహాసభల విజయవంతానికి పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ బి. బాలకృష్ణ, డివిజన్ కమిటీ సభ్యులు అలివేలు, శివాంగి, సూరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

బుధవారం 12 ఆగష్టు 2026

# రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి-జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

రైల్వే ప్రాజెక్ట్,భూసేకరణ, జాతీయ రహదారులు పనులు శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, కృష్ణపట్నం పోర్ట్, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి, రాయల్ ఎంఫిల్డ్ కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు,జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పోర్ట్ పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు చెన్నై నేషనల్ హైవే పి డి లు, వెంకటేశ్వర్లు, రమేష్,రవీంద్రరావు, రైల్వే ప్రాజెక్టు అధికారి, సదరన్ రైల్వే అధికారి, నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎల్. శివకుమార్, టి టి డి వెల్ఫేర్ అధికారి, ఎస్ఈ ఇరిగేషన్, ఆర్అండ్ బి ఎస్ఈ రాజా నాయక్, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారి, సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, 3 శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, రాయల్ ఎంఫిల్డ్ ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, విసిఐసి రోడ్డు, ఏపిఐఐసి ప్రాజెక్ట్స్,వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు



పురోగతిలో ఉన్న పనులపై నడికుడి - శ్రీకాళహస్తి, ఏర్పేడు - పూడి, గుమ్మడి పూండి-గూడూరు, గూడూరు-రేణిగుంట, పాకాల - తిరుపతి, తిరుపతి - కాట్పడి అర్కోణం - రేణిగుంట, సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను, దుగ్గరాజపట్నం, వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. వడమాలపేట, ఏర్పేడు మండలాలలో పాదిరేడు అరణ్యం, పల్లం గ్రామాల నందు టీటీడీ ఉద్యోగస్తులకు కేటాయించిన ఇళ్ల స్థలాలపై కూడా త్వరిత గతిన చర్యలు తీసుకొని పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, బానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, ఏపీఐఐసీ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అధికారి రాంప్రసాద్, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్,, సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ అధికారులు చైతన్య, భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర నేరచరిత్ర కలిగిన నలుగురు నిందితుల అరెస్ట్

## - కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి, దర్యాప్తును స్వయంగా పర్యవేక్షించిన తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు,

ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

హత్య ఘటన వివరాలను ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడ వెల్లడించారు. 02-08-2026 రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో శ్రీకాళహస్తి పట్టణంలోని పి ఆర్ గెస్ట్ హౌస్ సమీపంలోని స్వర్ణముఖి నది కట్టపై శ్రీకాళహస్తికి చెందిన మగలంపాటి శివకుమార్ ఏ శివను గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో తలపై, శరీరంపై దాడి చేసి హత్య చేసిన ఘటనపై శ్రీకాళహస్తి 1 టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శ్రీకాళహస్తి వంటి ప్రముఖ పుణ్యక్షేత్రంలో జరిగిన ఈ ఘటనను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించిన తిరుపతి లిజిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు., ఐపీఎస్., కేసును ప్రత్యేకంగా అదనపు ఎస్పీ (హెడా) రవి మనోహరాచారి పర్యవేక్షణలో శ్రీకాళహస్తి డీఎస్పీ కె. నరసింహమూర్తి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి 1 టౌన్, 2 టౌన్, రూరల్, బి.ఎన్. కండ్రిగ పోలీసు అధికారులతో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు. ప్రత్యేక దర్యాప్తు బృందాలు వివిధ సాంకేతిక ఆధారాలను సేకరించి, వాటిని విశ్లేషించి ముద్దాయిలు (1) కార్తీక్, (2) గోపీనాథ్ ఏ గుండు గోపి, (3) దీ. శ్రీధర్ ఏ రెడ్డి అను వార్లు శ్రీకాళహస్తికి వచ్చి శివకుమార్ ను కత్తులతో నరికి చంపినట్లుగా, మరియు (4) వీ. సూర్య అను వ్యక్తి మరియు (5) తమిళనాడు రాష్ట్రంకు



చెందిన మరొక ముద్దాయి (అబ్స్కాండింగ్ ) శివకుమార్ ను చంపడానికి అవసరమైన మోటార్ సైకిల్ మరియు కత్తులను సమకూర్చినట్లు దర్యాప్తులో తెలిసినది. పుత్తూరుకు చెందిన మునస్వామిసూర్య మరియు తమిళనాడు రాష్ట్రానికి చెందిన మరో నిందితుడు హత్యకు అవసరమైన కత్తులను, మోటార్ సైకిల్ ను సమకూర్చడంలో సహకరించినట్లు గుర్తించారు.

హత్యకు దారితీసిన పరిస్థితులు.

తమిళనాడు పోలీసులకు కావలసిన నేరస్థుడు (మోస్ట్ వాంటెడ్ అక్యూస్డ్ ) తొప్పాయి గణేషన్ కు, చంపబడిన శివకుమార్ ఏ శివ శ్రీకాళహస్తి లో ఆశ్రయం కల్పించినాడని, ఆ తరువాత గణేశన్ 16.03.2026వ తేదీన చెన్నైలో పోలీస్ కాల్పులలో మరణించినాడని, అందుకు శివకుమార్ చెన్నై పోలీసు వారికి సమాచారం ఇచ్చినందు వల్లనే, తమిళనాడు పోలీస్ కాల్పులలో చనిపోయాడని అనుమానంతో కక్ష పెంచుకొని, అరెస్టు కాబడిన ముద్దాయిలు ప్రతీకార చర్యగా శివకుమార ను హత్య చేయడం జరిగినది.

అరెస్ట్ వివరాలు.

దర్యాప్తులో లభించిన ఆధారాల మేరకు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన యమహా ఆర్15 మోటార్సైకిల్, రెండు కత్తులు, రెండు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

అరెస్టు చేసిన నిందితుల వివరాలు.

1. వెంకటేషన్ కార్తీక్, వయస్సు 32 సంవత్సరాలు, తండ్రి: పెద్ద గోవిందు వెంకటేషన్, తాలవేడు గ్రామం, తిరుత్తణి తాలూకా, తిరువళ్లూరు జిల్లా, తమిళనాడు. ఇతనిపై తమిళనాడు రాష్ట్రంలో 4 పాత కేసులు ఉన్నట్లు దర్యాప్తులో గుర్తించారు.
2. వేలు గోపీనాథ్ ఏ గుండు గోపి, వయస్సు 27 సంవత్సరాలు, తండ్రి: వేలు, పడి గ్రామం, అంబలత్తూరు తాలూకా, తిరువళ్లూరు జిల్లా, తమిళనాడు. ఇతనిపై తమిళనాడు రాష్ట్రంలో 25 పాత కేసులు ఉన్నట్లు దర్యాప్తులో గుర్తించారు.
3. బి. శ్రీధర్ ఏ రెడ్, వయస్సు 26 సంవత్సరాలు, తండ్రి: భాస్కర్, ఎడపాల్యం గ్రామం, ఆలమతి పోస్ట్, పొన్నేరి తాలూకా, తిరువళ్లూరు జిల్లా, తమిళనాడు. ఇతనిపై తమిళనాడు రాష్ట్రంలో 4 పాత కేసులు ఉన్నట్లు దర్యాప్తులో గుర్తించారు.
4. మునస్వామి సూర్య, వయస్సు 19 సంవత్సరాలు, తండ్రి: మునస్వామి, గాంధీనగర్, పుత్తూరు టౌన్, తిరుపతి జిల్లా, ఇతనిపై తమిళనాడు రాష్ట్రంలో 2 పాత కేసులు ఉన్నట్లు దర్యాప్తులో గుర్తించారు. ఈ కేసులో పరారీలో ఉన్న మరో నిందితుడిని అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి.

ఈ సంచలనాత్మక హత్య కేసును సాంకేతిక ఆధారాలను సమర్థవంతంగా వినియోగిస్తూ వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన అదనపు ఎస్పీ రవి మనోహరాచారి, శ్రీకాళహస్తి డీఎస్పీ కె. నరసింహమూర్తి, సబ్ డివిజన్ సీఐ,లు ఎస్సైలు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. పై అరెస్టు కాబడిన ముద్దాయిలపై పీడీ యాక్ట్ నమోదుకు చర్యలు చేపట్టడం జరుగుతుంది. నేరచరిత్ర కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా, సాంకేతిక ఆధారాల వినియోగంతో, దర్యాప్తు కొనసాగిస్తూ, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని జిల్లా పోలీసులు స్పష్టం చేశారు.

# గోసేవతో సమాజానికి, ప్రకృతికి మేలు

- గో ఆధారిత వ్యవసాయం, ఉత్పత్తులను ప్రతి ఇంటికీ అందించడమే లక్ష్యం
- శ్రీ కామధేనువు గోసంరక్షణ శాల ట్రెజరర్ మోహనాచారి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

గోసేవ ద్వారా సమాజానికి, ప్రకృతికి, పర్యావరణానికి మరింత మేలు చేయాలన్న సంకల్పంతో శ్రీ కామధేనువు గోసంరక్షణ శాల ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని గోసంరక్షణ శాల ట్రెజరర్ మోహనాచారి తెలిపారు. దాతల సహకారంతో ప్రస్తుతం సుమారు 36 కి పైగా గోవులను సంరక్షిస్తూ, వాటికి అవసరమైన ఆహారం, వైద్యం, సంరక్షణ వంటి సేవలను అందిస్తున్నామని ఆయన తెలిపారు. గోవులను కేవలం సంరక్షించడం మాత్రమే కాకుండా, గోమాత ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికీ తెలియజేసి, గో ఆధారిత జీవన విధానాన్ని ప్రోత్సహించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రైతులకు అవసరమైన గోమూత్రం, గోమయం, పంచగవ్య ఉత్పత్తులు, సహజ కంపోస్టు ఎరువులు తదితరాలను అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా గో ఆధారిత సహజ ఎరువులను వినియోగించడం ద్వారా భూమి సారాన్ని కాపాడటంతో పాటు, ఆరోగ్యకరమైన పంటలను పండించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే గోవుల నుంచి లభించే సహజ పదార్థాలతో ధూపం, సాంబ్రాణి, విభూతి, గోరుముద్దలు, గో ఆధారిత ఫినాయిల్, గోమయ సమిధలు వంటి



వివిధ ఉత్పత్తులను తయారు చేసి ప్రజలకు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని మోహనాచారి తెలిపారు. గృహప్రవేశాలు, పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అవసరమైన గో ఆధారిత వస్తువులను కూడా అందుబాటులోకి తీసుకురావడం తమ ఉద్దేశమన్నారు. ప్రతి ఇంటిలో గోమాతపై భక్తి, గౌరవం పెంపొందించడంతో పాటు, సామూహికంగా గోపూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. గోసేవ, గోరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గోసంరక్షణ శాలకు వచ్చే ప్రతి రూపాయిని గోసేవకే వినియోగిస్తూ, గోవుల సంరక్షణతో పాటు గో ఆధారిత ఉత్పత్తుల తయారీ, ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహం, సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని మోహనాచారి స్పష్టం చేశారు. గోమాతను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, గోవుల ద్వారా లభించే సహజ వనరులను సద్వినియోగం చేసుకుంటే రైతులకు, కుటుంబాలకు, సమాజానికి, ప్రకృతికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో గో ఆధారిత ఉత్పత్తులను మరింత విస్తృతంగా ప్రజలకు, ప్రతి ఇంటికీ అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# ఉచిత మెగా పశు వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజా భూమి ప్రతినిధి కోడూరు.



రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ సంస్థ ఆధ్వర్యంలో నేడు కోడూరు మండలం, జ్యోతి కాలనీ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పొదుపు సంఘాల సంచాలకులు నాగరాజు ఆదేశాల ప్రకారం రాస్ మహిళా పొదుపు సంఘాల కుటుంబ సభ్యుల సౌకర్యార్థం కరకంబాడి బ్రాంచ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రవి పర్యవేక్షణలో ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో సెట్టిగుంట వెటర్నరీ డాక్టర్ వై . ప్రతాప్, కేవీకే వెటర్నరీ డాక్టర్ అనూష వారి సహాయంతో పశువులకు వైద్య పరీక్షలు చేయడం జరిగింది. మొత్తం 63 పశువులకు గాను, 18 దూడలకు పిడుదులు, గోమార్లు, బొటాక్స్ మందులను స్ప్రే చేయడం జరిగింది, అలాగే 29 పశువులకు సాధారణ చికిత్సలు మరియు కట్టు ఇంజక్షన్లు 4 ఆవులకు వేయడం జరిగింది 12 ఆవులకు సులు పరీక్ష చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరం 24 కుటుంబాలకు ఉపయోగపడింది. అంతకుముందు ఏర్పాటు చేసిన సమావేశంలో పశువులకు తీసుకోవలసిన జాగ్రత్తలు, సీజనల్ వ్యాధులకు సంబంధించిన జాగ్రత్తల గురించి వెటర్నరీ డాక్టర్ ప్రతాప్ తెలియజేశారు. అనారోగ్య పశువులకు ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ శిబిరంలో రాస్ సిబ్బంది ప్రాజెక్ట్ ఆఫీసర్ రవి,అన్బలగన్ ,రామానుజులు, శంకరయ్య, స్వాతి, నాగమణి, శెట్టిగుంట వెటర్నరీ హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు ఆరు నెలల జీతాలు విడుదల

## ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ కు కార్మికుల కృతజ్ఞతలు

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,



గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆరు నెలలుగా బకాయిలు ఉన్న వేతనాలను కాంట్రాక్టర్ ద్వారా అందరికీ జీతాలు ఆరు నెలలకు ఇప్పించలాగా కృషి చేసిన ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ షరీనాకు కార్మికులు, కార్మిక సంఘ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం గూడూరు ఏరియా ఆస్పత్రిలో ఆ ఆస్పత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, ఆర్ఎంఓ సుజాత లను కలిశారు. ఏడు నెలలుగా జీతాలు లేక అవస్థలు పడ్డామని, ఇటీవల నెల జీతం వచ్చిందని, సూపరింటెండెంట్ మేడం స్పందించి కాంట్రాక్టర్ తో మాట్లాడి ఆరు నెలల జీతం వచ్చేలా కృషి చేశారని కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, ఆర్ఎంఓ ప్రసన్నలకు కార్మికులు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు సీవీఆర్. కుమార్, కే. నారాయణ, జీ. శశి కుమార్, షేక్ జమాలుల్లా, వై. సునీల్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సిబ్బందికి అవగాహన సదస్సులు

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



పంగురు హైస్కూల్ నందు 120 రోజులు జ్ఞాన జ్యోతి ట్రైనింగ్ సెకండ్ పేస్ మూడు రోజుల శిక్షణ కార్యక్రమం లో మొదటి రోజు శిక్షణ కార్యక్రమం రేణిగుంట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ కృష్ణవేణి అధ్యక్షతన అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానక జ్యోతి ట్రైనింగ్ పైన శిక్షణ నిర్వహించడం జరిగింది. అంగన్వాడి కార్యకర్తలను ఉద్దేశించి సిడిపిఓ కృష్ణవేణి మాట్లాడుతూ నవచేతన (0-3 ) మరియు ఆధార్ శిల (3-6 సంవత్సరాల) పిల్లలకి జరిగే అభివృద్ధి పుట్టినప్పటి నుండి3 సంవత్సరాల పిల్లలతో మెదడు అభివృద్ధి 80% జరుగుతుందని ఆ టైంలో పిల్లలలో గ్రోత్ పెరుగుదల ఎక్కువగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ పి గా బాలాజీ గురువారెడ్డి వెంకటనారాయణ అంగన్వాడి సూపర్వైజర్స్ అనిత వాణి రత్నమ్మ అంగన్వాడి కార్యకర్తలు మరియు ప్రగతి సంస్థ నుండి మండల కోఆర్డినేటర్ శిరీష పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి రోడ్లు దుస్థితి

## పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి బంగారు పాళ్యం,



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం నుండి చిత్తూరు వైపు కు వెళ్ళు ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా పీచు మొక్కలు ముండ్ల చెట్లు హైబ్రిడ్ మొక్కలు విరివిగా ఎదిగాయి ఉదాహరణకు బంగారు పాళ్యం మాధవ నగర్ తోపు ఆర్ అండ్ బి రోడ్డు మధ్యలో బ్రిడ్జి ఇరువైపులా ముండ్ల పొదలు కసువు మొక్కలు చెట్ల కొమ్మలు ఇలా ఆర్ అండ్ బి రోడ్డును ఇరువైపులా కమ్ముకున్నాయి అందువలన రాత్రివేళ నందు గాని పగలు గాని ఎదురుగా వచ్చు వాహనాలకు బ్రిడ్జి అక్కడ ఉన్నది అని వాహనదారులకు తెలియలేక పోతోంది రోడ్డుకు ఇరువైపులా కొంతమంది దురాక్రమణగా పశువులకు గడ్డి మొక్కలు నాటు కొనడం వలన వాహనదారులకు ద్విచక్ర వాహనదారులకు చాలా ఇబ్బందికరంగా ఉన్నది సంబంధిత ఆర్ అండ్బి అధికారులు వెంటనే స్పందించి వాటిని తొలగించి దురాక్రమనకు గురి అయిన ఆర్ అండ్ బి రోడ్డు స్థలమును ప్రభుత్వ స్థలముగా కైవసం చేసుకోవలసినదిగా ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు మరియు అలాగే బంగారుపాళ్యం ఎంబి టి రోడ్డు నుండి ఇటు చిత్తూరు అటు పలమనేరు రోడ్డుకి ఇరువైపులా ఉన్న అడ్డంకాలను చెట్లను పీచు మొక్కలను ముండ్ల చెట్టును రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి చెత్త చదారాలను క్లీన్ చేయవలసినదిగా సంబంధింత ఆర్ అండ్ బి అధికారులు చొరవ తీసుకొని పరిశీలించవలసినదిగా ప్రజలు కోరుతున్నారు

# ఎన్.ఎం.ఎం.ఎస్ లో ప్రతిభ కనబరిచిన ఓబులాయపల్లి విద్యార్థులు...

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్



మండలంలోని ఓబులాయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎన్ ఎం ఎం ఎస్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులు = చరిత , చరణ్, జ హరిణి, ఙ గీత 2025- 26 విద్యా సంవత్సరంలో జరిగిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఎంపికయ్యారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఈ. గోపి మాట్లాడుతూ ఎన్ ఎం ఎం ఎస్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థి విద్యార్థులను అభినందించారు. వీరికి కేంద్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ పూర్తయ్యే వరకు విద్యార్థులకు స్కాలర్షిప్ సహాయం అందిస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోలిరెడ్డి, జడ్పిటిసి వెంకట సుబ్బారెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ చెంచు కృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు సుబ్రహ్మణ్యం నాయుడు తదితరులు విద్యార్థులని అభినందించారు.

# చిన్నపాటి వర్షానికే జలమయం గా మారి, రహదారిపై వర్షపు నీరు

## చినుకు పడితే చిత్తడే.. అధికారులు ఇకనైనా స్పందించేనా?

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్



పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీ వెళ్లే ప్రధాన మార్గం చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారి, రహదారిపై వర్షపు నీరు నిలిచిపోతోంది. దీంతో కాలనీ వాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై నీరు నిలిచిపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి శ్రీరాంనగర్ కాలనీ వెళ్లే మార్గాన్ని పరిశీలించి, డ్రైనేజీ ఏర్పాటు చేసి రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# టౌన్ ప్లానింగ్ అధికారిని సస్పెండ్ చేయాలి

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,



నెల్లూరు జిల్లా గూడూరు మున్సిపాలిటీ లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్లో అవినీతి అక్రమాలకు పాల్పడిన గూడూరు మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి కే ప్రకాష్ బాబును సస్పెండ్ చేయాలని ఆర్డీవో కార్యాలయం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఇందులో ప్రధానంగా ఈ లేఔట్ అనుమతి కోసం పొందుపరిచిన సర్వే నెంబర్లలో కొన్ని సర్వే నెంబర్లు కన్వర్షన్ జరగలేదని ఇతరుల భూమిని లేఔట్ లో చూపించి అక్రమంగా రోడ్డు ఉన్నట్లుగా ప్లాన్లో పొందుపరిచారని ప్లాట్ నెంబర్ ఏ 15 పి మరియు ఏ 16 ప్లాట్లలో కొంతవరకు వ్యవసాయ భూమి ఇతరులది కలిపి లేఔట్ ప్లాన్ రూపొందించారని ఆరోపించారు వెంటనే దీని మీద సమగ్రంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకొని అవినీతికి పాల్పడిన అధికారులను శిక్షించాలని చెప్పి కోరారు ప్రజలు మోసపోకుండా ఎన్ఎస్ఆర్ లేఔట్ ను నిషేధిత భూములు జాబితా 22 ఏ లో చేర్చాలని కోరారు ప్రస్తుతం టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ గా కే ప్రకాష్ బాబు ఉన్నందున విచారణ పారదర్శకంగా జరగాలంటే వెంటనే అతనిని గూడూరు నుంచి బదిలీ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు అనంతరం గూడూరు రెవెన్యూ ఆఫీసులో ఏవో ని కలిసి పి జి ఆర్ ఎస్ లో ఈ సమస్యపై అర్జీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గూడూరు సిపిఐ సీనియర్ నాయకులు సివిఆర్ కుమార్ గూడూరు నియోజక కార్యదర్శి శశి కుమార్ గూడూరు పట్టణ కన్వీనర్ సునీల్ , చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నారాయణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాసరావు చల్లా వెంకటేశ్వర్లు యువజన సంఘం నాయకులు వెంకటేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

బుధవారం 12 ఆగష్టు 2026

# చాలెంజ్ చేస్తున్నాం .. డీఎస్సీ మీద చర్చిద్దాం రండి

## - వైసీపీ నేతలకు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ సవాల్

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

మెగా డీఎస్సీ అంశంలో మా యువ నేత నారా లోకేష్ బాబు పై , కూటమి ప్రభుత్వంపై బురద చల్లుతున్న వైసీపీ నేతలకు వైసీపీ జిల్లా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి నేరుగా సవాల్ విసురుతున్న "చాలెంజ్ చేస్తున్నా..డి ఎస్సి మీద చర్చిద్దాం రండి అంటూ రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి, గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం గూడూరు టీడీపీ క్యాంపు కార్యాలయంలో టీడీపీ మండల అధ్యక్షులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ కుటుంబ సభ్యులతో రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి, గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మెగా డీఎస్సీ అంశంలో కూటమి ప్రభుత్వంపై బురదచల్లుతున్న వైసీపీ నేతలకు బుద్ధి చెప్పేలా ఆగస్టు 12 వ తేది బుధవారం ఉదయం 10 గంటలకు మెగా డీఎస్సీ లో ఉద్యోగాలు పొందిన వారికీ మద్దతుగా టీడీపీ ఆధ్వర్యంలో 5 వేల మంది తో భారీ ఎత్తున నిర సన ర్యాలీ చేపట్టి ఆర్డీవో కు వినతి పత్రంఅందజే స్తామని తెలిపారు. ఈ శాంతియుత ర్యాలీకి గూడూరు నియోజకవర్గం వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు భారీ ఎత్తున తరలి రావాలని ఎమ్మెల్యే



పిలుపునిచ్చారు. ఇటీవల కొత్తగా ఎన్నికైన వైసీపీ సమన్వయకర్త పరిచయ కార్యక్రమం పేరుతో వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రశాంతంగా ఉండే గూడూరులో వివాదాలకు తెరరేపారు. సియం చంద్రబాబు, మంత్రి లోకేష్ లు రాజీనామా చేయాలంటూ ఫ్లెక్సులు ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. మరో ఇలా జరిగితే టీడీపీ శ్రేణులు ఫ్లెక్సలను చింపిపడేయండి అంటూ ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు.విద్యాశాఖ మంత్రి లోకేశ్ పై తప్పుడు మాటలు మాట్లాడిన అసత్యపు ఆరోపణలు చేసిన వైసీపీ నాయుకులుకు సరైన గుణపాఠం చెబుతామని ఎమ్మెల్యే సవాల్ చేశారు."కాకాణి చాలెంజ్ చేస్తున్నా.. బహిరంగ చర్చకు రా.. డీఎస్సీ నిర్వహణపై అసత్య ప్రచారాలు చేస్తున్నారు. టైమ్, డేట్ నువ్వే ఫిక్స్ చెయ్.. సునీల్ ఒక్కడే వస్తాడు. డీఎస్సీ మీద చర్చిద్దాం అంటూ సవాల్ విసిరారు. రెండు లక్షల టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఘనచరిత్ర మాది. ఐదేళ్ల మీ పాలనలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. పారదర్శకం గా డీఎస్సీ నిర్వహిస్తే బురద జల్లుతారా? కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేస్తారా? దొంగ చానళ్లు పెట్టి తప్పుడు ప్రచారాలు చేయడం కాదు. రండి ..వచ్చి కూర్చో. డీఎస్సీపై చర్చించుకుందాం. ఓపెన్ ఆఫర్ ఇస్తున్నా" అని పాశం సునీల్ కుమార్ వ్యాఖ్యానించారు. "రిజర్వేషన్లను పక్కాగా అమలుచేస్తూ, అత్యంత పారదర్శకంగా 150 రోజుల్లో డీఎస్సీ నిర్వహిస్తే, ఏకంగా 150 కేసులు వేసి అడ్డుకోవాల ని చూశారు. ఆ కేసులన్నీ కోర్టులు కొట్టివేశాయి. విధ్వంసం, బూతులు మాట్లాడటం, బాబాయిని గొడ్డలితో లేపేయడం, తల్లిని, చెల్లిని ఇంట్లోంచి తరిమేయడం గొడ్డలి పార్టీ విధానం. జగన్‌కు 'క్రెడిట్ చోరీ డిజార్డర్' అనే మానసిక రుగ్మత ఉందన్నారు.

లైసెన్స్ ఉంటేనే టిప్పర్ లు నడపాలి : ఎమ్మెల్యే సాగరమాల రోడ్డు నిర్మాణం కు తోలే గ్రావెల్ టిప్పర్ డ్రైవర్ లకు తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్సు ఉండాలని ఆలా లేని పక్షంలో టిప్పర్ తోలకాలు ఆపేస్తామని ఆయా కంపెనీలకు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ హెచ్చరించారు. మాకు ప్రజలు భద్రత ముఖ్యం ఇటీవల టిప్పర్ వల్ల పలు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఈ ప్రమాదాల్లో చనిపోయినా కుటుంబాలకు ఎవ్వరు అండగా ఉంటారు. 10 లక్షలు ఇచ్చిన ప్రాణాలు తీసుకోని రాలేము. అందువలన కంపెనీలు గ్రావెల్ తోలకం చేసే కంపెనీ లు టిప్పర్ల డ్రైవర్ లకు లైసెన్సు లు ఉండాలని ఈ విషయం పై గూడూరు ఆర్డివో కు వినతి పత్రం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా టీడీపీ అధికార ప్రతినిధిశీలం కిరణ్ కుమార్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శులు నెలబల్లి భాస్కర్ రెడ్డి, బిల్లు చెంచు రామయ్య, టీడీపీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు రాజు, పులిమి శ్రీనివాసులు, విజయ్ శేఖర్ రెడ్డి, పలగాటి భాస్కర్ రెడ్డి, మాజీ టీడీపీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమరెడ్డి, షేక్ జలిల్ అహ్మద్, అబ్దుల్లా రహీమ్, గుండాల లీలావతి, శివ కుమార్,వాకా భాస్కర్ రెడ్డి, పల్లె మల్లు వెంకట కృష్ణా రెడ్డి, కొకర్ల మధు యాదవ్, దార సురేష్, యల్లసిరి శ్రీనివాసులు రెడ్డి,మర్రి పోలయ్య, గుండాల భారతి టీడీపీ నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోట ఎస్సీ గురుకుల పాఠశాల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

## - తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి డిమాండ్



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

తిరుపతి పార్లమెంటు పరిధి, నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గ పరిధిలోని కోటలోని డా. బి.ఆర్. అంబేద్కర్ ఎస్సీ గురుకుల పాఠశాల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి డిమాండ్ చేశారు. ఆ మేరకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రికి లేఖ రాశారు. గురుకుల పాఠశాల ప్రాంగణాన్ని ఐఐటీ-జేఈఈ, నీట్ కోచింగ్ అందించే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా మార్చాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్రంగా ఖండించారు. ఎస్సీ విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి కల్పిస్తూ ఎంతోకాలంగా సేవలందిస్తున్న గురుకుల పాఠశాలను ఉన్నట్టుండి మూసివేయడం వల్ల వందలాది మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఎంపీ ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇలాంటి కీలక నిర్ణయం తీసుకునే ముందు విద్యార్థులు, తల్లిదండ్రులతో చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ విద్యార్థులకు మెరుగైన విద్య అందించడంతో పాటు ఐఐటీ-జేఈఈ, నీట్ కోచింగ్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం స్వాగతించదగ్గ విషయమేనని, అయితే అందుకోసం ఇప్పటికే కొనసాగుతున్న ఎస్సీ గురుకుల పాఠశాలను మూసివేయడం సరైన విధానం కాదని ఎంపీ గురుమూర్తి స్పష్టం చేశారు.గురుకుల పాఠశాలను యథావిధిగా కొనసాగిస్తూ, అవసరమైతే అదే ప్రాంతంలో ప్రత్యేకంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఎస్సీ విద్యార్థుల విద్యకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని ఎంపీ మద్దిల గురుమూర్తి డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను, వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కోట ఎస్సీ గురుకుల పాఠశాలను కొనసాగించేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# జ్ఞాన జ్యోతి గ్రౌండ్ లెవెల్ శిక్షణా తరగతులు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

120 రోజుల జ్ఞాన జ్యోతి మూడో సంవత్సరం గ్రౌండ్ లెవెల్ ఫస్ట్ ఫేస్ శిక్షణ కార్యక్రమం 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు జరుగుతుంది. ఈ శిక్షణ కార్యక్రమం బాలికోన్నత పాఠశాల గూడూరు నందు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కాంచన , సిడిపిఓ మహబూబి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో ప్రారంభించారు. శిక్షణ కార్యక్రమంలో ఏ. ఏం.ఓ సుదీర్ బాబు మాట్లాడుతూ శిక్షణ ఉద్దేశము లక్ష్యాలు వివరించారు. మండల విద్యాశాఖ అధికారి 1 మాధవరావు పి.పి.వన్, పి. పి.టు పిల్లలకు పునాది దశ అని వీరిని భావితరాలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని వివరించారు. డి.ఆర్.పి లు సుజన, మురళి సింగ్, శివకుమార్ గార్లు అంగన్వాడీ కార్యకర్తలకు పిల్లల్లో అభివృద్ధి దశలు నవచేతన, ఆదర్శిలా ప్రాముఖ్యత గురించి శిక్షణ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో స్కూలు హెచ్ఎం గారు మాధవి లత, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# "కాకాణితో నేదురుమల్లి భేటీ"



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాకాణి గోవర్ధన్ రెడ్డి ని వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.పలు అంశాలపై చర్చించిన కాకాణి, నేదురుమల్లి: ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు.

- బూదూరు గురవయ్య పరిచయ కార్యక్రమానికి ఆహ్వానం: గూడూరు నియోజకవర్గం, చిలకూరు మండల కన్వీనర్ యద్దల మధుసూదన్ రెడ్డి , వేమారెడ్డి కుమారస్వామి రెడ్డి , కాకాణి గోవర్ధన్ రెడ్డి, నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డిలను కలిసి ,గూడూరు నియోజకవర్గానికి నూతనంగా నియమితులైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బూదూరు గురవయ్య పరిచయ కార్యక్రమాన్ని ఈ నెల 14వ తేదీన చిలకూరు మండలం మోమిడి గ్రామంలో నిర్వహించనున్నందున హాజరుకావాలని ,ఆహ్వానించారు. కాకాణి, నేదురుమల్లి మోమిడి గ్రామంలో నిర్వహించనున్న బూదూరు గురవయ్య పరిచయ కార్యక్రమానికి తాము తప్పక హాజరవుతామని ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి, నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డిలు తెలిపారు.


# వైసీపీ ధర్నాల వెనుక రాజకీయ కుట్ర.. జనసేన నాయకుడు మిథున్ శాలి సంచలన వ్యాఖ్యలు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నాయకులు నిర్వహిస్తున్న ధర్నాలపై జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకుడు మిథున్ శాలి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.రేణిగుంటలో మంగళవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. డీఎస్సీ అంశాన్ని రాజకీయంగా వాడుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం వైసీపీ నాయకులు చేస్తున్నారని ఆరోపించారు. డీఎస్సీ విషయంలో ప్రభుత్వం ఇప్పటికే స్పష్టమైన చర్యలు చేపడుతున్నప్పటికీ, వైసీపీ నాయకులు రాజకీయలబ్ధి కోసం ధర్నాలు,ఆందోళనలు చేస్తున్నారని మిథున్ శాలి విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా ఇప్పుడు ఆందోళనలకు దిగడం విడ్డూరంగా ఉందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని,డీఎస్సీ నియామక ప్రక్రియపై అభ్యర్థులకు ఎలాంటి అనుమానాలులేకుండా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థులు,నిరుద్యోగులను రెచ్చగొట్టే ప్రయత్నాలను మానుకోవాలని వైసీపీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేణిగుంట రామకృష్ణాపురం జాతరలో పాల్గొన్న బిజెపి నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట మండలం రామకృష్ణాపురం గ్రామం అంకాలమ్మ పరమేశ్వరి జాతర మహోత్సవానికి రేణిగుంట మండల బీజేపీ ఉపాధ్యక్షుడు. రాజా రాయల్. ఆహ్వానం మేరకు. అమ్మవారిని దర్శించుకున్న తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాస్. జిల్లా ప్రధాన కార్యదర్శి. మొదలియార్ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ బీడీ బాలాజీ . తిరుపతి జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు. కుర్ర కాలువ వేణు ముదిరాజ్ రేణిగుంట మండల అధ్యక్షుడు ప్రేమ్ రెడ్డి పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్, ఎం జి రెడ్డి, రేణిగుంట మండల ప్రధాన కార్యదర్శి సొంగ పురుషోత్తం జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు వేణుగోపాల్. పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్వాంటమ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై మాజీ యూజీసీ చైర్మన్ డా. వేదప్రకాశ్ మిశ్రా కీలక ప్రసంగం

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

ఆదిశంకర డీమ్డ్ టు బీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు రెండో రోజు మంగళవారం ఘనంగా కొనసాగింది. ముఖ్య అతిథిగా యూజీసీ మాజీ చైర్మన్ డా. వేదప్రకాశ్ మిశ్రా పాల్గొని క్వాంటమ్ టెక్నాలజీ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భవిష్యత్తుపై కీలక ప్రసంగం చేశారు.క్వాంటమ్ టెక్నాలజీ, భవిష్యత్ ప్రపంచాన్ని ప్రభావితం చేసే అత్యంత కీలక సాంకేతిక రంగాలని డా. వేదప్రకాశ్ మిశ్రా పేర్కొన్నారు. ఈ రెండు సాంకేతికతల సమన్వయం విద్య, పరిశోధన, ఆరోగ్యం, పరిశ్రమ, ఆర్థిక వ్యవస్థ తదితర రంగాల్లో విప్లవాత్మక మార్పులకు దారితీస్తుందని తెలిపారు. విద్యార్థులు, పరిశోధకులు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.రెండో రోజు అతిథి వక్త శ్రీ పీయూష్ ప్రసాద్ క్వాంటమ్ టెక్నాలజీతో పాటు సెమీకండక్టర్



టెక్నాలజీల ప్రాధాన్యతను వివరిస్తూ, భవిష్యత్ సాంకేతిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు, పరిశోధకులు ఈ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రోత్సహించారు. ఆధునిక పరిశ్రమలు, పరిశోధన మరియు సాంకేతిక ఆవిష్కరణల్లో క్వాంటమ్, సెమీకండక్టర్ టెక్నాలజీలు కీలక పాత్ర పోషించనున్నాయని ఆయన పేర్కొన్నారు.మొదటి రోజు కార్యక్రమానికి హాజరైన విశిష్ట అతిథులు డా. వంకి పెంచలయ్య, చాన్సలర్ శ్రీమతి అరవింద వంకి, ప్రో వైస్ ఛాన్సలర్ డా. ఎ. మోహన్ బాబు, ప్రొ. అసోకన్ వాసుదేవన్, డా. నిషు అయేడీ, అసోసియేట్ ప్రొఫెసర్ డా. మార్సెలిన్ యోవోగన్, ప్రొ. తారెక్ హషెమ్, శ్రీ సయ్యద్ తుఫైల్ అహ్మద్ తదితరులు సదస్సుకు తమ విశిష్ట సహకారం అందించారు.రెండో రోజు సదస్సులో డా. మార్సెలిన్ యోవోగన్, శ్రీమతి స్వాతీ క్రైన్యా తదితరులు ప్రసంగించారు. డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్, సస్టైనబిలిటీ, గ్రీన్ ఇన్నోవేషన్, డీప్ లెర్నింగ్, సప్లై చైన్ రెసిలియెన్స్ తదితర అంశాలపై పరిశోధనా పత్రాల ప్రదర్శనలు జరిగాయి.దేశ, విదేశాలకు చెందిన వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పరిశోధకులు, ప్రతినిధులు ప్రత్యక్షంగా మరియు ఆన్‌లైన్ ద్వారా సదస్సులో పాల్గొని తమ పరిశోధనా పత్రాలను సమర్పించారు. ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి వచ్చిన విద్యావేత్తలు, పరిశోధకులతో జ్ఞాన మార్పిడి, పరిశోధనా సహకారం, అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ఈ సదస్సు వేదికగా నిలిచింది.సదస్సులో డా. అనుజ్ కుమార్ కీలకంగా వ్యవహరిస్తూ కార్యక్రమాల నిర్వహణలో భాగస్వాములయ్యారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎం. రాజయ్య, స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ డీన్ డా. కె. ధనుమ్‌జయ, డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ రామయ్య, వివిధ విభాగాల అధిపతులు (నశీణం), అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ సదస్సు ద్వారా ఆధునిక సాంకేతిక రంగాలపై అవగాహన పెంపొందించడంతో పాటు, విద్యార్థులు మరియు పరిశోధకులకు క్వాంటమ్, ఏఐ సెమీకండక్టర్ మరియు ఇతర అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో పరిశోధనకు కొత్త దిశలు లభించాయని నిర్వాహకులు తెలిపారు.

# హీలియోస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన దండి నరేంద్ర

## - వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై సమీక్ష -కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన దండి నరేంద్ర

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్

శ్రీ కాళహస్తి మండలం, వాగవేడు హరిజనవాడకు చెందిన అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు శ్రీకాళహస్తి జనసేన నాయకులు ధన సమాచారం మేరకు తిరుపతి కరకంబాడిలోని హెలియోస్ ఆసుపత్రిని జనసేన పార్టీ నాయకులు దండి నరేంద్ర సందర్శించారు. ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి బాధితుల ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్యం, తదుపరి చికిత్సపై వివరాలు తెలుసుకున్నారు.

1). యుగంధర్ (34):
వైరల్ ఫీవర్, రక్తంలో ఇన్ఫెక్షన్, మల్టీ ఆర్గన్ డిస్‌ఫంక్షన్‌తో ×జఖలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం స్పృహలో ఉండి చికిత్సకు స్పందిస్తున్నారు. వైద్యుల నిరంతర పర్యవేక్షణలో ఉన్నారు. ఆరోగ్య పరిస్థితి మెరుగుపడితే మరో 1--2 రోజుల్లో సాధారణ వార్డుకు తరలించే అవకాశం ఉంది.



2).రామ సుబ్బమ్మ (43):
బ్రెయిన్ స్ట్రోక్‌తో ×జఖలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం అపస్మారక స్థితిలో ఉన్న ఆమెకు వైద్యుల పర్యవేక్షణలో శస్త్రచికిత్స నిర్వహించారు. చికిత్సకు స్పందన, ఆరోగ్య పరిస్థితిపై తదుపరి 2--3 రోజులు కీలకంగా ఉండనున్నాయి.

3).చిట్టిబాబు (38):
ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇటీవల డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం సాధారణ వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి వచ్చారు.

వైద్యుల బృందంతో ఆరోగ్య పరిస్థితిపై సమీక్ష:

డా. కెన్నెట్, డైరెక్టర్ ఒ ఎమర్జెన్సీ/క్రిటికల్ కేర్ కన్సల్టెంట్ , డా. సుమంత్ కుమార్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్, డా. హరీశ్ ఎమర్జెన్సీ ఒ క్రిటికల్ కేర్ కన్సల్టెంట్ తదితర వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలను తెలుసుకున్నారు.

ప్రస్తుతం యుగంధర్, రామసుబ్బమ్మలకు నాణ్యమైన వైద్యం అందుతోందని, రాబోయే 2--3 రోజులు ఐసీయూ లో వైద్యుల నిరంతర పర్యవేక్షణ అవసరమని వైద్యులు తెలిపారు. వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి ఐసీయూ లోనే కొనసాగించాలా లేదా సాధారణ వార్డుకు తరలించాలా అనే నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు.

బాధితుల కుటుంబ సభ్యులు, బంధువులు, జనసైనికులతో మాట్లాడి అధైర్యపడవద్దని, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో నాణ్యమైన చికిత్స అందుతున్నందున త్వరలోనే పరిస్థితులు మెరుగుపడతాయని భరోసా ఇచ్చారు. బాధితులు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు దండి నరేంద్ర తెలిపారు. "ప్రజల ఆరోగ్యం, ఆపదలో ఉన్న వారి సంక్షేమం జనసేనకు అత్యంత ప్రాధాన్యత. అవసరమైన వేళ ప్రజలకు అండగా నిలవడం, సాధ్యమైన ప్రతి సహాయం అందించడం జనసేన బాధ్యత అని జనసేన నాయకులు దండి నరేంద్ర పునరుద్ఘాటించారు." ఈ పరామర్శ కార్యక్రమంలో నా సందర్శనకు సహకరించిన డా. మల్లికార్జున్ (మెడికల్ కోఆర్డినేటర్), దేవేంద్ర (ఫ్లోర్ మేనేజర్) తదితర సిబ్బందికి నా కృతజ్ఞతలు. జనసేన నాయకులు ధన, శ్రీనివాసులు, వెంకట రమణ, సుధీర్, దివాకర్, ఇర్ఫాన్, బాధితుల కుటుంబ సభ్యులు, వాగవేడు గ్రామస్తులు, జనసైనికులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ సూపర్ హిట్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం : క్లస్టర్ ఇన్‌చార్జ్ డి.పుష్పనాథన్



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం అభినందనీయమని క్లస్టర్ ఇన్‌చార్జ్ డి. పుష్పనాథన్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా,సామాజికంగా మరింత సాధికారత సాధించేందుకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రోజువారీ ప్రయాణాలు, ఉద్యోగాలు,విద్య,వైద్యం తదితర అవసరాల కోసం బస్సుల్లో ప్రయాణించే మహిళలకు ఈ పథకం ఆర్థిక భారాన్ని తగ్గిస్తోందన్నారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని డి. పుష్పనాథన్ పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా కుటుంబాలపై ప్రయాణ ఖర్చుల భారం తగ్గడంతో పాటు మహిళలకు స్వేచ్ఛగా ప్రయాణించే అవకాశం కలుగుతోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కుటుంబ సభ్యులు సాగర్,నవాబ్, అంబి,మేరీ, జగదీష్,గౌస్, ఏలుమలై, దినేష్ సుధా,కన్నా రెడ్డి,రవి,సుమన్,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లాలో కోళ్ల లారీ బోల్తా.. కోళ్ల కోసం ఎగబడ్డ జనం!



ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం భాకరాపేట ఘాట్‌రోడ్డులో కోళ్ల లోడ్‌తో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. భాకరాపేట నుంచి తిరుపతి వైపు వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. లారీ బోల్తా పడటంతో అందులోని కోళ్లు రోడ్డుపై, పక్కనే ఉన్న ప్రాంతంలో చెల్లాచెదురుగా పడిపోయాయి.విషయం తెలుసుకున్న స్థానికులు, అటుగా వెళ్తున్న వాహనదారులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. రోడ్డుపై పడిపోయిన కోళ్లను పట్టుకుని బస్తాల్లో నింపుకొని తీసుకెళ్లారు.

# సిరామిక్ యూత్ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం

## ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా వెల్లడి

## రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

సిరామిక్ యూత్ సేవలు స్ఫూర్తిదాయకమని ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షేక్ షరీనా అన్నారు. మంగళవారం శ్రీ ప్రసన్న అభయాంజనేయ దేవస్థానం సిరామిక్ యూత్ ఆధ్వర్యంలో గూడూరు ఏరియా ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు, జ్యూస్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షరీనా మాట్లాడుతూ శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానం సిరామిక్ యూత్ ట్రస్ట్ ఏడేళ్ల నుండి ప్రతి మంగళ, శనివారాలలో రోగులగు పండ్లు, రొట్టెలు పంపిణీ చేయడం గొప్పవిషయమన్నారు. ఆస్పత్రికి వచ్చే నిరుపేదలకు ఉన్నంతలో ఆదుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. సిరామిక్ యూత్ ట్రస్ట్ కార్యదర్శి మేరీగ శ్రీనివాసులు ఈ ఈ కార్యక్రమానికి దాతగా వ్యవహరించడం పట్ల అభినందించారు. అనంతరం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా చేతుల మీదుగా రోగులకు రొట్టెలు, పండ్లు, బిస్కెట్స్, జ్యూస్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిరామిక్ యూత్ ట్రస్ట్ సభ్యులు మేరీగ శ్రీనివాసులు, అంబటి బాలాజీ రాజు, పోకల అనిల్ కుమార్, మహీధర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, హనుమంతరావు, వాసు, పవన్, కుమార్, నారాయణ శాంతి, తనూజ, నివాస్ కృష్ణ, సునీత, సంతోష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల స్థావరంపై పోలీసుల దాడి



ప్రజా భూమి ప్రతినిధి బంగారు పాళ్యం,

బంగారుపాలెం మండలం కు చెందిన వేపనపల్లి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్నపేకాట స్థావరంపై సీఐ కత్తి శ్రీనివాసులు వారి యొక్క పోలీసు సిబ్బంది దాడి చేసి పేకాట ఆడుతున్న వారి నీ పట్టుకొని వారి వద్ద నుండి సోదాలు చేసి రొక్కముగా రూ.25,000 వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో 6 మంది పేకాట రాయుళ్లు పట్టుబడినారు రెడ్డప్ప, విశ్వనాథ్, నరేష్, పలని త్యాగరాజు, సుబ్బయ్య లు ను అరెస్ట్ చేసి, వారిపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపట్టారు. గ్రామాల్లో జూదం, ఇతర అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సర్కిల్ ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు మరియు ఎస్ ఐ టి ఎస్ ప్రసాద్ పోలీసులు మోహన్ రెడ్డప్ప పోలీస్ సిబ్బంది హెచ్చరించినారు.

# ర్యాలీ విజయవంతం కావడంతో బీటెక్ రవి మతి భ్రమించి మాట్లాడుతున్నారు

## కాలేజ్ యాజమాన్యాలను బెదిరిస్తున్నది మీరే... వైసీపీపై కేసులు పెట్టమంటున్న నీచ రాజకీయం

## ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం రోడ్డెక్కిన విద్యార్థులపై దుష్ట రాజకీయం - వైసీపీ ఆగ్రహం

## ఇసుక, మైనింగ్ మాఫియాతో భ్రష్టు పట్టిస్తున్నది నీ అసమర్థతే - బీటెక్ రవికి వైసీపీ కౌంటర్

ప్రజాభూమి,పులివెందుల

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిన్న జరిగిన నిరసన ర్యాలీ విజయవంతం కావడంతో టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి మతి భ్రమించి మాట్లాడుతున్నారని వైసీపీ నాయకులు ధ్వజమెత్తారు. నిన్నటి ర్యాలీలో దాదాపు 8000 మంది ప్రజలు పాల్గొన్నారని, అందులో విద్యార్థులు కేవలం 200 మంది మాత్రమేఉన్నారని స్పష్టం చేశారు. వారు కూడా శాంతియుతంగా సంఘీభావం తెలిపి తిరిగి వెళ్లిపోయారని తెలిపారు. కాలేజీ యాజమాన్యాలతో బెదిరింపు ధోరణిలో మాట్లాడుతూ, వయసుకు కూడా గౌరవం ఇవ్వకుండా మేము చెప్పినట్లు వైసీపీ వాళ్లపై కేసులు పెట్టాలి. లేకపోతే మీ కాలేజీలు మూసుకోవాల్సి వస్తుంది అని భయపెట్టడం నీ నీచ రాజకీయాలకు పరాకాష్ట అని మండిపడ్డారు. ఏ కాలేజీ యాజమాన్యాన్ని కూడా వైసీపీ



నాయకులు బెదిరించిన దాఖలాలు లేవని, యాజమాన్యాలను బెదిరిస్తున్నది నువ్వేనని ఆరోపించారు. ఆర్థిక పరిస్థితి బాగోలేక ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిల కోసం పేద విద్యార్థులు రోడ్డెక్కితే వారిపై దుష్ట రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఫీజు బకాయిల వల్ల సర్టిఫికెట్లు రాక వేలాది మంది విద్యార్థులు సతమతమవుతున్నారని, అలాంటి వారు శాంతియుతంగా సంఘీభావం తెలిపే స్వేచ్ఛ కూడా లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తొక్కిసలాట జరుగుతుందనే భయంతో ఆర్డీవోకు ఎంపీ కార్యాలయం నుండి పలుమార్లు ఫోన్ చేసి, స్వచ్ఛందంగా జనం వస్తున్నారని, ఒకసారి బయటకు వచ్చి వినతిపత్రం తీసుకుంటే సమస్య ఉండదని చెప్పామన్నారు. అప్పటికీ ప్రభుత్వం లాఠీచార్జ్ చేయించడం దారుణమన్నారు. మీలాగా ఇసుక మాఫియా చేయడం వల్ల ఏర్పడిన నీటి గుంతల్లో మునిగి ముక్కుపచ్చలారని విద్యార్థులు చనిపోతే దానికి మీపై కేసు పెట్టాలన్నారు. శాంతియుత నిరసన తెలిపిన వారిని ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. అసమర్థత అని మాట్లాడుతున్నావు కానీ, నీ పాలనలో ఇసుక అక్రమ రవాణా, మైనింగ్ మాఫియా, పేకాటలతో పులివెందులను భ్రష్టు పట్టించావని ఆరోపించారు. కాలేజీ యాజమాన్యాలకు మనవి చేస్తున్నాం. ఎవ్వరికీ భయపడాల్సిన అవసరం లేదు. వైసీపీ, జగన్ మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి మీకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలకు జగన్ ముఖ్యమంత్రి అవ్వగానే న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ చిన్నప్ప,మాజీ వైస్ చైర్మన్ హాఫీజ్, సర్వోత్తమ్ రెడ్డి వేముల మండల కన్వీనర్ సాంబశివారెడ్డి పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, దేరంగుల చంద్రమౌళి,రవీంద్రనాథ్ రెడ్డి,రిషికేశవరెడ్డి,పద్మనాభరెడ్డి, శ్రీనాథ్ రెడ్డి,గంగరాజు, దాసరి చంద్రమౌళి లు పాల్గొన్నారు

# అంగన్‌వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి 2.0, 3.0 శిక్షణ

ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి 2.0, 3.0 -- 120 రోజుల సర్టిఫికెట్ కార్యక్రమంలో భాగంగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎగువపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమం ఎంఈఓ నాగరత్న, ఐసీడీఎస్ కడప అర్బన్ ప్రాజెక్ట్ సీడీపీఓ ఎం. సుగుణ (ఎఫ్ఏసీ)



ఆధ్వర్యంలో జరిగింది. శిక్షణలో భాగంగా ఆధారశిల, నవచేతన, టీ.ఎల్.ఎం., ఆర్.ఎల్.ఎం., మదర్ ఇంటర్వెన్షన్ కార్డులు, ఆంగ్ల మాధ్యమ పరిచయం, సమ్మిళిత విద్య, లింగ భావన, ఆహారం--పోషణ, చిన్నారుల సంరక్షణ తదితర అంశాలపై అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత, రాజంపేట ఎస్‌జీటీ బి. పురుషోత్తం, కొత్తపల్లె ఎస్‌జీటీ పి. ఇలియాస్, వెంకటాయపల్లె ఎస్‌జీటీ సంజీవ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆర్. శ్రీ విద్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాస మహోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

## - భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు - ఆలయ సహాయ కమిషనర్ విశ్వనాథ్, ఆలయ చైర్మన్ వెంకటస్వామి

ప్రజాభూమి, చక్రాయపేట

గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఈ నెల 13 నుంచి సెప్టెంబర్ 11 వరకు శ్రావణమాస మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ సి. విశ్వనాథ్, ఆలయ పాలకమండలి చైర్మన్ కల్లూరు వెంకటస్వామి లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. స్వామివారి ఉచిత దర్శనంతోపాటు రూ.50తో ప్రత్యేక దర్శనం, రూ.100తో శీఘ్ర దర్శనం కల్పించనున్నారు. తీర్థప్రసాదాలు, క్యూలైన్లలో మంచినీటి సౌకర్యం, పాపాగ్ని నదిలో స్నాన ఘట్టాలు, మహిళలు వస్త్రాలు మార్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు, చిన్నారులకు ఉచితంగా పాలు అందించే సదుపాయం కల్పించారు.



లడ్డూ ప్రసాదం కౌంటర్లు, వైద్య శిబిరం, సూచిక బోర్డులు, చలువ పందిళ్లు, జర్మన్ షెడ్లు, విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజస్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దేవస్థానం తరఫున, భక్తుల సహకారంతో ఉచిత అన్నదానం ఏర్పాటు చేయనున్నారు. రాత్రివేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి స్వామివారి దర్శనానికి రావాలని, దేవస్థాన ఆవరణలోకి సెల్‌ఫోన్లను అనుమతించబోమని తెలిపారు. భక్తులు నిబంధనలు పాటించి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు కే. రామచంద్రా రెడ్డి, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రూ.9 లక్షలకు నిత్య పూజేశ్వరుని తలనీలాల వేలం

## - 13 మంది పోటీ.. ఉత్కంఠగా సాగిన వేలంపాట

ప్రజాభూమి, సిద్ధవటం: లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజయ్యస్వామి ఆలయానికి సంబంధించిన ఏడాది తలనీలాల వేలంపాట మంగళవారం పోటాపోటీగా సాగింది. సిద్ధవటం మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత రంగనాథస్వామి ఆలయ



ప్రాంగణంలో ఎండోమెంట్ అధికారులు వేలంపాట నిర్వహించారు. తలనీలాల వేలంపాటలో పాల్గొనేందుకు 13 మంది రూ.లక్ష చొప్పున డిపాజిట్ చెల్లించి పోటీలో పాల్గొన్నారు. చివరకు చాపాడు మండలం పల్లవోలు గ్రామానికి చెందిన జి.రామకృష్ణ రూ.9 లక్షలకు వేలంపాటను దక్కించుకున్నారు. ఆలయ ఈవో సురేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఏడాది పాటు నిత్య పూజేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తులు మొక్కుబడిగా సమర్పించే తలనీలాల వేలంపాటను అత్యధిక మొత్తానికి రామకృష్ణ దక్కించుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్, పాలకవర్గ సభ్యుడు శివారెడ్డి, ఇన్‌స్పెక్టర్ జనార్ధన్, ఆలయ సిబ్బంది చంద్ర, ఏఎస్ఐ సుబ్బరామచంద్ర, మాజీ సర్పంచ్ ఓబులయ్య, స్థానిక పోలీసులు, వంతాటిపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతం నుంచి అంతర్జాతీయ సేవలు -తక్కువ ధరలో ఉత్తమ సేవలు

## -పోస్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి -తపాలా శాఖ సూపరింటెండెంట్ నాగూరు రెడ్డి భాష

ప్రజాభూమి, హిందూపురం టౌన్

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం అంతర్జాతీయ స్థాయి తపాలా సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తపాలా శాఖ సూపరింటెండెంట్ నాగూరు రెడ్డి భాష తెలిపారు. తక్కువ ధరలో ఉత్తమమైన, నమ్మకమైన సేవలను తపాలా శాఖ అందిస్తోందని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మంగళవారం హిందూపురం తపాలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తపాలా శాఖ ద్వారా అందుతున్న వివిధ సేవలు, వాటి ప్రత్యేకతలను ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు తపాలా సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా శాఖ పనిచేస్తోందన్నారు. ఉత్తరాలు, పత్రాలు, పార్సిళ్ల పంపిణీతో పాటు స్పీడ్ పోస్టు, అంతర్జాతీయ మెయిల్ సేవలు వంటి అనేక సౌకర్యాలను ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమైన పత్రాలు, వస్తువులను వేగంగా, సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు స్పీడ్ పోస్టు సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని చెప్పారు. పంపిన వస్తువుల వివరాలను ట్రాక్ చేసుకునే సదుపాయం కూడా అందుబాటులో ఉందన్నారు. దేశంలోని ఏ ప్రాంతానికైనా పార్సిళ్లను సరసమైన ధరలకు పంపించుకునే అవకాశం తపాలా శాఖ కల్పిస్తోందని తెలిపారు. ముఖ్యంగా చిన్న వ్యాపారులు, ఆన్‌లైన్ వ్యాపారులు, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పార్సిల్ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రైవేట్ కొరియర్ సంస్థలతో పోలిస్తే తక్కువ ధరల్లోనే విశ్వసనీయమైన సేవలను అందించడం తపాలా శాఖ ప్రత్యేకత అని తెలిపారు. విదేశాల్లో ఉన్న కుటుంబ సభ్యులు, బంధువులకు పత్రాలు, వస్తువులు పంపించుకునేందుకు అంతర్జాతీయ తపాలా సేవలు అందుబాటులో ఉన్నాయని



నాగూరు రెడ్డి భాష వివరించారు. ఎక్స్‌ప్రెస్ మెయిల్ సర్వీస్ (ఈఎంఎస్) వంటి సేవల ద్వారా అంతర్జాతీయ స్థాయిలో వేగవంతమైన డెలివరీ సదుపాయం పొందవచ్చన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి కూడా విదేశాలకు తపాలా వస్తువులను పంపించుకునే అవకాశం ఉండటంతో ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హిందూపురం తపాలా డివిజన్ పరిధిలో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సేవలు అందించేందుకు పెద్ద సంఖ్యలో బ్రాంచ్ పోస్టాఫీసులు పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రజలు తమ సమీపంలోని పోస్టాఫీసులను సంప్రదించి అందుబాటులో ఉన్న సేవలు, ఛార్జీల వివరాలను తెలుసుకోవచ్చన్నారు. తపాలా సేవలను కేవలం ఉత్తరాల పంపిణీకి మాత్రమే పరిమితం కాకుండా ప్రజల రోజువారీ అవసరాలకు అనుగుణంగా విస్తరిస్తున్నామని చెప్పారు. తక్కువ ధరలో వేగవంతమైన, నమ్మకమైన సేవలను అందించడం తపాలా శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తపాలా శాఖపై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా సేవలను మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు తమ అవసరాలకు అనుగుణంగా స్పీడ్ పోస్టు, పార్సిల్, అంతర్జాతీయ మెయిల్ తదితర సేవలను సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ సూపరింటెండెంట్ నాగూరు రెడ్డి భాష కోరారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

## - మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు రూ.20 వేల అందజేత

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని ఇమామ్‌నగర్‌లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా నష్టపోయిన వెంకట సుబ్బమ్మ కుటుంబానికి మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు మంగళవారం రూ.20 వేల ఆర్థిక సాయం



అందజేశారు. రెండు రోజుల క్రితం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఇంట్లో మంటలు చెలరేగడంతో ఇంట్లోని వస్తువులు, వంట సామగ్రి, నిత్యావసర సరుకులు, తదితర సామాగ్రి పూర్తి స్థాయిలో దగ్ధమయ్యాయి. దీంతో కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. విషయం తెలుసుకున్న శ్రీనివాసులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు కసిరెడ్డి ఆది, పుల్లయ్యతోట నాగేష్, బ్రహ్మానంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ పై వైసీపీ రాజకీయ కుట్రను ప్రజలు గమనించాలి

## -బీజేపీ పులివెందుల మండల అధ్యక్షులు నవీన్

ప్రజాభూమి,పులివెందుల

డీఎస్సీ అంశంపై వైఎస్సార్‌సీపీ నిర్వహిస్తున్న ధర్నా ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ కార్యక్రమంగా మారకూడదని బీజేపీ పులివెందుల మండల అధ్యక్షులు నవీన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగ అభ్యర్థుల భవిష్యత్తుకు సంబంధించిన డీఎస్సీ వంటి కీలక అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగ యువత సమస్యలపై వైఎస్సార్‌సీపీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కేవలం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధర్నాలు



చేయడం కాకుండా, గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగ నియామకాలు, డీస్సీ విషయంలో తీసుకున్న నిర్ణయాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని నవీన్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ కాలంలో నిరుద్యోగ యువత ఎదుర్కొన్న సమస్యలకు వైఎస్సార్‌సీపీ కూడా సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువత, విద్యార్థులకున్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. డీఎస్సీ నియామక ప్రక్రియలో పారదర్శకత, మెరిట్‌కు ప్రాధాన్యత ఇస్తూ అర్హత కలిగిన అభ్యర్థులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన తెలిపారు. డీఎస్సీ వంటి అంశాలను రాజకీయాలకు అతీతంగా చూడాలని, నిరుద్యోగ అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అన్ని రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

# రోడ్ భద్రతపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన ట్రాఫిక్ సీఐ ప్రసాదరావు

## ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు

## - డ్రైవర్లకు హెచ్చరిక

ప్రజాభూమి,పులివెందుల

కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలతో పులివెందుల డీఎస్పీ మురళి సూచనల మేరకు పులివెందుల ట్రాఫిక్ సీఐ జి.ప్రసాదరావు ఆటో డ్రైవర్లు, యజమానులకు రోడ్ భద్రతపై అవగాహన



కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతి వాహన చోదకుడు తప్పనిసరిగా ఆర్సి, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్, పొల్యూషన్ సర్టిఫికేట్ వంటి అన్ని వాహన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగంగా వెళ్లడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి వాటికి పూర్తిగా దూరంగా ఉండాలన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, ముఖ్యంగా ముందు సీట్లో విద్యార్థులు, ప్రయాణికులను కూర్చోబెట్టవద్దని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, వాహనాలను రాంగ్ పార్కింగ్ చేయవద్దని, రాంగ్ రూట్‌లో లేదా వన్‌వేలోకి ప్రవేశించవద్దని తెలిపారు. మైనర్లతో వాహనాలు నడిపించవద్దని, ఇన్సూరెన్స్ ప్రాముఖ్యతను కూడా వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ గంగాధర రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల భూసమస్యల పరిష్కారమే లక్ష్యం.. రీసర్వేతో సమస్యలకు చెక్

## రీసర్వేతో భూ హద్దుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి - బీటెక్ రవి

ప్రజాభూమి,పులివెందుల

రైతుల భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా పులివెందుల ఆర్డీవో కార్యాలయం లో రెవెన్యూ క్లినిక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీటెక్ రవి పాల్గొని, కనంపల్లె,



ఎర్రిపల్లె గ్రామాల రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు రైతుల సమస్యలను పరిశీలించి ఎా, దీ, జ కేటగిరీలుగాలి విభజించారు. భూముల హద్దులు, రికార్డులు, హక్కుల సమస్యలను రీసర్వే ప్రక్రియలో పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే భూములు లేని అర్హులైన నిరుపేదలకు లిఅసైన్‌మెంట్ కమిటీ ద్వారా భూములు కేటాయిస్తామని వెల్లడించారు. రైతుల సమస్యలను స్వయంగా తెలుసుకున్న బీటెక్ రవి, రీసర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి అర్హులైన ప్రతి రైతుకు న్యాయంజరిగేలా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో, తహశీల్దార్, రెవిన్యూ అధికారులు, సర్వేయర్లు, వీఆర్వోలు లు, వీఆర్ఏలు లు, రైతులు పాల్గొన్నారు.

# అమరావతి ఛాంపియన్‌షిప్‌లో ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రతిభ - రాష్ట్ర స్థాయి పోటీలకు 24 మంది ఎంపిక

ప్రజాభూమి, వేంపల్లె

అమరావతి ఛాంపియన్‌షిప్ - - 2026 జిల్లా స్థాయి యోగా పోటీల్లో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ ఆర్కే వ్యాలీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, వైఎస్సార్ కడప జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 10, 11 తేదీల్లో



నిర్వహించిన పోటీల్లో భాగంగా మంగళవారం యోగా పోటీలు డా. వైఎస్సార్ స్పోర్ట్స్ స్కూల్, డీఎస్ఏ కడప వేదికల్లో జరిగాయి. ఇటీవల పులివెందుల నియోజకవర్గ స్థాయిలో జరిగిన అమరావతి యోగా ఛాంపియన్‌షిప్‌లో ట్రిపుల్ ఐటీ ఆర్‌కే వ్యాలీ తరఫున 39 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 24 మంది ప్రథమ స్థానాలు సాధించి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. జిల్లా స్థాయిలోనూ ప్రతిభ కనబరిచిన 24 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల నిరంతర సాధన, క్రమశిక్షణ, యోగా పట్ల అంకితభావంతోనే ఈ విజయం సాధ్యమైందని ట్రిపుల్ ఐటీ ఆర్‌కే వ్యాలీ డైరెక్టర్ విజయ్ ప్రకాష్ తెలిపారు. విద్యార్థులకు శిక్షణ, మార్గదర్శకత్వం అందించిన యోగా ట్రైనర్లు అశోక్, శ్రీదేవి, భారతి కృషిని ఆయన అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విద్యార్థులు ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ఏవో రవి కుమార్, డీన్ డి. రమేష్, ఎఫ్‌వో జి. రమేష్, డీఎస్‌డబ్ల్యూ వెంకటేష్ అభినందించారు.

# మీ భూమి - మీ హక్కు...మీ భూమికి మీ పేరు - "ప్రతి భూమికి సరిహద్దులు" "ప్రతి భూమికి రికార్డులు"



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రాపురం

మీ భూమి...మీ హక్కు మీ భూమికి నీ పేరు... ప్రతి భూమికి సరిహద్దులు, రికార్డులు కల్పించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ రీ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహశీల్దార్ యు మధుసూదన్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని నెత్త కుప్పం గ్రామంలో భూ రీ సర్వేపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .సాంకేతికవి మరియు ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా, రికార్డులను ఆధునీకరిస్తూ మెరుగైన నాణ్యతతో రీసర్వే చేపడుతామన్నారు. మండల డిప్యూటీ సర్వేయర్ తరుణ్ మాట్లాడుతూ గ్రామాల్లోని భూయజమానులకు సర్వే జరుగు తేదీ, సమయమును ముందుగానే వ్యక్తిగత నోటీసు ద్వారానే కాకుండా,, ఫోన్ కాల్స్ ద్వారా లేదా వాట్సప్ సందేశం ద్వారా కూడా తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రతీ గ్రామమును 200 నుండి 250 ఎకరాలకు ఒక బ్లాక్గా విభజించి, గ్రామ సర్వే, రెవెన్యూ బృందముచే ప్రతీభూ కమతమును సర్వే చేస్తామన్నారు. రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ అమృత మాట్లాడుతూ సర్వే రికార్డుల్లోని తేడాలను, రెవెన్యూ రికార్డుల్లోని తేడాలను గ్రామ సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి మరియు రీసర్వే డిప్యూటీతహశీల్దార్ చూసి అక్కడికక్కడే సవరణలకు సిఫార్సు చేస్తామన్నారు.. రీసర్వేలో వచ్చే సందేహాల నివృత్తి కొరకు రీ సర్వే హెల్ప్ లైన్ నెంబర్ 814347922 ను సంప్రదించన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ విఆర్ఓ ప్రదీప్ నాయుడు రైతులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్

బుధవారం, ఆగష్టు 12, 2026






## తల్లి ఆరోగ్యంగా ఉంటేనే - జన్మించే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారు

**కలుషితం లేని నీటిని త్రాగాలి**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

స్థానిక గూడూరు ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందుCHS, శ్రీ సత్య సాయి సేవా సమితి మచిలీపట్నం వారు,ప్రతి నెల నిర్వహించే," ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ " పథకము ద్వారా నిర్వహించు కార్యక్రమంలో పాల్గొనే గర్భిణీ స్త్రీలకు, నారాయణ సేవ" అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి కన్వీనర్, పోతుకుచి ఆంజనేయ కుమార్ మాట్లాడుతూ, తల్లి ఆరోగ్యంగా ఉంటే, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, పండంటి బిడ్డకు జన్మనివ్వాలని, గర్భిణీ స్త్రీలు సమయానికి తినడము, వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలియజేసేరి. , వేసవి కాలం ఎండలు మరియు వానలు కురిసే సమయం కాబట్టి గర్భిణీ స్త్రీలు చాలా జాగ్రత్తగా ఉండా లని, తరచుగా మంచినీరు కొబ్బరినీరు బార్లీ లాంటి ద్రవపదార్థాలు ఎక్కువ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళా వైద్యురాలు, డాక్టర్ అరుణ కాత్యాయని, గర్భిణీ స్త్రీలకు పులు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో, మెడికల్ ఆఫీసర్, డా. నరేంద్ర, లతోపాటు, స్టాఫ్ నర్స్, విక్టోరియా, సంస్థ ప్రతినిధులు, వై రాజామోహన్ కొట్టే నాగమణి, S.నాగమణి, వెంకటలక్ష్మి, లతోపాటు, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. గర్భిణీ స్త్రీలతో పాటు, వారి సహాయకులకు కూడా, నారాయణ సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి కన్వీనర్, పోతుకూచి ఆంజనేయ కుమార్, వైద్య నిపుణురాలు, డాక్టర్ అరుణ కాత్యాయని, సంయుక్తంగా, శ్రావణమాసంలో , సామూహిక సీమంత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేస్తూ, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు, మీ మీ ఏరియాలో ఉన్న, గర్భిణీ స్త్రీలను ఐదో నెల ఏడో నెల 9వ నెల వారిని గుర్తించి, ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా చేయవలసిందిగా తెలియజేశారు.


## జిల్లా కలెక్టర్‌కు ఎస్పీ కు హిందూ సమైక్యతా వేదిక ఆధ్వర్యంలో అఖిలపక్ష ప్రతినిధుల వినతి



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

రానున్న గణేష్ ఉత్సవాలను భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజా వుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ హిందూ సమైక్యతా వేదిక ఆధ్వర్యంలో అన్ని రాజ కీయ పార్టీల ప్రతినిధులు, వివిధ హిందూ సంస్థల ప్రతినిధులతో కూడిన ప్రతినిధి బృందం కృష్ణాజిల్లా జిల్లా కలెక్టర్‌ను, జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం సమర్పించింది.గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు పొందే ప్రక్రియ ప్రస్తుతం నిర్వాహకులకు ఇబ్బందికరంగా మారుతున్నందున, సింగిల్ విండో అనుమతి విధానాన్ని మరింత బలోపేతం చేయా లని ప్రతినిధి బృందం కోరింది.ప్రతి మండల స్థాయిలో కాల్ సెంటర్ లేదా ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసి, గణేష్ ఉత్సవాల నిర్వాహకులకు అవసరమైన మార్గదర్శకాలు, అనుమతుల ప్రక్రియ, సంబంధిత శాఖల సమన్వయాన్ని ఒకే వేదిక ద్వారా అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల నిర్వా హకులు వివిధ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అనుమతులు సులభంగా పొం దే అవకాశం ఉంటుందని తెలిపారు.అలాగే గణేష్ మండపాల వద్ద భక్తుల కోసం తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, విద్యుత్ తదితర కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.ఉత్సవాల సమయంలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని కూడా ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్‌ను కోరింది. గణేష్ ఉత్సవాలు ప్రజల భాగస్వామ్యంతో జరిగే ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలని, ప్రభుత్వం కూడా భక్తులకు అనుకూలమైన వాతావరణం కల్పించే దిశగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలతో పాటు వివిధ హిందూ సంస్థలు సమన్వయంతో కలిసి గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో, సక్రమంగా నిర్వహించేందుకు కృషి చేస్తాయని ప్రతినిధి బృందం తెలిపింది.ఈ కార్యక్రమంలో కూనపురెడ్డి శ్రీనివాస్, దూళిపాల రాము, ప్రసన్నాంజనేయులు, వర్రె రాజశేఖర్, జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, సుభాషిణి, లంకిశెట్టి నీరజ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## తోట్లవల్లూరు—బద్రీరాజుపాలెం చిన్న కట్ట రోడ్డు అభివృద్ధి పనులకు శ్రీకారం



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

తోట్లవల్లూరు నుంచి బద్రీ రాజుపా లెం వెళ్లే సుమారు 2 కిలోమీటర్ల చిన్న కట్ట రోడ్డు అభివృద్ధి పనులకు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు.ప్రజల నిత్య రాకపోకలకు ఎంతో కీలకమైన ఈ రహదారిని ఆధునీకరించి, ప్రయాణానికి అనువుగా తీర్చిదిద్దే పనులు వేగవం తంగా ప్రారంభమయ్యాయి.ముఖ్య పాయింట్లు:రహదారి శుభ్రత & విస్తరణ: రోడ్డుకు ఇరువైపులా విస్తరించిన చెట్లు, పిచ్చి మొక్కలను తొలగించి, ప్రయాణికులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా రహదారిని సుగమం చేస్తున్నారు.మెరుగైన రవాణా వసతులు: ఈ పనులు పూర్తయితే తోట్లవల్లూరు, బద్రీరాజుపాలెం గ్రామాలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల రవాణా కష్టాలు తీరనున్నాయి.రామినేని కుటుంబయ్య సహకారం ప్రశంసనీయం: ఈ అభివృద్ధి పనులకు విశేష సహకారం అందిం చిన రామినేని కుటుంబయ్యను వీరంకి వెంకట గురుమూర్తి ప్రత్యేకంగా అభినందించారు.గ్రామీణ వికాసమే లక్ష్యం: ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, రహదా రుల అభివృద్ధికి అందరి భాగస్వామ్యంతో నిరంతరం కృషి చేస్తామని గురుమూర్తి స్పష్టం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు:ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మురళి, శంకర్, రాంబాబు, నాగయ్య, సలాం, కృష్ణ, ఇర్ఫాన్, ప్రకాష్, కిరణ్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలి

**కృష్ణా జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు**

**ఆంధ్ర జాతీయ కళాశాలలో 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమం**

**డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత**




ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తమ బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని, సమాజంలో చైతన్యం నింపేం దుకు ముందుండాలని కృష్ణా జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు పిలుపునిచ్చారు. మచిలీపట్నం ఆంధ్ర జాతీయ కళాశాలలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (విజయ వాడ రీజియన్) ఆధ్వర్యంలో విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లకు మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించేందుకు "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ చంద్ర కూడా పాల్గొంటారు. ఎస్పీ ప్రసంగంలోని ముఖ్య ముఖ్యాంశాలు: జీవితాలను నాశనం చేసే మహమ్మారి: మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును దెబ్బతీసే ప్రమాదకరమైన మహమ్మారి. క్షణికానందం కోసం అలవాటు పడితే ఆరోగ్యం, విద్య, ఉద్యోగం, కుటుంబ జీవితం పూర్తిగా నాశనమవుతాయి.లక్ష్యాల దిశగా పయనించాలి: విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించేందుకు కష్టపడి ముందుకు సాగాలి. 'నో డ్రగ్స్' నినాదంతో చైతన్యం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న డ్రగ్స్ నియంత్రణ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి. యువత "నో డ్రగ్స్" నినాదంతో తమ స్నేహితులు, కుటుంబ సభ్యులు, సమాజంలో చైతన్యం తీసుకురావాలి.సమాచారం ఇచ్చేందుకు భయపడవద్దు: గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ సరఫరా, వినియోగ ప్రోత్సాహంపై సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలపాలి. మాదకద్రవ్యాల నిర్మూలన కేవలం పోలీసుల బాధ్యతే కాదని, అందరి భాగస్వామ్యంతోనే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ అవగాహన సదస్సులో కళాశాల అధ్యాపకులు, ఈగల్ టీం అధికారులు, సిబ్బంది, ఎన్‌సీసీ అధికారులు, క్యాడెట్లు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## మచిలీపట్నంలో రెస్టారెంట్లపై మున్సిపల్ దాడులు ..4 హోటళ్లలో తీవ్ర లోపాలు

**లైసెన్సులు లేవు.. గడువు ముగిసిన ఆహార పదార్థాలు! పారిశుద్ధ్య లోపాలు, ఈగలు, దోమల నడుమ వంటకాలు నిర్వాహకులకు నోటీసులు జారీ చేసిన హెల్త్ ఆఫీసర్ అడపా సుబ్రహ్మణ్యం**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని నాలుగు ప్రముఖ రెస్టారెంట్లలో మున్సిపల్ ఆరోగ్య శాఖ ఈ రోజు ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రజారోగ్యాన్ని తీవ్రంగా పణంగా పెడుతూ, కనీస అనుమతులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.తనిఖీల్లో వెల్లడైన ప్రధాన ఉల్లంఘనలు:అనుమతి పత్రాలు గాలికి: తనిఖీ సమయంలో ఏ ఒక్క రెస్టారెంట్ కూడా మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ గానీ, FSSAI (ఫుడ్ సేఫ్టీ) లైసెన్స్/రిజిస్ట్రేషన్ పత్రాలను గానీ చూపించలేకపోయాయి.అసహ్యకరమైన వాతావరణం: వంటశాలల్లో పారిశుద్ధ్యం బొత్తిగా లోపించింది.

ఈగలు, దోమల ముసురు మధ్యనే ఆహారాన్ని సిద్ధం చేస్తు న్నారు. నిల్వ ఆహారం & గడువు ముగిసిన పదార్థాలు: సక్రమమైన నిల్వ వసతులు లేకపోవడమే కాకుండా, గడువు తీరిపోయిన ఆహార పదార్థాలను వినియోగిస్తున్నట్లు గుర్తించారు.పొగ, బూడిద తో కాలుష్యం: ఒక రెస్టారెంట్‌లో బహిరంగంగా కట్టెలు కాల్చి వంట చేయడం వల్ల పరిసర ప్రాంతాల్లో విపరీతమైన పొగ, బూడిద వ్యాపించి ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు తేలింది.నోటీసులు జారీ – ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం నిబంధనలు ఉల్లంఘించిన నాలుగు రెస్టారెంట్ల నిర్వాహకులకు అధికారులు తక్షణమే నోటీసులు జారీ చేశారు. వెంటనే లైసెన్స్ పత్రాలను సమర్పించాలని, పారిశుద్ధ్య మరియు ఆహార భద్రతా లోపాలను తక్షణమే సరిదిద్దాలని ఆదేశించారు. ఈ అంశాన్ని ఫుడ్ సేఫ్టీ అథారిటీ (Food Safety Authority) దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు వెల్లడించారు.ఉపేక్షించేది లేదు – మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ హెచ్చరిక"ప్రజారోగ్యంతో చెలగాటమాడితే ఎంతటి వారిపైనైనా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు. మున్సిపల్ చట్టాలు, ఫుడ్ సేఫ్టీ నిబంధనలను ప్రతీ ఒక్కరూ పాటించాలి. హోటళ్లు, రెస్టారెంట్లు, ఆహార విక్రయ కేంద్రాలపై ఈ ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి అని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ అడపా సుబ్రహ్మణ్యం అన్నారు.

## తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ ఆరోగ్యానికి భరోసా

-బాలయ్య చొరవతో ప్రభుత్వాసుపత్రికి ఐదు అంబులెన్స్‌లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, అత్యవసర సమయాల్లో మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు తల్లీ,బిడ్డ ఎక్స్‌ప్రెస్ అంబులెన్స్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పేర్కొన్నారు. హిందూపురం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తొలి విడతగా ఐదు తల్లీ,బిడ్డ ఎక్స్‌ప్రెస్ అంబులెన్స్ వాహనాలు మంజూరు కావడంతో మంగళవారం వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తోందన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వాసుపత్రులకు తల్లీ,బిడ్డ ఎక్స్‌ప్రెస్ అంబులెన్స్ వాహనాలను మంజూరు చేసినట్లు తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లాకు ఏడు వాహనాలు మంజూరు కాగా, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవతో తొలి విడతగా ఐదు వాహనాలు హిందూపురం ప్రభుత్వాసుపత్రికి అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. బాలకృష్ణ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత హిందూపురం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని వీరయ్య తెలిపారు. ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని పునరుద్ధరించడంతో పాటు బ్లడ్‌బ్యాంకును ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడానికి కృషి చేశారన్నారు. ప్రస్తుతం ఇంటెన్సివ్ కేర్ యూనిట్ ఏర్పాటుకు కూడా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచిన బాలకృష్ణ, ప్రభుత్వాసుపత్రికి అవసరమైన మందులు, ఎక్స్‌రే, ఇతర వైద్య పరికరాలను అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారన్నారు. అలాగే ఆరోగ్య రథాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేశారని తెలిపారు. తాజాగా తల్లీ,బిడ్డ ఎక్స్‌ప్రెస్ అంబులెన్స్‌లు అందుబాటులోకి రావడంతో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అత్యవసర సమయాల్లో రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని చెప్పారు. ప్రభుత్వాసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తల్లీబిడ్డల ఆరోగ్యానికి ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని వీరయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆఫ్తాబ్, బాలకృష్ణ పీఏ బాలాజీ, శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, టీడీపీ పట్టణ అధ్యక్షులు వెంకటేష్, ఎన్‌బీకే ఫ్యాన్స్ జాతీయ కన్వీనర్ నంబూరి సతీష్ కుమార్, డైమండ్ బాబా, యుగంధర్, మహబూబ్ బాషా, వైద్యులు, ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## అస్తవ్యస్తంగా ఉన్న తిరుపతి రోడ్లు, కాలువలను తక్షణమే మరమ్మత్తు చేయాలి


### సీతమ్మ నగర్ కాలనీ లో ఉన్న పేదలకు పట్టాలు మంజూరు చేయాలి మార్పు కోసం సీపీఐ పాదయాత్రలు

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పాద యా త్రల్లో భాగంగా తిరుపతి నగరంలో చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రామానాయుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి పి. మురళి తెలిపారు.మంగళవారం తిరుపతి యం ఆర్ పల్లి సీతమ్మ నగర్ లో మార్పు కోసం పాదయాత్ర జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే సీపీఐ పాదయాత్రల ప్రధాన ఉద్దేశమన్నారు. పాదయాత్రలో ప్రజలు స్వచ్ఛందంగా తమ సమస్యలను సీపీఐ నాయకుల దృష్టికి తీసుకువస్తున్నారని తెలిపారు.తిరుపతి నగరంలో అనేక ప్రాంతాల్లో కాలువలు సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి వస్తోందని, వర్షం కురిసినప్పుడు రోడ్లపై నీరు నిలిచిపోతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు, నాలుగు నెలల క్రితం వేసిన రోడ్లు సైతం ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిని గుంతలమయంగా మారాయని విమర్శించారు.ఎం.ఆర్.పల్లి పోలీస్ స్టేషన్, రిజిస్ట్రార్ కార్యాలయం పరిసరాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందని వారు తెలిపారు. పోలీస్ స్టేషన్ ముందు గత నాలుగు నెలలుగా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇదే మార్గంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు, ప్రజలు, వేలాది మంది విద్యార్థులు, యాత్రికులు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. ఇటీవల గుంతల్లో పడి ఇద్దరు విద్యార్థులు ఆసుపత్రి పాలైన ఘటనను తాము ప్రత్యక్షంగా చూశామని పేర్కొన్నారు.తిరుపతి నగరానికి స్మార్ట్ సిటీ పేరుతో కోట్లాది రూపాయల నిధులు వచ్చినప్పటికీ ఆ నిధులను ఎక్కడ ఖర్చు చేశారు అన్న విషయాన్ని మున్సిపల్ కమిషనర్ శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు గుంతలు పడ్డ రోడ్డును సిపిఐ కార్యకర్తలు రాళ్లు మట్టి ఇసుక తీసుకొచ్చి గుంతల్ని పూడ్చి అధికారుల సిగ్గు తెచ్చుకోండి ఇలా గుంతలు వదిలిపెడితే ప్రయాణికుల సౌకర్యం ఎలా అని ప్రశ్నించారు అధికారులకు జ్ఞానోదయం చేయడం కోసమే మేము ఈ గుంతలు పూచే కార్యక్రమాన్ని నిర్వహించామని ఇప్పటికైనా అధికారులు స్పందించి తిరుపతిలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లన్నింటినీ బాగు చేయాలని వారు డిమాండ్ చేశారు ఎం ఆర్ పల్లి సీతమ్మ నగర్ లో అనేక సంవత్సరాలుగా నివాసముంటున్న పేదలకు పట్టాలు మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు తక్షణమే కాపురాలు ఇంటికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని బాడుగేళ్లలో ఉన్న నిరుపేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేయాలని వారి డిమాండ్ చేశారు సీతమ్మ నగర్ లో ఉన్న రోడ్లు మొత్తం కంకర తేలిపోయిందని కేవలం కాంట్రాక్టర్ల లాభాల కోసమే రోడ్లను తూతూ మంత్రంగా వేస్తూ నిధులన్నింటిని స్వాహా చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. సీతమ్మ నగర్ లో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను బాగు చేయాలని అదే విధంగా త్రాగునీరు అందించాలని ఈ నెల 17వ తేదీన మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ హెచ్చరించారు . ఈ పాదయాత్ర కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కె రాధాకృష్ణ, బండి చలపతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ జిల్లా కార్యదర్శి ఎం. రామకృష్ణ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు ఆర్ బలరాం, చిన్నంకాళయ్య ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జే నాగరాజు ఏఐటియుసి నగర అధ్యక్షులు ఎన్ రాజా గుజిరీ సంఘం నాయకులు రాము, మునీశ్వర్ , మహిళా సమాఖ్య నగర అధ్యక్షా కార్యదర్శులు విజయ, ఎన్ మంజుల, సి రత్నమ్మ, ప్రమీల, అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

## ఒకేషనల్ కోర్సు కు అధ్యాపకులు పోస్టులు కు దరఖాస్తు చేసుకోండి

ప్రిన్సిపల్ డాక్టర్ జి కవిత



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 2026/27 విద్యా సంవత్సరానికి ఒకేషనల్ కోర్స్ ఎమ్మెల్టి మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి కవిత తెలియజేశారు ఎమ్మెల్టి కోర్సుకు బోధించడానికి అధ్యాపకులు, కావలసినదిగా తెలియజేస్తున్నాను అర్హత కలిగిన వారు వారి బయో డేటా తీసుకొని కాలేజీలో సమర్పించాలి 17/08/2026 తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలి తేదీ పైన దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు స్వీకరించబడవు ఎమ్మెల్టి కోర్సు ను బోధించడానికి అర్హతలు ( ఎం ఎస్ సి బయో కెమిస్ట్రీ ) ( ఎమ్మెల్సీ మైక్రోబయాలజీ )( ఎంబీ బీ ఫార్మసీ ) వంటి అర్హతలు కలిగిన వారు దరఖాస్తు చేసుకోండి ప్రిన్సిపాల్ తెలిపారు 17 తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు త్రీ మ్యాన్ కమిటీ ద్వారా ఇంటర్వ్యూ నిర్వహించబడును అభ్యర్థులు సెలెక్ట్ చేయడం జరుగుతుంది కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

## వైభవంగా గోదాదేవి అమ్మవారి తిరునక్షత్రోత్సవములు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు దివ్యనగరంలో వేంచేసియున్న శ్రీ అష్టభుజలక్ష్మీనారాయణస్వామి వారి దేవస్థానంలో గోదాదేవి అమ్మవారి తిరునక్షత్రోత్సవములు వైభవముగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా రెండోరోజు ఆలయ అర్చకులు శ్రీమాన్ కరి పవన్ స్వామి అమ్మవారికి పంచామృతములతో స్నపన తిరుమంజనం చేసి విశేషంగా అలంకరించి ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు. చక్కా సుభాష్ చంద్ర ఆర్య దంపతులు కైంకర్యం చేయగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోదాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ కార్యనిర్వహణాధికారి బిరుదుకోట శంకర్, మరియు ఛైర్మన్ రేపాక ప్రవీణ్ భాను ధర్మకర్తల మండలి సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు

# ఎస్సీ క్రైస్తవులకు హక్కులు కల్పించాలి

- ఏలూరులో భారీ రక్తదాన శిబిరం..
- నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె. వరప్రసాదరావు

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఎస్సీ క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించడంతో పాటు మత స్వేచ్ఛ, హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె. వరప్రసాదరావు డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం సిద్ధించి 80 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఎస్సీ క్రైస్తవులకు న్యాయం జరగలేదని పేర్కొంటూ చేపట్టిన నిరసన దీక్షలో భాగంగా మంగళవారం ఏలూరు



ప్రభుత్వాసుపత్రిలో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం నిర్వహించారు.క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బిషప్ కారుపాటి శాంతి సాగర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో దాతలు రక్తదానం చేశారు.రక్తదానం చేసిన దాతలకు పెరికె. ఫౌండేషన్ తరపున జ్యూట్ బ్యాగులను బహుమతులుగా అందజేశారు.ఈ సందర్భంగా వరప్రసాదరావు మాట్లాడుతూ ఎస్సీ క్రైస్తవులకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, మత స్వేచ్ఛ కల్పించే దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.రక్తదానం ద్వారా సామాజిక సేవతో పాటు తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్ జె డి సి హెచ్ రాజేంద్రప్రసాద్, రిటైర్డ్ ఎమ్మార్వో బెన్నీ, సీనియర్ న్యాయవాది దుర్గారావు, జి.జె. కిరణ్, పాస్టర్ రాయి రమేష్ పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు.

## శక్తి యాప్‌తో మహిళలకు భద్రత

### అత్యవసర వేళ తక్షణ పోలీసు సహాయం పొందేలా అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ముసునూరు గురుకుల పాఠశాలలో మహిళలు, బాలికల భద్రతపై పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ పర్యవేక్షణలో రూరల్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ముసునూరు ఎస్ఐ ఎం. చిరంజీవి విద్యార్థినులకు శక్తి యాప్ ప్రాముఖ్యతను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో యాప్‌లోని అత్యవసర సహాయ బటన్‌ను నొక్కితే పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం చేరుతుందని, ప్రయాణ సమయంలో భద్రతకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. బాలికలు వేధింపులు, మంచి స్పర్శ-చెడు స్పర్శ, పోక్సో చట్టంపై



అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఏ సమస్య ఎదురైనా భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని, అత్యవసర సమయంలో 112కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి సిపిఐ సహాయం.



ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు.

మండలంలోని చాగరపల్లి గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి నష్టపోయిన కుటుంబానికి సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం సహాయం అందించారు. ఆ గ్రామానికి చెందిన చిచ్చటి దేవయ్య కు సంబంధించిన పూరిల్లు ఈనెల 9న అగ్నికి ఆహుతయింది. దీంతో సుమారు రెండు లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించింది. విషయం తెలుసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు మండల కార్యదర్శి బాడిశ రాము ఆధ్వర్యంలో అక్కడికి చేరుకొని ప్రమాదం గల కారణాలను అడిగి తెలుసుకుని, వారికి కొంత నగదు సహాయం అందించారు. ప్రభుత్వం వారిని అన్ని విధాల ఆదుకోవాలని, అలాగే ఇల్లు మంజూరు చేయాలని కోరారు. దాతలు మరింత మంది ముందుకు వచ్చి నష్టపోయిన ఆ కుటుంబానికి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కారం దారయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పిట్టా ప్రసాద్, సన్నేపల్లి సాయిబాబు, నాయకులు బంధం అర్జున్ బుడిపుటి జాన్ బాబు, తాటి దుర్గారావు, కాకా ముత్యాలరావు, కట్టి రాంబాబు, కారం ముత్యాలరావు, గంగాల గంగరాజు, తెల్ల మహేష్, కారం అర్జున్,తోడం జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి విజయానికి బిజెపి శ్రేణులు కార్యోన్ముఖులు కావాలి

## బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికలలో కూటమి విజయానికి బిజెపి శ్రేణులు కార్యోన్ముఖులు కావాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు చిగురుపాటి కుమారస్వామి పిలుపు నిచ్చారు. మంగళవారం జరిగిన బిజెపి సంస్థాగత సమావేశంలో అయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఎన్నికలలో పోటీ చేసేందుకు ఉత్సాహమున్న పార్టీ శ్రేణులు ముందుగా తాము ఎంచుకున్న వార్డులలో విస్తృత పర్యటనలు జరిపి ప్రజలతో మమేకమవ్వాలని సూచించారు. స్థానిక సమస్యలపై అవగాహన



కలిగి ఉండాలని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలన్నారు. కేవలం పార్టీ వ్యక్తులగానే కాకుండా సామాజిక బాధ్యతతో వ్యక్తిగత ప్రాబల్యం పెంచుకోవాలని సూచించారు. కూటమి పార్టీ శ్రేణులతో సఖ్యతగా మెలగాలన్నారు.ఎన్నికలలో పోటీచేసేందుకు ఉత్సాహవంతులైన అభ్యర్థులనుంచి వివరాలను కుమారస్వామి అడిగితెలుసుకున్నారు.బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్,బిజెపి రాష్ట్ర కార్యదర్శి, ఎన్నికల పరిశీలకురాలు బోగిరెడ్డి ఆదిలక్ష్మీ,బిజెపి జిల్లా ఇంచార్జ్ రామకుమార్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె రాంబాబు, బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపూడి రాజశేఖర్, బిజెపి జిల్లా కోశాధికారి, బి ఎల్ ఎ 1 మాటూరి రవికాంత్,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, పట్టణ ఇంచార్జ్ దొడ్డా నాగరాజు,జిల్లా ఉపాధ్యక్షులు బోను అప్పారావు, శివరాజు వసుంధరదేవి,కొండయ్య సత్రం చైర్మన్ మాటూరి ప్రసాద్,నూజివీడు, అగిరిపల్లి మండల అధ్యక్షులు నక్కా నాగ శివ, సంగా రంగారావు, పార్టీ నాయకులు మాగంటి వాసు మాస్టారు, మానూరి ప్రసాద్,అంబటి మల్లేశ్వరరావు, కంచర్ల కృష్ణ,పట్టణ కార్యదర్శులు దోసపాటి మల్లిఖార్జున జగదీష్, దద్దనాల రవికిషోర్,మరీదు శ్రీకాంత్ ,సూర్యప్రకాష్ తదితరులతో పాటు పార్టీ జిల్లా, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి గెలుపే లక్ష్యంగా బీజేపీ కార్యాచరణ.



ప్రజాభూమిప్రతినిధి-చింతలపూడి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా మూడు పార్టీల నాయకులు సమన్వయంతో పనిచేయాలని బీజేపీ నాయకులు తెలిపారు. ఈ నెల 15న విశాఖపట్నంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నితిన్ గడ్కరీతో జరగనున్న సమావేశానికి ఏలూరు జిల్లాలోని 35 మండలాల అధ్యక్షులు, జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పోలవరం, అమరావతి, విశాఖ రైల్వే జోన్, స్టీల్ ప్లాంట్‌తో పాటు చింతలపూడి ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతంలో వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు.స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని త్వరలో మూడు పార్టీల సమన్వయ సమావేశాలు నిర్వహించి అభ్యర్థుల ఎంపికపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు నిరంతరం ప్రజల్లో ఉంటూ కూటమి విజయానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిషోర్, కిసాన్ మోర్చా ఏపీ అధ్యక్షుడు కుమారస్వామి, బీజేపీ చింతలపూడి తాడిపత్రి శ్రీనివాసరావు, టౌన్ అధ్యక్షురాలు విజయకుమారి, కిసాన్ మోర్చా ఏలూరు జిల్లా అధ్యక్షుడు సింగం ప్రసాద్, చింతలపూడి మండల ఉపాధ్యక్షుడు ఉమామహేశ్వర గుప్తా పాల్గొన్నారు.

## ఏపీలో ప్రతి జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలి

కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి వినతిపత్రం అందించిన ఎంపీలు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, లింగమనేని రమేష్



ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

పునర్వ్యవస్థీకరణతో ఏర్పడిన కొత్త జిల్లాలతో సహా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాలను (జీవీఎ) ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు లింగమనేని రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఇరువురు ఎంపీలు న్యూఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన ఆవాస విద్య అందించడంలో నవోదయ విద్యాలయాలు ఎంతో కీలకమని తెలిపారు. రాష్ట్రంలోని గ్రామీణ విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి ఈ ప్రతిపాదనను త్వరితగతిన కార్యరూపంలోకి తీసుకురావాలని కోరారు.2027-28 విద్యా సంవత్సరం నుంచే దశలవారీగా ప్రవేశాలు, విద్యాబోధన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జీవీఎల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూకేటాయింపులు, మౌలిక వసతులు కల్పించేందుకు సిద్ధంగా ఉందని ఎంపీలు కేంద్ర మంత్రికి వివరించారు.ఈ ప్రతిపాదనపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# పైడిమెట్ట పాఠశాలకు మాస్ డ్రిల్ డ్రమ్ బహుకరణ

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

పైడిమెట్ట మండల పరిషత్ బేసిక్ ప్రాథమిక పాఠశాలకు రూ.5 వేల విలువైన మాస్ డ్రిల్ డ్రమ్‌ను దాతలు బహుకరించారు. పాఠశాల విద్యార్థులకు వ్యాయామం, జెండా వందనం, మార్చ్‌ఫాస్ట్ తదితర కార్యక్రమాల నిర్వహణకు డ్రమ్ అవసరమని ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు తెలిపారు.పాఠశాల అవసరాన్ని గుర్తించిన సిర్రా సుజిత్ ఆశిష్ కుమార్, పి. రఘువీర శాస్త్రి, పసలపూడి రత్నప్రకాశరావు, కొప్పాక జవహర్, చేబోలు విజయభాస్కరరావు, జొన్నకూటి నరేష్ డ్రమ్‌ను అందజేశారు.మంగళవారం పాఠశాల



లో దాతలు పసలపూడి రత్నప్రకాశరావు, జొన్నకూటి నాగమణి చేతుల మీదుగా డ్రమ్‌ను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు డ్రమ్ సహాయంతో డ్రిల్ నిర్వహించారు. పాఠశాలకు ఏ అవసరం ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని దాతల తరఫున పసలపూడి రత్నప్రకాశరావు కోరారు. డ్రమ్‌ను అందించిన దాతలకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సహోపాధ్యాయులు ధర్మాన రాము, దాతలు జొన్నకూటి నాగమణి, పసల పూడి రత్నప్రకాశరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడేళ్లలో రూ.21,286 కోట్ల విలువైన వర్జీనియా పొగాకు ఎగుమతులు

-ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ ప్రశ్నకు కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద సమాధానం

ప్రజాభూమిప్రతినిధి-ఏలూరు



గత మూడేళ్లలో భారత్ నుంచి 4,45,321 మెట్రిక్ టన్నుల వర్జీనియా పొగాకు ఎగుమతులు జరగగా, వాటి విలువ రూ.21,286 కోట్లుగా నమోదైందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద తెలిపారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు మంగళవారం ఆయన సమాధానమిచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లో 2025-26 పంట కాలానికి పొగాకు వేలంపాటలు జరుగుతున్నాయని, పొగాకు బోర్డు నిర్వహించే పారదర్శక ఎలక్ట్రానిక్ వేలం ద్వారా ధరలు నిర్ణయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంతర్జాతీయ డిమాండ్, సరఫరా పరిస్థితుల ఆధారంగా ధరల్లో హెచ్చుతగ్గులు ఉంటాయని పేర్కొన్నారు.2023-24లో 181.02 మిలియన్ కిలోలుగా ఉన్న పంట పరిమాణం 2025-26 నాటికి 240.64 మిలి యన్ కిలోలకు పెరిగిందని, సగటు ధర కిలోకు రూ.225 నుంచి రూ.288.65కు పెరిగిందని వెల్లడించారు. భారత్ 127కు పైగా దేశాలకు పొగాకు ఎగుమతులు చేస్తూ, పొగాకు ఉత్పత్తి, ఎగుమతుల్లో ప్రపంచంలో రెండో అతిపెద్ద దేశంగా కొనసాగుతోందని మంత్రి తెలిపారు.

# మాణిక్యాంబ అమ్మవారికి హాసన్‌బాదలో సారె సమర్పణ

### బారీగా తరలివచ్చిన భక్తులు.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

డా:బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో వేంచేసియున్న శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి వారి ఆలయంలో ఆషాఢ మాసం మాస శివరాత్రి పర్వదినాన్న ఉండి వీరభద్రశర్మ బ్రహ్మత్వంలో మాణిక్యాంబ అమ్మవారిని శాకాంబరీగా అలంకరించి, పూజలు అభిషేకాలు నిర్వహించారు. మహిళలు గ్రామ ప్రదక్షిణగా మేళతాళాలతో వివిధ రకముల స్వీట్లు,పళ్ళు, పసుపు కుంకుమ, పువ్వులుతో సారె సమర్పించారు.అమ్మవారికి విశేషంగా కుంకుమార్చన నిరాజన మంత్ర పుష్పములు, ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.



సంగీత గాయకులు జయంతి సరోజ అమ్మవారి లలిత గీతాలాపన చేయగా గ్రామ మహిళలు లలిత సహస్రనామాలు పారాయణం చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి,మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,చోడిశెట్టి వీరభద్రరావు,బొల్లం సత్తిరాజు,ఎరుబండి చినసత్యనారాయణ, చింతపల్లి రాంబాబు,ఇంటి వీరబాబు, దునే అర్జున,చాగంటి నరసింహ మూర్తి, సతీష్, కాకిలేటి సత్యనారాయణ కోరు కొండ వీరబాబు,సింగిరెడ్డి రామయ్య,కాల్దారి బ్రహ్మం, భలే బాబూరావు,కాసపు వీరబాబు, కాకిలేటి రాంబాబు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వానపల్లిలో 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం

### ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ అభివృద్ధి వివరించిన నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా చేపట్టిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో భాగంగా వానపల్లి గ్రామంలోని బూత్ నంబర్ 174 పరిధిలో టీడీపీ నాయకులు మంగళవారం ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిశారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా కొత్తపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో చేపట్టిన, కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల అమలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు తెలియజేస్తూ నాయ



కులు ప్రతి ఇంటినీ సందర్శించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పల్లి మంగాదేవి, మాజీ సర్పంచ్ పల్లి భీమారావు, యూనిట్ ఇన్‌చార్జి మేడిది వెంకటేశ్వరరావు, బూత్ కన్వీనర్ పల్లి రాముడు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లి-బిడ్డల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

-ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమిప్రతినిధి-ఏలూరు

తల్లులు, నవజాత శిశువులకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన 102 తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ నూతన వాహనాన్ని ఏలూరు ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షులు బడేటి చంటి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలింతలు, నవజాత శిశువులు వైద్య సేవల అనంతరం సురక్షితంగా ఇళ్లకు చేరేందుకు 102 తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపా రు.తల్లి, బిడ్డల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంద న్నారు.కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శ్రవణ్ కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్యామలాదేవి, డీసీహెచ్ఎస్ డాక్టర్ కమలా, డీఎంహెచ్ఓ డాక్టర్ శోభ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## హరిత ఆంధ్రప్రదేశ్'లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా




ప్రజాభూమి ప్రతినిధి–అనకాపల్లి

హరిత ఆంధ్రప్రదేశ్' మిషన్‌లో భాగంగా అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, స్వయంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ పట్ల తన బాధ్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "మానవ మనుగడకు, ఆరోగ్యకరమైన జీవితానికి మొక్కలు అత్యంత ఆవశ్యకం. చెట్ల ద్వారా స్వచ్ఛమైన ఆక్సిజన్ లభించడమే కాకుండా పర్యావరణ సమతుల్యత కూడా కాపాడబడుతుంది. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని పూర్తి బాధ్యతతో పెంచి పెద్ద చేయాలి" అని సూచించారు.'హరిత ఆంధ్రప్రదేశ్' లక్ష్య సాధనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణను ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలని ఆయన కోరారు.?ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావుతో పాటు డీఎస్పీ కె.రవికుమార్, ఏ.ఓ సిహెచ్.తిలక్ బాబు, సిఐలు రామకృష్ణారావు, బాల సూర్యరావు, లక్ష్మి, వెంకటనారాయణ, సతీష్, రమణయ్య, రమేష్ ఎస్సైలు ప్రసాద్, సురేష్ బాబు, అంజిబాబు, ఆఫీస్ సూపరింటెండెంట్ లు ప్రతాప్ శేషయ్య, దేవరాజు ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.

## నూతన విద్యా విధానానికి అనుగుణంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ –'జ్ఞానజ్యోతి'తో చిన్నారుల సమగ్ర అభివృద్ధి.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

చిన్నారుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు 'జ్ఞానజ్యోతి' శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు కె. పద్మావతి, వై. అరుంధతి తెలిపారు. ఎంఈఓలు పి. వరప్రసాద్, ఏ. సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని ఉచ్చిలి జడ్పీ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ కార్యకర్తలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన విద్యా విధానం అమలులో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు బోధించే విధానంపై కార్యకర్తలకు ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మొదటి విడతగా ఈ నెల 11, 12, 13 తేదీల్లో, రెండో విడతగా 22, 24, 25 తేదీల్లో శిక్షణ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆటపాటల ద్వారా చిన్నారులకు విద్యాబోధన చేసే విధానాలతో పాటు వారి అభ్యసనా నైపుణ్యాలను పెంపొందించే పద్ధతులపై శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. శిక్షణలో భాగంగా వివిధ దశల్లో చిన్నారుల మేధో, శారీరక, భాషా, సాంస్కృతిక, సృజనాత్మక అభివృద్ధి అంశాలపై అంగన్‌వాడీ కార్యకర్తలకు తర్ఫీదు ఇవ్వనున్నారు. వచ్చే ఏడాది నుంచి అమలు చేయనున్న మార్పులకు అనుగుణంగా అంగన్‌వాడీ కార్యకర్తలను ఉపాధ్యాయుల తరహాలో తీర్చిదిద్దేలా శిక్షణ కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. తరగతి గదుల్లో విద్యార్థులకు బోధించేందుకు ఉపయోగించే బోధన –– అభ్యసన ఉపకరణాలు (టీఎల్ఎం) ను అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ విస్తృతంగా వినియోగించేలా కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. బొమ్మలు, ఆట వస్తువులు, ఇతర బోధనా సామగ్రి ద్వారా పిల్లలకు విషయాలను సులభంగా అర్థమయ్యేలా వివరించే పద్ధతులను నేర్పిస్తున్నట్లు తెలిపారు. ఆటపాటలతో కూడిన బోధన ద్వారా చిన్నారుల్లో ఆసక్తి పెంచడంతో పాటు, వారి సృజనాత్మకత, ఆలోచనా సామర్థ్యాలను అభివృద్ధి చేయడమే 'జ్ఞానజ్యోతి' శిక్షణ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇల్ల వెంకటరమణ, బీవీ ప్రకాష్, రమేష్‌బాబు, గోవిందరావు, కిషోర్‌కుమార్, వరలక్ష్మి, వీరవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఆర్. హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని లక్ష్యంతో గ్రామీణ ప్రాంతంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ ఆర్.ఆర్. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ ఆర్ రవి కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం తాళ్లపూడి మండలం తిరుగుడుమెట్ట గ్రామంలో శ్రీ ఆర్ఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యం శిబిరం ఏర్పాటు చేసారు. సుమారు 100 మందికి పైగా రోగులకు ఉచిత రక్త పరీక్షలు ఈసీజీ చేసి మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరి రాంబాబు, అనపురెడ్డి సత్తిబాబు, మేనేజర్ చింటూ మరియు మణికంఠ, పి. ఆర్. ఓస్. సాగర్, వెంకట్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరి దేవి అలంకారంలో శ్రీ బాలా త్రిపుర సుందరి.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం



రామచంద్రపురం పట్టణ పరిధిలోని గల శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత అగస్తేశ్వర స్వామి వారి ఆలయంలో మాస శివరాత్రి ఆషాడమాసం సందర్భంగా శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారికి శాకంబరి అలంకారంతో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ఈసందర్బంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సిహెచ్ సత్యనారాయణ, ఆలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెరుకుపల్లి గణేష్ శర్మ, యాగా రాంబాబు బెస్ట్ కార్యవర్గ సభ్యులు పూజలో పాల్గొన్నారు

## త్రాగునీరు స్థానిక సమస్యలు పరిష్కారం కోరుతూ కాళి బిందెలుతో ఆందోళన

- కాజులూరు గ్రామ సమస్యల చిట్టా తాహసిల్దార్ దృష్టికి.
- త్రాగునీరు కొనుక్కుని తెచ్చుకుంటున్నాం.
- తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్‌కు వినతిపత్రం.





ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

త్రాగునీరు పరిష్కారంతో పాటు స్థానిక సమస్యలు పరిష్కారం కోరుతూ ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో కాజులూరు తాసిల్దార్ కార్యాలయం ఎదుట మండలకేంద్రమైన కాజులూరు గ్రామనికి చెందిన పలువురు మహిళలు కాళి బిందెలుతో ధర్నా నిర్వహించారు. కాజులూరు గ్రామంలో గల ఎస్సీ బీసీ ఏరియాల్లో మంచి నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తక్షణమే తాగు నీరు సరఫరా చేయాలని తహసీల్దార్ కార్యాలయం వద్ద మహిళలు , పురుషులు భారీస్థాయిలో ధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, వల్లు రాజబాబు, ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామంలో మూడు రోజులపాటు సర్వే నిర్వహించి గ్రామాల్లో సమస్యలు తెలుసుకున్నామని పేర్కొన్నారు ఈనేపథ్యంలో గ్రామంలో చాలా సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వీరు తెలిపారు .గతంలో మండలంలో మూడు గ్రామాల్లో సర్వేలు నిర్వహించామని అన్నారు. అదేరీతిలో నిర్వహించిన సర్వేలో కాజులూరు పంచాయతీ పరిదిలో రాంజీ నగర్, చాకిరేవు మెరక, అంబేద్కర్ ఆశీస్సునగర్,ముత్యాలమ్మ వేప చెట్టు,ఏజీకే పేట తదితర ప్రాంతాల్లో మంచి నీళ్ల సమస్య తీవ్రంగా ఉందని ప్రజలు తెలియచేసారని అన్నారు. కాజులూరు మెయిన్లో మంచినీళ్లు కొద్దిగా నీరు సరఫరా అవుతున్నప్పటికీ అసలు బాగోవడంలేదని, ప్రత్యామ్నాయంగా ఒక్కో కుటుంబం నెలకు వెయ్యి రూపాయలు ఖర్చుపెట్టి మంచి నీరు కొనుక్కోవలసి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే గ్రామంలో పలుచోట్ల 30 సంవత్సరముల క్రితం వేసిన సిసి రోడ్లు పాడై కాలనీలో వర్షం నీరు నిల్వ ఉండిపోతుందని. కొన్ని చోట్ల డ్రైనేజీలు లేవని అన్నారు. స్మశానంలో షెడ్లు, కరెంటు, లేదని గ్రామంలో లోవోల్టేజ్ సమస్య ఉందని పేర్కొన్నారు. కరెంటు బిల్లులు తాము వాడుకున్న దానికన్నా సర్ చార్జీల రూపంలో ఎక్కువ బిల్లు వస్తుందని కరెంటు వినియోగదారులు వాపోతున్నారని పేర్కొన్నారు. కట్టుకున్న గ్రుహలకు బిల్లులు రాలేదని, ఉపాధి హామీ పథకంలో మూడు వారాలకు మించి పనులు చెప్పడం లేదని ఇలా అనేక సమస్యలు సర్వేలో తమ ముందు ప్రజలు చెప్పుకున్నారన్నారని తెలిపారు ఈ సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ కి స్థానిక గ్రామ ప్రజలతో కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందనితెలిరజేసారు. ఈవిషయంలో స్పందించిన తహసీల్దార్, ఆర్డబ్ల్యూఎస్ జేఈ కలిసి మంచినీళ్ల సమస్యను పది రోజుల్లో తాత్కాలిక పరిష్కారం, సంవత్సరం లోపులో శాశ్వత పరిష్కారం చూపుతామని హామి ఇచ్చారని రాజబాబు పేర్కొన్నారు. స్మశానంలో సమస్యలు విషయంలో ఆర్ఐ వేగేశ్వరరావుకి అప్పజెప్పి రిపోర్ట్ ఇమ్మని ఆదేశించించినట్లు పేర్కోన్నారు. మిగిలిన పలు సమస్యలు సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ తాసిల్దార్ ఆందోళన కారులకు హామీ ఇచ్చినట్లు తెలియజేసారు. ఈ సమస్యలు పరిష్కారం కాకపోతే దశలవారీగా స్థానిక సమస్యలపై ఆందోళన మరింత ఉధృతం చేస్తామని ఈసందర్భంగా ఆందోళనకు నాయకత్వం వహించిన నాయకులు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రేకాడీ కృష్ణ, రచ్చ లోవరాజు, రేకాడి గంగరాజు,యాకోబు,చోల్లంగి శ్రీలక్ష్మి, గుత్తుల దుర్గ,కొప్పిశెట్టి దేవి,కొప్పిశెట్టి లక్ష్మి , పలువురు మహిళలు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## 102 తల్లి-బిడ్డ వాహనాలతో గర్భిణీలకు రవాణా కష్టాలు తొలగింపు

- మాతాశిశు ఆరోగ్య రక్షణకు భరోసా..
- జిల్లాకు 18 నూతనంగా 102' తల్లి–బిడ్డ వాహనాలు మంజూరు..
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- కాకినాడ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో నూతన తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, కాకినాడ పట్టణ ఎమ్మెల్యే కొండబాబు



ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

గర్భిణీలకు రవాణా కష్టాలు దూరం చేయడంతో పాటు, మాతా శిశు మరణాలను అరికట్టడమే ధ్యేయంగా జిల్లా వ్యాప్తంగా 18 కొత్త '102' తల్లి–బిడ్డ వాహనాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కు కేటాయించిన నూతన తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్–102 వాహనాలను మంగళవారం కాకినాడ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో జిల్లా కలెక్టర్ ఎం. ఎన్.హరేంధిర ప్రసాద్.. కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావుతో కలిసి లాంఛనంగాప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో జిల్లా వ్యాప్తంగా 18 '102' తల్లి–బిడ్డ వాహనాల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. గర్భిణీ స్త్రీలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు పొందడానికి ఈ వాహనాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో మాతా మరియు శిశు మరణాలను పూర్తిగా తగ్గించి,జీరో శాతానికి తీసుకు వచ్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వివాహన అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలు కవర్ అయ్యేలా మొత్తం 18 కొత్త వాహనాలను కేటాయించడం జరిగిందని, ఈ వాహనాల ద్వారా గర్భిణీ స్త్రీలు తమ ఇళ్ల నుంచి ఆసుపత్రికి, అదేవిధంగా ప్రసవం తర్వాత తిరిగి సురక్షితంగా ఇంటికి చేరుకోవడానికి పూర్తి వీలుంటుందన్నారు. తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ 102 వాహనాల సేవలను పొందాలనుకునే గర్భిణులు వారి పరిధిలోని ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ల ద్వారా బుక్ చేసుకోవచ్చున్నారు. ప్రధానంగా హై–రిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గర్భిణీ స్త్రీలు సాధారణ వైద్య సేవలు ఈ వాహనం ద్వారా చేయించు కోవాడానికి కూడా ఈ వాహనాలను ఉపయోగించుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ఈ వాహనాల సేవలకు సంబంధించి జిల్లా యంత్రాంగం తగు చర్యలు తీసుకుంటుందని, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్..జిల్లా ప్రజానీకం తరపున ముఖ్య మంత్రివర్యులకు, ఉపముఖ్యమంత్రివర్యులకు వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. కాకినాడ పట్టణ శాసనసభ్యులువనమాడి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా రోగ్య రంగానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా 500 "తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్" (102) వాహనాలను ప్రారంభించినట్లు తెలిపారు. కాకినాడ జిల్లాకు తొలి విడత గా కేటాయించిన 18 తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఇతర అధికారులతో కలిసి 7 వాహనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గర్భిణీ స్త్రీలను సురక్షితంగా ఆసుపత్రులకు చేర్చడానికి, డెలివరీ తర్వాత ఇంటికి చేర్చడానికి ఈ సేవలు ఎంతగానో ఉపయో గపడతాయని తెలిపారు. అత్యవసర సమయా లల్లోనూ,సరైన రవాణా సదుపాయాలు లేని సందర్భాల్లో ఈ వాహనాలు అందుబాటులో ఉంటాయని, నూతన టెక్నాలజీ తో పాటు ఆరు ఎయిర్ బెలూన్స్, అత్యవసర సహాయం కోసం ప్రత్యేక బటన్ సౌకర్యం ఈ తొలి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలలో కల్పించినట్లు వివరించా రు. ఈ నూతన సేవలను జిల్లా ప్రజలు, గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కొండబాబు కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.అనిత, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి, డిప్యూటీ సూపరింటెం డెంట్ డా. శ్రీనివాసన్, సీఎస్ఆర్ఎంఓ డా. మెహర్ ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజా భూమి ప్రతినిధి–చాట్రాయి.




ప్రజా సమస్యలపై పోరాడుతున్న అఖిల భారత వ్యవసాయ – గ్రామీణ కార్మిక సంఘం ఆధ్వర్యం లో మంగళవారంతహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ జి. శ్వేతకు సమర్పించారు. ఈ సందర్భంగా ఐయా ర్లా జిల్లా కార్యదర్శి దుర్గం పుల్లారావు మాట్లాడుతూ నేడు వ్యవసాయం సంక్షోభం లో చిక్కుకున్న కారణం గా గ్రామీణ ఆర్థిక వ్యవ స్థ తీవ్ర సంక్షోభంతో కొట్టు మిట్టాడుతోందని, గ్రామాలలోని 60 శాతం భూములను కౌలుకు తీసుకుని సాగు చేస్తు న్న పంటలకు గిట్టు బాటు ధరలు లభించక సన్నకారు రైతులు, కౌలు రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. కౌలు రైతులకు రైతు భరోసా లాంటి ప్రభుత్వ సాయంగానీ, బ్యాంకు ల నుండి ఋణాలు గాని లభించక హెచ్చు వడ్డీలకు ప్రైవేటు ఋణాలు చేసి అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్ప కోరుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

వ్యవసాయంలో యంత్రాలుప్రవేశించడం తో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదల పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారిందని, కూలీల అవసరం తగ్గి పోయి ఉపాధి కరువై గ్రామాల లో వ్యవసాయ పనులు లేకపోవడం తో పట్టణా లకు, ఇతర ప్రాంతాల కు వలసలు పోవలసిన దారుణ పరిస్థితులు దాపురించాయన్నారు. పెట్రోల్, డీజిల్ రేట్లు విపరీతంగా పెరగడం తో ఆటోలపై ఆధార పడి జీవిస్తున్న ఆటో కార్మికుల జీవి తాలు దుర్భరంగామారుతున్నాయి. నిర్మాణ సామగ్రి విపరీ తంగా పెరగడంతో నిర్మాణ రంగంకూడకుదేలయ్యింది. ఫలితంగా నిర్మాణ కార్మికులకు, పేదలకు ఉపాధి లేకుండా పోతుందన్నారు. ఒకవైపు వ్యవసాయ కార్మికుల, గ్రామీణ పేదల ఆదాయాలు పడిపోతుంటే,మరోవైపు నిత్యవసరసరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దీనికి తోడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా – వైద్య రంగాల ను ప్రైవేటు లాభార్జన పరులకు అప్పగించి ప్రభుత్వ విద్యను, వైద్యాన్ని నిర్లక్ష్యం చేయడం వలన వీటి కోసం గ్రామీణ పేదలు అధిక మొత్తంలో ఖర్చు లు చేసి అప్పుల ఊబిలోకి దిగబడి పోతున్నా రు.రాష్ట్ర కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో విపరీతం గా బెల్టు షాపులను ప్రోత్సహిస్తూ రాష్ట్రాన్ని మధ్యాంధ్ర ప్రదేశ్ గా మార్చి వేసిందని విమర్శించారు.

కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం"మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం" స్థానంలో తెచ్చిన "వి.బి గ్రామ్ జీ" చట్టం వ్యవసాయ కార్మి కు లకు పని గ్యారంటీ హక్కును రద్దు చేసిందనీ,125 రోజులు ఉపాధి పనులు అని మభ్య పెడుతూ నిధులకు తీవ్రంగా కోత పెట్టిందన్నారు. గత చట్టంలో 90 శాతం ఖర్చు భరించిన కేంద్రం కొత్త చట్టంలో రాష్ట్రా లపై 40 శాతం భరించా లని భారంమోపింద న్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయా లన్నదే మోడీప్రభుత్వం లక్ష్యంగా వున్నదని తెలిపారు. అప్పుల ఊబిలో కూరుకుపోయి న రాష్ట్ర ప్రభుత్వం ఏ మేరకు ఉపాధిపనులు కల్పించ గలదో ప్రశ్నార్థ కమేనన్నారు. రాష్ట్రంలో ప్రతీ నిరు ద్యోగ యువతీ యువ కులకు ఉపాధి కల్పించే వరకు నెలకు రూ. 3000/– లు చొప్పున ఇస్తానన్న నిరుద్యోగ భృతి, 18 సంవత్స రాలు నిండిన ప్రతీ మహిళకు నెలకు రూ.1500/– లు ఇస్తానన్న చంద్రబాబు సూపర్ సిక్స్ హామీ రెండు సంవత్సరాల పాలనలో అందని ద్రాక్షగానేమిగిలిపోయిందనీ,నూతన పెన్షన్లు ఒక్కటి కూడ ఇప్పటివరకు మంజూరు చేసిన పాపానపోలేదనిదుయ్యబట్టా రు. గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు చొప్పున ఇస్తానన్న ఇళ్ల స్థలం హామీ ఇప్పటికీ అమలకు నోచుకోలేదని, చంద్రబా బు సూపర్ సిక్స్ హామీలను అమ లు చేయాలని డిమాండ్ చేశారు.

భూ సంస్కరణలకు తిలోదకాలు ఇచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు దీర్ఘకాలంగా పేదలు సాగు చేస్తున్న భూము లకుముఖ్యంగాదళితులు, ఆదివాసీలు, ఇతర వెనుకబడిన కులాలకు, గ్రామీణ పేదలకు హక్కులు కల్పించి, పట్టాలు ఇవ్వటంలో పూర్తిగా నిర్లక్ష్యం వ భావిస్తున్నారని, ప్రభుత్వ పోరంబోకు, అటవీ, కొండపోడు, మిగులు, ఈనామ్ భూములను సాగుచేస్తున్న పేద లందరికీ తక్షణం హక్కులు కల్పించి, పట్టాలు ఇవ్వాలని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. విద్య – వైద్య రంగా ల్ని ప్రైవేటీకరణ నిలుపు దల చేసి, ప్రభుత్వమే నిర్వహించాలి. వి.బి గ్రామ్ జీ చట్టాన్ని రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి. పెండింగ్ బకాయిలను తక్షణం కూలీల బ్యాంక్ ఖాతాలలో వేయాలి,200 పని దినాలు కల్పించి, రూ. 600/–లు కనీస వేతనం ఇవ్వాలి. వివాహం అయిన ప్రతీ కుటుంబానికి జాబ్ కార్డు, రేషన్ కార్డులు ఇవ్వాలి. యుద్ధం పేరుతో పెంచిన పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలి. కౌలు రైతులకు రైతు భరోసా వర్తింప చేయాలి, బ్యాంక్ ఋణాలు ఇవ్వాలి. డ్వాక్రా మహిళలకు వడ్డీలేని ఋణాలు ఇవ్వాలి. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. ఆహారధాన్యాల కొనుకోలు – నిల్వ – పంపిణీని అదానీకి ఇచ్చే కుట్రను ఆపి ఎఫ్.సి.ఐ ద్వారానే కొనసాగించాలి. వ్యవసాయ రంగంతో పాటు అన్ని రంగాలలోనూపనిచేస్తున్న కార్మికులందరికీ బీమా సౌకర్యం కల్పిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరే షన్ మండల కార్యదర్శి కలపాల వెంకటేశ్వరరా వు, జిల్లా కమిటీ సభ్యులు చాట్ల బాబూ రావు, వేముల బక్క య్య,తగరం తిరుపతి రావు,ఎ సుందరం, పరికల కళావతి,మేకల కుమారి,బి సీతామహాలక్ష్మి,ఎన్ భవానీ,నారా యణరావు,సోమయ్య తదితరులు పాల్గొన్నా రు.